ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

తాడేపల్లిగూడెం

కపిల్ చిట్స్‌తో బంధం ఆనందాల అనుబంధం
KAPIL GROUP
కపిల్ చిట్స్
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

: fb.com/vaartha Digital

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

11-12-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 310 పేజీలు: 10+4 వెల: 6.50

# ఎఐలో టాప్‌కు ఎపి

## అమెరికా దిగ్గజ కంపెనీలు రాష్ట్రానికి బాసట

### మార్చిలో గూగుల్ డేటా సెంటర్‌కు శంకుస్థాపన

### వరుసగా గూగుల్, జూమ్, అడోబ్, విన్ ఇండియా, ఇంటెల్ సిఇఒలతో మంత్రి లోకేష్ భేటీ

### పెట్టుబడుల సమీకరణకు అమెరికాలో వివిధ సంస్థలతో కొనసాగుతున్న మంత్రి లోకేష్ భేటీలు



బుధవారం అమెరికాలో గూగుల్ సిఇఒ సుందర్ పిచాయ్‌కు ఎపి బ్రాండ్ అరకు కాఫీ ఫ్యాక్‌ను కానుకగా అందిస్తున్న మంత్రి నారా లోకేష్

**విజయవాడ,డిసెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** దేశ ఎఐ విప్లవంలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రపథాన నిలుపుతామని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ ధీమా వ్యక్తంచేశారు. మార్చిలో గూగుల్ డేటా సెంటర్‌కు శంకుస్థాపన చేస్తామని వెల్లడించారు. విశాఖలో డేటాసెంటర్ ఏర్పాటు చేస్తున్న గూగుల్ ఎఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు అనుబంధంగా విస్ట్రాన్ న్యూ వెబ్ కార్పోరేషన్ భాగస్వామ్యంతో డేటా సెంటర్ సర్వర్ తయారీ ఎకోసిస్టమ్‌ను రాష్ట్రంలో నెలకొల్పడానికి సహకారం అందించాలని గూగుల్ సిఇఒ సుందర్ పిచాయ్‌ను లోకేష్‌కోరారు. ఎపిలో డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పటిష్టతతో పాటు ఉద్యోగ కల్పనే లక్ష్యంగా మంత్రి నారా లోకేశ్ అమెరికాలో దిగ్గజ సంస్థల ప్రతినిధులతో వరుస సమావేశాలు నిర్వహించారు. నాలుగో రోజు పర్యటనలో భాగంగా గూగుల్, జూమ్, అడోబ్, విన్ ఇండియా, ఇంటెల్ సిఇఒలతో భేటీ అయ్యారు. విశాఖలో 15 బిలియన్ డాలర్ల పెట్టుబడులకు ముందుకు వచ్చినందుకు గూగుల్ ఉన్నతస్థాయి బృందానికి మంత్రి లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు. విశాఖలో ఎఐ డేటా సెంటర్ ప్రాజెక్ట్ పనులను ప్రారంభించడం, అమలు కాలంపై మంతనాలు జరిపారు. మార్చిలో గూగుల్ డేటా సెంటర్‌కు శంకుస్థాపనపై చర్చించారు. విస్ట్రాన్ న్యూ వెబ్ కార్పోరేషన్ ద్వారా డేటా సెంటర్-సర్వర్ తయారీ ఎకోసిస్టమ్‌ను ప్రోత్సహించాలని లోకేష్ కోరారు. ఎపిలో రాబోయే డ్రోన్ సిటీ ప్రాజెక్టులో డ్రోన్ అసెంబ్లీ, కేలిబ్రేషన్, టెస్టింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. భారత్‌లో క్లౌడ్ రీజియన్‌ల విస్తరణతోపాటు 'గూగుల్ ఫర్ స్టార్టప్స్ యాక్సిలరేటర్'ద్వారా స్టార్టప్‌లకు మద్దతు ఇస్తున్నట్లు గూగుల్ సిఇఒ సుందర్ పిచాయ్ తెలిపారు. విశాఖలో గూగుల్ ప్రకటించిన 15 బిలియన్ విలువైన ఎఐ డేటా సెంటర్ అమెరికా వెలుపల అతిపెద్ద ఎఫ్‌డిఐ అని వివరించారు. ప్రస్తుతంచెన్నైలోఫాక్స్ కాన్‌తో కాంట్రాక్ట్ మాన్యుఫాక్చరింగ్‌ద్వారా గూగుల్ డ్రోన్లువింగ్స్ తయారీ అవు >>2



బుధవారం మంత్రులు, హెచ్‌ఒడిలు, సెక్రటరీల సదస్సులో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

# విజన్‌తో పనిచేయండి

**18 నెలల పాలనపై సమీక్షించుకుంటూ భవిష్యత్ లక్ష్యాలు ప్లాన్ చేద్దాం**

**అనవసర ఫైళ్లు సృష్టించే విధానాలు వద్దు**

**అందుకోసం బిజినెస్ రూల్స్ మార్చుకుందాం**

**హెచ్‌ఒడిలు, సెక్రటరీల సదస్సులో సిఎం చంద్రబాబు**

**విజయవాడ,డిసెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** దేశ రాజ్యాంగాన్నే సవరించారు. బిజినెస్ రూల్స్ మార్చుకుంటే తప్పేంటి అని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. మంత్రులు, హెచ్‌ఒడిలు, సెక్రటరీలతో సదస్సులో సిఎం చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. దేశంలో రాజ్యాంగాన్నే అనేక సార్లు సవరించుకున్నాం,.ప్రజలకు మంచి చేయడానికి బిజినెస్ రూల్స్ మార్చుకుంటే తప్పేంటని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఫైళ్ల క్లియరెన్స్ వేగవంతం చేయడమే కాదని...అనవసర ఫైళ్లు సృష్టించే విధానం మారాలని స్పష్టం చేశారు. దీని కోసం అవసరం అయితే బిజినెస్ రూల్స్‌ను మార్చాలని సిఎం అన్నారు. పాలనను సులభతరం చేయడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని...దీని కోసం అధికారులు అనవసరంగా ఉన్న నిబంధనలను తొలగించాలన్నారు. శాఖల్లో పూర్తిస్థాయి మార్పులు తీసుకురావాలని..టెక్నాలజీ, డేటాలేక్ ద్వారా మరింత సమర్ధంగా పాలన అందించాలన్నారు. ప్రతి శాఖలో ఆడిటింగ్ జరగాలని స్పష్టంచేశారు. ప్రతిఅధికారి, ప్రతిశాఖ పనితీరు ఏ విధంగా ఉందో ప్రభుత్వం వద్ద పూర్తిస్థాయిలో సమాచారం అందుబాటులో ఉందని.. దీన్ని దృష్టిలో పెట్టుకుని పనిచేయాలన్నారు. ప్రజలకు జవాబుదారీగా ఉంటూ.. విజన్‌తో ప్రతి అధికారి పనిచేయాలని సిఎం సూచించారు. సుపరిపాలన కోసం అవసరమైతే బిజినెస్ రూల్స్ మార్చుకోవచ్చని, పాలనా రిత్యా రాజ్యాంగంలో చాలాసార్లు సవరణలు చేశారని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.
ఈ ఆర్థిక సంవత్సరంలో 17.11 శాతం మేర వృద్ధి రేటు సాధించేలా >>2



బుధవారం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఉద్యోగులతో మాటామంతి కార్యక్రమంలో డిసిఎం పవన్

## పంచాయతిరాజ్ బలోపేతానికి

# ఉద్యోగులు కలిసి రావాలి

### నేను జవాబుదారీతనంతో ఉంటా.. మీరూ తప్పులు చేయొద్దు: డిసిఎం పవన్

**విజయవాడ,డిసెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేయటంలో ఉద్యోగులంతా కలిసి రావాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. బుధవారం పంచాయితి రాజ్, గ్రామీణాభివృద్ధి, నీటి సరఫరా విభాగాల అధికారులతో ఆయన మాట మంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాఖాపరమైన సమస్యలను ఉద్యోగులు, అధికారులు పవన్‌కు వివరించారు.
పంచాయతీ కార్యదర్శులను పంచాయతీ అభివృద్ధి అధికారులుగా మార్చడంపై ఉద్యోగులు ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌కు కృతజ్ఞతలను తెలిపారు. డిడిఒ వ్యవస్థ ఏర్పాటును స్వాగతించారు. చాలా కాలంగా ఎదురు చూస్తున్న పదోన్నతులు లభించడంపై ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. అయితే పంచాయతీ కార్యదర్శులను సొంత మండలంలో పనిచేసే అవకాశం కల్పించాలని ఉద్యోగులందరూ కోరారు. అంతేకాకుండా గ్రామ సచివాలయ ఉద్యోగులను పంచాయతీ విభాగంనుంచి వేరు చేయాలని విజ్ఞప్తి చేశారు. పంచాయతీరాజ్ శాఖలోనే డిపార్ట్‌మెంటల్ పరీక్షలు పెట్టడం సరికాదని డిప్యూటీ సిఎం పవన్ దృష్టికి తీసుకెళ్లారు. జోనల్ వ్యవస్థలో కొన్ని ఉద్యోగాల పదోన్నతులకు ఎదురవు >>2

## రవి కుమార్ ఆస్తులపై

# మరింత దర్యాప్తు




### సిఐడి, ఎసిబి వేర్వేరుగా విచారణ

### సేకరించిన ఆధారాలను ఐటి, ఇడిలకివ్వాలి

### పరకామణి కేసులో హైకోర్టు కీలక ఆదేశాలు

**తిరుమల, డిసెంబరు 10ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల పరకామణి చోరీకేసులో నిందితుడు సివి రవికుమార్ ఆస్తులపై దర్యాప్తు కొనసాగించాలని రాష్ట్ర హైకోర్టు సంచలన ఆదేశాలిచ్చింది. అదేగాక ఈకేసులో సిఐడి, ఎసిబి అధికారులు వేర్వేరుగా విచారణ చేయొచ్చని కీలక ఆదేశాలు జారీచేసింది. ఆ రెండు విభాగాలు చేసిన కేసు వివరాలను ఆదాయపుపన్నుశాఖ (ఐటి), ఎన్‌ఫోర్స్‌మెంట్‌డైరెక్టరేట్ (ఇడి)లకు అందజేయాలని తెలిపింది. కేసులో సమగ్రంగా చేపట్టే దర్యాప్తు విషయాలను కేంద్రప్రభుత్వ ఆధీనంలోని ఆ రెండు శాఖల అధికారులతో పంచుకోవాలని స్పష్టం చేయడం దాగిన లోగుట్టును రట్టుచేయనుందనేది తెలుస్తోంది. ఇప్పటికే ఈ కేసులో సిఐడి, ఎసిబి డిజిలు వేర్వేరుగా రెండు విడతలుగా దాఖలు చేసిన నివేదికలను పరిశీలించిన ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులు వెలువడించింది. తదుపరి విచారణను హైకోర్టు ధర్మాసనం ఈనెల 16వతేదీకి వాయిదా వేసింది. బుధవారం హైకోర్టు జారీచేసిన ఉత్తర్వులతో ఇప్పటి వరకు పలువురు రకరకాలుగా వ్యాఖ్యానించిన పలు అంశాలపై హైకోర్టు పరిశీలించిన తరువాత నిందితుడు రవికుమార్ చోరీ ఘటనను లోక్‌అదాలత్‌తో రాజీ చేసుకోవడంపై, అతనిఆస్తులపై మరింత లోతుగా దర్యాప్తు కొనసాగించేందుకు సిఐడి, ఎసిబికి పూర్తి అధికారాలు ఇస్తూ ఆదేశించింది. ఈ >>2

## వేదాశీర్వచనం శాలువాల్లోనూ కుంభకోణమే

### గత ఐదేళ్లలో నకిలీవి సరఫరా చేసి అధిక ధరలతో దోపిడీ

### విచారణకు ఎసిబికి అప్పగించిన టిటిడి బోర్డు

2లో

## వివేకా హత్య కేసు

# లోతుగా దర్యాప్తు జరగాలి: సిబిఐ కోర్టు

**విజయవాడ,డిసెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో లోతైన దర్యాప్తు జరగాల్సి ఉందని సిబిఐ కోర్టు గురువారం కీలక తీర్పు వెలువరించింది. వివేకా హత్య కేసు తదుపరి దర్యాప్తు చేయాలని సిబిఐకి కోర్టు ఆదేశించింది. సునీత వాదనలతో సిబిఐ కోర్టు ఏకీభవించింది. ఆయన కుమార్తె వైఎస్ సునీత పిటిషన్‌ను షరతులతో కోర్టు అనుమతించింది. వివేకా హత్య కేసులో లోతైన దర్యాప్తునకు కోర్టు ఆదేశిస్తే.. సిద్ధమని గతంలోనే కోర్టుకు సిబిఐ స్పష్టం చేసిన విషయం విదితమే. వైఎస్ సునీత అభ్యర్థనకు సమ్మతి తెలుపుతూ వివేకా హత్య కేసులో ఏ2 సునీల్ యాదవ్ పిటిషన్ దాఖలుచేసాడు. వివేకాహత్య కేసులో సమగ్ర దర్యాప్తు జరగలేదని, పలు అంశాలపై దర్యాప్తు అసమగ్రంగా ఉందని నిందితులు అంటున్న విషయాన్ని పరిగణలోకి తీసుకోవా లని సిబిఐ కోర్టుకు ఆయనకుమార్తె సునీతారెడ్డి నివేదించారు. వివేకాహత్య కేసులో తదుపరి దర్యాప్తుకొనసాగించాలంటూ సునీతసిబిఐ కోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌పై వాదనలు డిసెంబరు 6వ తేదీనే ముగిశాయి. అందుకు సంబంధించిన ఉత్తర్వులు ఈ నెల 10వ తేదీకి వాయిదా వేసింది. ఈ నేపథ్యంలో కోర్టులో సునీత తరఫు న్యాయవాదులు సిద్ధార్థ లూథ్రా, న్యాయవాది ఎస్ గౌతం.. తమ వాదనలు వినిపించారు. వీటిని పరిగణలోకి తీసుకున్నకోర్టు.. సునీత పిటిషన్‌తో ఏకీభవించింది.

## రామచంద్రపురం రెవెన్యూ డివిజన్ యధాతథం

### - సిఎం చంద్రబాబు హామీ

**విజయవాడ డిసెంబరు 10,ప్రభాతవార్త ప్రతినిధి:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం రెవిన్యూ డివిజన్, సబ్ డివిజనల్ పోలీస్ అధికారి కార్యాలయం (డీఎస్పీఆఫీస్ ) ఎట్టి పరిస్థితిలో యధాతథంగా రామచంద్రపురం కేంద్రంగా కొనసాగుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌కు హామీ ఇచ్చారు. బుధవారం అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో మంత్రి సుభాష్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రామచంద్రపురం నియోజకవర్గంలో ఉన్న పరిస్థితిని సిఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు స్పందిస్తూ రామచంద్రపురం రెవిన్యూ డివిజన్, సబ్ డివిజనల్ పోలీస్ అధికారి కార్యాలయాలు అక్కడే కొనసాగుతాయని, ఈ విషయంలో ప్రజలు ఎలాంటి ఆందోళనలు చెందవద్దని భరోసా ఇచ్చారు. అలాగే రామచంద్రపురం నియోజకవర్గం అభివృద్ధికి తగినన్ని నిధులు కేటాయిస్తానని సిఎం ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పష్టమైన హామీ ఇవ్వడంతో మంత్రి వాసంశెట్టి సుభాష్ సిఎంకు ప్రత్యేక >>2

## ఓటు చోరీపై చర్చిద్దామా!



**ఇది నా సవాల్**
**సిఇసిని మార్చేందుకు చట్టాన్ని మార్చేస్తారా?**
**రాహుల్ ఆగ్రహం**

## 'సర్'పై అసత్యాలు వల్లించొద్దు

**నెహ్రూ, ఇందిర హయాంలోనే ఓట్ల చోరీ**
**అన్నీ నిరూపిస్తా**
**- అమిత్‌షా బాణం**



## వాద ప్రతివాదాలతో

# అట్టుడికిన లోక్‌సభ

**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. బుధవారం లోక్‌సభలో ఎన్నికల సంస్కరణలపై చర్చ సందర్భంగా అమిత్ షా ప్రసంగాన్ని రాహుల్ గాంధీ అడ్డుకున్నారు. ఓటర్ల జాబితాల్లో జరిగిన అవకతవకలపై చర్చ జరపాలని సవాల్ చేశారు. ప్రజాస్వామ్యం నాశనం చేసేందుకు బిజెపి ఎన్నికలసంఘాన్ని వాడుకుంటున్నదన్నారు. సిఇసిని కాపాడేందుకు ఏకంగా చట్టాలనే మార్చేసారని ఆగ్రహం వ్యక్తంచేసారు. హర్యానా, బీహార్‌లలో కూడా ఓట్‌చోరీ జరిగిందని ఆయన ఆరోపించారు. సర్ ప్రక్రియపై రాష్ట్రాలనుంచి వెల్లువలా ఫిర్యాదులు వస్తున్న సమయంలో ఓటర్ల జాబితాలను తారుమారుచేయకుండా నిరోధించేందుకు ఏంచర్యలు >>2

## యునెస్కో వారసత్వ జాబితాలోకి 'దీపావళి'

### సనాతన ధర్మానికి ప్రతీకగా గుర్తింపు

2లో

## ధాన్యం కొనుగోళ్లు


# సంతృప్తి కరం

### 32 శాతం పెరిగిన సేకరణ: సిఎం చంద్రబాబు

**విజయవాడ,డిసెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో 2025-26 సంవత్సరానికి సంబంధించిన ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై ముఖ్యమంత్రి చంద్రబాబు సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. గత ఏడాదితో పోలిస్తే ఈసారి ధాన్యం కొనుగోళ్లు 32శాతం పెరిగాయని, రాష్ట్రవ్యాప్తంగా 23 జిల్లాల్లో ఇప్పటివరకు 18.32 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించినట్లు అధికారులు ఈసమావేశంలో ముఖ్యమంత్రికి వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 2,606 కొనుగోలు కేంద్రాలద్వారా ధాన్యంసేకరణ ప్రక్రియ చురుగ్గా సాగుతోందని అధికారులు తెలిపారు. రైతుల సౌకర్యార్థం ఈ కేంద్రాల్లో 7.89 కోట్ల గోనె సంచులను అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోపే రైతులకు రూ.4,085 కోట్లు చెల్లించినట్లు పౌరసరఫరాల శాఖ అధికారులు వెల్లడించారు. వేగంగా చెల్లింపులు జరపడంపై సిఎం సంతృప్తి వ్యక్తం చేశారు. వ్యవసాయానికి అవసరమైన ఆధునిక సాగు యంత్ర పరికరాల కోసం అగ్రికల్చర్ ఎక్విప్మెంట్ బ్యాంక్‌ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. సాగు వ్యయం తగ్గేలా ఆధునిక యంత్ర పరికరాలను రైతులకు అందుబాటులోకి తేవాలని వ్యవసాయ శాఖకు సిఎం దిశానిర్దేశంచేశారు. శాస్త్రీయ విధానంలో పంటల సాగు ప్రణాళిక, వ్యవసాయంలో ఆధునిక యంత్రాలు, డ్రోన్ల వినియోగం ద్వారా సాగు వ్యయం తగ్గించాలని తద్వారా రైతులకు ప్రయోజనం కలిగేలా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఖరీఫ్, రబీ సీజన్లలో ధాన్యం కొనుగోళ్లతో పాటు వివిధ పంటల కొనుగోళ్లు, మార్కెటింగ్‌పై సిఎం దిశానిర్దేశం చేశారు. ప్రజల ఆహారపు అలవాట్లకు అనుగుణంగా పంటల సాగు, వరికి ప్రత్యామ్నాయంగా చిరుధాన్యాల సాగుపై రైతులు దృష్టి పెట్టేలా అవగాహన కల్పించాలని సూచించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు లక్ష్యంగా పెట్టుకున్నట్లు పౌరసరఫరాల శాఖ అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.
గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది 32 శాతం అధికంగా కొనుగోళ్లు జరిగినట్లు తెలియచేశారు. దీనిపై స్పందించిన సిఎం ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకోవాలని దిశానిర్దేశం చేశారు. ఎన్డీఎ ప్రజాప్రతినిధులు అంతా ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులకు అండగా నిలబడాలని సూచించారు. రబీ సీజన్‌లో ప్రజలు తినే వెరైటీ >>2



బుధవారం శాన్‌ఫ్రాన్సిస్కోలో జూమ్ వీడియో కమ్యూనికేషన్స్ ప్రొడక్ట్ అండ్ ఇంజనీరింగ్ విభాగం ప్రెసిడెంట్ వెల్లామి శంకరలింగం, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అపర్ణ బావాతో భేటీ అయిన మంత్రి లోకేష్



భారత వ్యోమగామి శుభాంశు శుక్లా బుధవారం కోల్‌కతాలోని ఇండియన్ సెంటర్ ఫర్ స్పేస్ ఫిజిక్స్ ఎగ్జిబిషన్ సందర్శించిన దృశ్యం

# ఎఐలో టాప్‌కు ఎపి

>> తున్నాయని ఆయన తెలిపారు. గూగుల్ ఉత్పత్తులను ప్రతి నెలా 500 మిలియన్లకు పైగా ఇంటర్నెట్ వినియోగదారులు ఉపయోగిస్తున్నారని గూగుల్ సిఇఒ వెల్లడించారు. ఎపి ప్రభుత్వ ప్రతిపాదనలపై సంస్థలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని సుందర్ పిచాయ్ తెలిపారు. విశాఖలో ఒక జీసీసీ ఏర్పాటుచేసే అంశాన్ని పరిశీలించాలని కోరారు. విద్యారంగం రిమోట్ లెర్నింగ్‌లో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటు న్నందున, పట్టణ ప్రాంతంలో ఉన్న నిపుణులైన ఉపాధ్యాయులను వేలాది గ్రామీణ ప్రాంత విద్యార్థులతో కలిపి, నాణ్యమైనవిద్యను అందించేందుకు వర్చువల్ క్లాస్ రూమ్‌ల ఏర్పాటుకు సహకారం అందించాలన్నారు. టెలి మెడిసిన్, ప్రజారోగ్యాన్ని విస్తరించేందుకు జూమ్ వేదిక ద్వారా సాంకేతిక సహకారాన్ని అందించాలని కోరారు. ఎపి ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని శంకరలింగం తెలిపారు. ఈ ప్రతిపాదనలు కార్యరూపం దాల్చితే జూమ్ సంస్థ డిజిటల్ ఇన్నోవేషన్ కార్యకలాపాలకు ఒక బలమైన కేంద్రంగా ఏపీ మారే అవకాశం ఉంది.

**విశాఖలో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్/ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేయండి**

విశాఖలో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ లేదా డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని అడోబ్ సిఇఒ శంతను నారాయణన్‌ను మంత్రి లోకేశ్ ప్రతిపాదించారు. ఏపిని అమెరికా టెక్ సంస్థలైన ఇంటెల్, ఎఎండీ, అప్లైడ్ మెటీరియల్స్ వంటి వాటితో అనుసంధానించి ఫ్యాబ్‌లెస్ డిజైన్, పరిశోధన, తయారీ రంగాల అభివృద్ధిని ప్రోత్సాహించేలా చొరవ చూపాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలపై సహచరులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని శంతను నారాయణన్ తెలిపారు. ఫైజర్ సంస్థ ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న విశాఖపట్నం ఎంటీజెడ్ ఔషధ పరిశ్రమ జోన్‌లో వ్యాక్సిన్లు, చిన్న మాలిక్యూల్స్ లేదా బయోలాజిక్స్ ఫిల్ ఫినిష్ ప్లాంట్ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ పరిశోధనా సంస్థలతో కలిసి క్లినికల్ ట్రయల్స్, వ్యాధి వ్యాప్తి అధ్యయనాలు, డిజిటల్ హెల్త్ పైలట్ ప్రాజెక్టులలో భాగస్వామ్యం వహించేలా ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని ఫార్మా జోన్లు, ఆంధ్రా మెడ్ టెక్ జోన్ సామర్థ్యాలను వినియోగించుకునేలా చొరవ చూపాలన్నారు. మరో సంస్థ కేకేఆర్ ప్రధానంగా ఆరోగ్యం, ఔషధ పరిశోధన, బయోఫార్మాస్యూటికల్స్, ఎనర్జీ లైఫ్ సైన్సెస్ మొదలైన రంగాల్లో కీలకమైన ఉనికిని కలిగి ఉందన్న లోకేష్ ఏపీలోని ఆరోగ్య సంరక్షణ రంగంలో ఆ సంస్థ పెట్టుబడులు పెట్టేలా సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఏఐ యుగంలో నైపుణ్యాలు, విశ్వాసం, రంగాల మార్పును సమన్వయం చేయడం అనే అంశంపై శాన్ ఫ్రాన్సిస్కోలోని సిలికాన్ వ్యాలీలో జరిగిన టై ఏఐయు కౌన్సిల్ సమావేశంలో మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఏపీ ఆర్థిక వ్యవస్థను రాబోయ్యే రోజుల్లో 2.4 ట్రిలియన్ డాలర్లకు తీసుకెళ్లడమే లక్ష్యమని లోకేష్ స్పష్టం చేశారు. 15 శాతం వృద్ధితోనే ఇది సాధ్యమవుతుందన్న ఆయన, ఈ లక్ష్య సాధనకు క్లస్టర్ విధానంలో ముందుకు వెళ్తున్నట్లు వివరించారు. ఇందుకు ఆటోమోటివ్, రెన్యూవబుల్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్స్, సిఐజి, ఓట్స్, ఆక్వా, ఏఐ వంటి దాదాపు 20 రంగాలను గుర్తించామన్నారు. పునరుత్పాదక క్షేత్రంలో దేశంలోనే టాప్5లో ఏపీ నిలుస్తుందని ఆకాంక్షించారు. ఏపీలో గూగుల్ పెట్టుబడి ప్రారంభం మాత్రమేనన్న లోకేష్ ప్రతి కుటుంబంలో ఏఐ నిపుణుడు ఉండాలన్న చంద్రబాబు విజన్ మేరకు కృషి చేస్తున్నామని తెలిపారు.

**ఏఐ నైపుణ్యాభివృద్ధికి సహకరించండి**

గేమింగ్, చిప్ డిజైనింగ్‌లో అగ్రగామి సంస్థ అయిన ఎన్ విడియా వైస్ ప్రెసిడెంట్ రాజ్ మిర్ పురితో మంత్రి నారా లోకేష్ శాంటాక్లారాలో భేటీ అయ్యారు. ఏపిలో ఏఐ నైపుణ్యాభివృద్ధి, స్మార్ట్ మాన్యుఫ్యాక్చరింగ్, సాంకేతికతల బలోపేతానికి సహకారం అందించాలని కోరారు. ప్రభుత్వ అధికారులకు ఏఐ శిక్షణ కార్యక్రమాలకు మద్దతివ్వాలని కోరారు. పారిశ్రామిక వ్యవస్థలో ఏఐ అమలు కోసం అవసరమైన శిక్షణ, ఏఐ పాలసీలు రూపకల్పనకు సహకరించాలన్నారు. ఎన్ విడియా భాగస్వామ్య నైపుణ్య వినియోగం, తయారీ భాగస్వాములు ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేలా సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. సంస్థ ఉన్నతస్థాయి బృందంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని రాజ్ మిర్ పురి తెలిపారు.

**ఇంటెల్ స్కిల్ ల్యాబ్స్**

ఇంటెల్ సీటీఓ శేష కృష్ణపురతో మంత్రి నారా లోకేష్ సమావేశమయ్యారు. ఇంటెల్ సాంకేతిక నైపుణ్యం, గ్లోబల్ ప్రభావం రాష్ట్రాభివృద్ధికి దోహదపడుతుందని లోకేష్ అన్నారు. ఎపిలో ఇంటెల్ ఉత్పత్తుల కోసం అసెంబ్లింగ్, టెస్టింగ్, మార్కింగ్, ప్యాకేజింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని కోరారు. ఇంటెల్ - అమరావతి ఏఐ రీసెర్చ్ సెంటర్‌ను శ్రీ సిటీ ట్రిపుల్ ఐటీ లేదా ఐఐటీ తిరుపతి భాగస్వామ్యంతో ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్‌లోని విశ్వవిద్యాలయాల్లో 'ఇంటెల్ స్కిల్ ల్యాబ్స్' స్థాపించి సెమీకండక్టర్ ఫ్యాబ్రికేషన్ మూలాలు, ఎఐ, రోబోటిక్స్‌పై ప్రత్యేక శిక్షణ అందించాలని సూచించారు.

# విజన్‌తో పనిచేయండి

>> రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం పెట్టుకుందన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలోని మొదటి రెండు త్రైమాసికాల్లో సాధించిన ఆర్థిక ఫలితాలపై సమావేశంలో సమీక్షించారు. జీఎస్డీపీ, కెపిఐ, పబ్లిక్ పాజిటివ్ పర్సెప్షన్, డేటా ఆధారిత పాలన అంశాలపై సూచనలు చేశారు. సూపర్ సిక్స్ పథకాల, పౌరసేవలు, అభి వృద్ధి కార్యక్రమాల అమలుపై సమీక్షించారు. దరఖాస్తులు సకాలంలో క్లియరెన్సులు, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక, అవేర్, డేటా లేక్, ఐటీ అప్లికేషన్లపై సమావేశంలో ప్రజెంటేషన్ జరిగింది. ప్రజల నుంచి వచ్చే అర్జీలు, ఫిర్యాదులు వాటి పరిష్కారం పై హెచ్ఓడీలకు సిఎం సూచనలు చేశారు. ఉన్నతాధికారులంతా శాస్త్రీయంగా ఆలోచించి అభివృద్ధికి ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. పిపిఎలను రద్దు చేసి గత ప్రభుత్వం రూ.9 వేల కోట్ల ప్రజాధనం దుర్వినియోగం చేసిందని మండిపడ్డారు. కూటమి అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలో బహిరంగ మార్కెట్‌లో యూనిట్ 5.19 విద్యుత్ కొనుగోళ్లను 4.92కు తగ్గించామని గుర్తు చేశారు. మొత్తంగా రూ. 9 వేల కోట్ల మేర విద్యుత్ ఛార్జీలు పెంచుకోవడానికి ఈఆర్సీ అనుమతి ఇచ్చిందని అయినా ప్రజలపై భారం పడకూడదని నిర్ణయించామన్నారు. ఈ యేడాది విద్యుత్ ఛార్జీలు పెంచమని ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు.

**గతంలో జరిగిన పొరపాట్లకు చెక్ పెట్టాలి**

రెవెన్యూ రికార్డులు ట్యాంపర్ చేయలేని విధంగా నూతన వ్యవస్థ తీసుకొస్తున్నామన్నారు. ప్రజలు మెచ్చే పాలన ఇవ్వటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. కేంద్ర ప్రాయోజిత పథకాలను గత పాలకులు నిర్వీర్యం చేసి నిధులు మళ్లించటం వల్ల కేంద్రం కూడా కొత్త నిబంధనలు తీసుకొచ్చిందని అన్నారు. గతంలో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకుండా నూరు శాతం సద్వినియోగం చేసుకునేలా కృషి చేయాలని ఆదేశించారు. నాలెడ్జ్ ఎకానమీ దిశగా ఎపి అడుగులువేస్తోందని, అందుకే పెద్ద ఎత్తున కంపెనీలు వస్తున్నా యన్నారు. గత పాలకులు రాష్ట్ర బ్రాండ్ పడిపోయేలా చేసి 13 శాతం వరకు ఎక్కువ వడ్డీలకు అప్పులు చేశారన్నారు. చాలా విభాగాలు నిధులు ఎలా ఖర్చు చేశాయో కూడా తెలియని పరిస్థితుల్లో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మీడియాలో వస్తున్న వ్యతిరేక వార్తలపై విశ్లేషించి వ్యవస్థలో లోపాలను సవరించుకోవాలని చంద్రబాబు తెలిపారు. సంక్షేమ పథకాలు అనర్హులను తొలగించి అర్హులకు ప్రయోజనం కలిగించేలా కార్యాచరణ చేపట్టాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు ఎక్కువగా ఉంటే సంబంధిత శాఖ సరిగ్గా పనిచేయనట్టే అన్నారు. రెవెన్యూ, పోలీసు, పురపాలక శాఖల్లో పెద్ద ఎత్తున వస్తున్న గ్రీవెన్సులు త్వరితగతిన పరిష్కారం కావాలని ఆదేశించారు. పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ గిరిజన పాఠశాలల్లో ముస్తాబు అనే ఓ చిన్న కార్యక్రమం చేపట్టి విద్యార్థుల్లో మార్పు తెచ్చారని అభినందించారు. సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనపై ప్రతీ మూడు నెలలకు ఓ మారు సమీక్ష చేసుకుందామన్నారు. వేసవిలో తాగునీరు, నీటి సరఫరా విషయంలో ఇప్పటి నుంచే ప్రభుత్వ శాఖలు సిద్ధం కావాలని తెలిపారు.

# ఉద్యోగులు కలిసి రావాలి

>> తున్న ఇబ్బందులను ఆయన ముందు ప్రస్తావించారు. పంచాయతీరాజ్

**ఉద్యోగుల సమస్యలన్నింటినీ ఓపికగా విన్న డిప్యూటీ సిఎం పవన్**

పంచాయతీరాజ్ శాఖలో గతంలో పదోన్నతులు ఉండేవి కావని గుర్తు చేశారు. చేరిన పోస్టుల్లోనే చాలా మంది ఉద్యోగ విరమణ చేసేవారని ఆయన పేర్కొన్నారు. అయితే పదోన్నతి వచ్చిన ఉద్యోగి ఇంట్లో మాత్రం పండుగ వాతావరణం ఉండేదని వివరించారు. సంస్కరణల ఫలాలు గ్రామాల్లో ప్రజలకు సేవ చేయటంలో చూపించాలని పవన్ ఉద్యోగులందరికీ హితవు పలికారు. జీతాలు ఇంకా పెరగాలంటే రాష్ట్ర ఆదాయం పెరగాలని తెలిపారు. రాష్ట్ర ఆదాయ పెంపుపై అధికారులు దృష్టి పెట్టాలని కోరారు. పల్లెలే దేశానికి వెన్నెముక అన్న డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, పల్లెలను బాగు చేసేందుకే పంచాయతీరాజ్ శాఖ తీసుకున్నానని గుర్తు చేసుకున్నారు. గెలిచిన తర్వాత సర్పంచ్‌లే మాట వినట్లేదు, ఇక సర్పంచ్‌లే అలా ఉంటే ఇక మంత్రులు, ఎమ్మెల్సీలు ఎలా వింటారని పవన్ ఉద్యోగులతో సరదాగా చమత్కరించారు. పని చేయకపోతే ఒక సమస్య, చేస్తే మరో సమస్య అని పవన్ కల్యాణ్‌అన్నారు. పలుసార్లు సమీక్షించి ఒక్కొక్కటిగా సమస్యలు పరిష్కరిస్తున్నామని పవన్ ఉద్యోగులకు వివరించారు. నాతండ్రి ప్రభుత్వోద్యోగేననీ, అందుకే వారిపై సానుకూల భావన ఉందని ఆయన తెలియజేశారు. పంచాయతీరాజ్ శాఖలో పదోన్నతులు ఇవ్వకపోవడం సరికాదనిపించిందని వెల్లడించారు. గత ప్రభుత్వంలో ప్రతి పోస్టుకు, బదిలీకి రేటు పెట్టారని పవన్ కల్యాణ్ విమర్శించారు. పోస్టులు, బదిలీలకు రేట్లు పెట్టే పద్ధతిని పూర్తిగా ఆపాలని ఉన్నతాధికారులకు చెప్పానని డిప్యూటీ సిఎం పవన్ అన్నారు. అదే విధంగా గుత్తేదారులకు సకాలంలో డబ్బు చెల్లించాలని చెప్పానన్న పవన్, పంచాయతీరాజ్, అనుబంధ శాఖల్లో 2 లక్షల మంది ఉన్నారని తెలిపారు. ఒక ప్రభుత్వ ఉద్యోగి కుమారుడిగా ఉద్యోగుల సాధకబాధకాలు నాకు తెలుసు. నా శాఖ పరిధిలో ఉన్న ఉద్యోగులకు ఏం చేయగలనని మొదటి నుంచి ఆలోచించాను. ఉన్నతాధికారులను అడిగితే తీసుకురావాల్సిన సంస్కరణలు చాలా ఉన్నాయని చెప్పారు. ఒక ప్రమోషన్ వస్తే ఉద్యోగి ఇంట్లో పండుగ వాతావరణం ఉంటుంది. వారు మరింత ప్రభావవంతంగా పని చేస్తారు. అందుకే పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో పదోన్నతుల వ్యవహారాన్ని బలంగా, పారదర్శకంగా ముందుకు తీసుకువెళ్లామని స్పష్టం చేశారు. ఈ రోజు ప్రమోషన్లతో మీరు ఎంత సంబరపడ్డారో.. మీరు అందించే సేవల ద్వారా ప్రజలు కూడా అంతే ఆనందపడాలన్నారు. ప్రజలకు సేవలు అందించే క్రమంలో మీరంతా నిష్పక్షపాతంగా, నిబద్ధతతో వ్యవహరించాలని దిశానిర్దేశం చేశారు. ఏడాదిన్నర పాలనలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖల పరిధిలో ఎన్నో నూతన సంస్కరణలు అమలుచేశాం.. మరిన్ని అమలు చేయబోతున్నామన్నారు. చట్టబద్ధంగా మీకు చేయగలిగినవన్నీ చేస్తామని తెలిపారు.

# నకిలీ మద్యం కేసు వ్యవహారంలో గోవా వ్యాపారి బాలాజీకే అధిక చెల్లింపులు

**విజయవాడ,డిసెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** నకిలీ మద్యం కేసు వ్యవ హారంలో గోవా వ్యాపారి బాలాజీకే అధిక చెల్లింపులు జరిగినట్లు సిట్, ఎక్సైజ్ దర్యాప్తులో నివేదికలో స్పష్టం చేసింది.. నకిలీ మద్యం తయారీకి స్పిరిట్ సరఫరాదారు అతనేనని అధికారులు గుర్తించారు. ప్రధాన నిందితుల అకౌంట్లో భారీగా లావాదేవీలు జరిగినట్లు అధికారుల స్పష్టం చేస్తున్నారు. ఇబ్రహీంపట్నం, ములకలచెరువులో నకిలీ మద్యం వ్యవ హారంలో సహ నిందితుల మధ్య పెద్దఎత్తున నగదు లావాదేవీలు జరిగినట్లు తేలింది. ఒకరి నుంచి మరొకరికి బ్యాంకు అకౌంట్లు, యూపీఐ ఐడీలద్వారా నగదుబదిలీ అయినట్లు సిట్, ఎక్సైజ్ అధికారులు దర్యాప్తులో గుర్తించారు. నిందితులకు సంబంధించిన కొన్నేళ్ల బ్యాంకు స్టేట్‌మెంట్లను అధికారులు వడపోశారు. నకిలీ మద్యం తయారీకి ముడి సరకు, ఇతర వస్తువుల కోసం వీరు అధిక మొత్తం వెచ్చించినట్లు వెల్లడైంది. గోవాలో పరిచయమైన బాలాజీద్వారా రెక్టిఫైడ్ స్పిరిట్‌ను ప్రధాన నిందితుడు అద్దేపల్లి జనార్ధన్‌రావు కొనుగోలు చేసినట్లు సిట్, ఎక్సైజ్ దర్యాప్తులో తేలింది. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం, అన్నమయ్య జిల్లాలోని నకిలీ మద్యం తయారీ కేంద్రాలకు బాలాజీ స్వయంగా వచ్చి స్పిరిట్, నీటిని 1:1/4 నిష్పత్తిలో కలిపేవాడని అధికారులు గుర్తించారు. తొలుత 2023 మార్చిలో ఇబ్రహీంపట్నంలో 1,200 లీటర్ల మేర నకిలీ మద్యం తయారు చేసినట్లు నిర్ధారించారు. సీసాల్లోకి నింపి కేరళ మాల్ట్ విస్కీ, మంజీరా విస్కీ, ఓల్డ్ అడ్మిరల్ బ్రాందీ, రాయల్ ల్యాన్సర్, ట్రాపికానా, ఆంధ్రా గోల్డ్, క్లాసిక్ బ్లూ విస్కీ వంటి బ్రాండ్ల పేర్లతో లేబుళ్లు అతికించి, విక్రయాలు సాగించాడు. లీటరుకు రూ.350 నుంచి రూ.450 చొప్పున బాలాజీ తీసుకున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. అడ్వాన్స్ కింద జనార్ధన్‌రావు రూ.20 లక్షలు చెల్లించినట్లు బాలాజీతో పాటు అతని కుమారుడు సుదర్శన్‌కు దాదాపు రూ.2.50 కోట్ల వరకు ముట్టినట్లు తేలింది. ఈ మొత్తాన్ని పలుమార్లు ములకలచెరువులో అందజేసినట్లు అధికారులు గుర్తించారు. అద్దేపల్లి సోదరులకు చెందిన ఏఎన్ఆర్ బార్ అండ్ రెస్టారెంట్ ఖాతా నుంచి పెద్ద మొత్తంలో నగదు బదిలీలు జరిగినట్లు అధికారులు వెల్లడించారు.

# సాస్కీ కింద ఐదేళ్లలో ఎపికి రూ.19వేల కోట్లు విడుదల

**విజయవాడ,డిసెంబరు 10,పభాతవార్త ప్రతినిధి:** మూలధన వ్యయం కోసం వడ్డీ లేని రుణాలను సాస్కీ (స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్)కింద ఆంధ్రప్రదేశ్‌కు గత ఐదేళ్ళలో రూ.19,287 కోట్లు విడుదల చేసినట్లు కేంద్ర ఆర్థిక శాఖ సహాయమంత్రి పంకజ్ చౌదరి తెలిపారు. లోక్‌సభలో జనసేన ఎంపీ వల్లభనేని బాలశౌరి అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. ఈ విషయాన్ని ఎంపీ కార్యాలయం ఓ ప్రకటనలో వివరించింది 2020-21లో రూ.688 కోట్లు,2021-22లో రూ.501 కోట్లు, 2022-23లో రూ.6,105 కోట్లు, 2023-24లో రూ.688 కోట్లు, 2021-22లో రూ.501 కోట్లు,2022-23లో రూ.6,105 కోట్లు,2023-24లో రూ.4090 కోట్లు 2024-25లో రూ.7,901 కోట్లు ఇచ్చినట్లు చెప్పారు. వీటి ద్వారా రాష్ట్రంలో వివిధ ప్రాజెక్టులు చేపట్టినట్లు వివరించారు. ఇక నెల్లూరు జిల్లాలోని నెల్లూరు,శ్రీసిటీలలో 100 పడకల సామర్థ్యంతో రెండు ఇఎస్ఐ ఆస్పత్రుల నిర్మాణానికి ఆమోదం తెలిపినట్లు కేంద్ర కార్మికశాఖ సహాయమంత్రి శోభా కరంద్లాజే తెలిపారు.

# కొనుగోళ్లు సంతృప్తి కరం

>> వరి సాగుతో పాటు వాటి కొనుగోలు, అంతర్జాతీయంగా మార్కెటింగ్ పై దృష్టి పెట్టాలని సీఎం అధికారులను ఆదేశించారు. ప్రజల ఆహారపు అలవాట్లకు అనుగుణంగా రాగులు, జొన్న, సజ్జ లాంటి చిరు ధాన్యాల పంటలను సేకరించి వినియోగదారులకు అందుబాటులో ఉంచాలన్నారు. రాష్ట్రంలో పత్తి కొనుగోళ్లలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సంస్థ వ్యవహరిస్తున్న తీరుపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. కపాస్ కిసాన్ యాప్ ద్వారా పత్తి కొనుగోళ్లకు సంబంధించిన స్లాట్లు కేటాయింపు, ఇతర సాంకేతిక సమస్యలను తక్షణం పరిష్కరించాలని సీసీఐ అధికారులను ఆదేశించారు. రైతుల నుంచి పత్తి కొనుగోళ్లలో సమస్యల్ని సృష్టించొద్దని సిసిఐకి సూచించారు. పత్తి కొనుగోళ్లకు సంబంధించి కేంద్రానికి లేఖ రాయాలని అధికారులను ఆదేశించారు. మిర్చి లాంటి పంటలకు మార్కెట్ కల్పించే విషయంలో వివిధ విశ్లేషణా సంస్థలతో సమన్వయం చేసుకోవాలని అన్నారు. రాష్ట్రంలో 45,420 హెక్టార్లలో సుబాబుల్ సాగైందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రస్తుతం మార్కెట్‌కు అనుగుణంగా సుబాబుల్ రైతులకు ధర దక్కేలా చూడాలని సిఎం సూచనలు జారీ చేశారు. అరటి, నిమ్మ లాంటి ఉద్యాన పంటలకు సంబంధించి కొనుగోలు దారులతో త్వరలో సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. కనీస మద్ధతు ధర దక్కేలా వాణిజ్య పంటల హార్వెస్టింగ్ ప్రక్రియలో రేషనలైజేషన్ విధానాన్ని పాటించాలని.. దీనిపై రైతులకు అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రైతులకు రవాణా ఖర్చులు తగ్గించి అంతర్జాతీయ మార్కెట్లకు ఉత్పత్తులను అనుసంధానించాలని సిఎం సూచించారు.

# మరింత దర్యాప్తు

>> కేసులో ఎన్వీఆర్ నమోదుచేసి చట్టప్రకారం తగిన చర్యలు తీసుకునేందుకు సిఐడి, ఎసిబికి హైకోర్టు ధర్మాసనం వెసలుబాటు కల్పించింది. ఇప్పటికే సిఐడి అధికారులు 2023 ఏప్రిల్ 29న తిరుమల పరకామణిలో గుమస్తా సివి రవికుమార్ అమెరికన్ డాలర్లు చోరీకి సంబంధించి 40మందివరకు సాక్షులను, పోలీసు, విజిలెన్స్ అధికారులను, ఫిర్యాదిదారుడ్ని, కేసుకు సంబంధం ఉన్న వ్యక్తులను నవంబర్ 6వతేదీ నుండి సుదీర్ఘంగా విచారణ చేపట్టి వివరాలు సేకరించిన విషయంవిదితమే. 156 పేజీలనివేదికలను హైకోర్టుకు అందజేసింది. ఇటీవల నాలుగురోజులక్రిందట నిందితుడు రవికుమార్ పరకామణిలో చోరీ కేసుపై స్వతహాగా ఓ వీడియోను విడుదల చేశాడు. మహాపాపం, క్షమించరాని పెద్దతప్పు చేశానని, అందుకే తనకు సంబంధించినఆస్తుల్లో 14కోట్ల రూపా యలు దేవునికి కానుకగా గిఫ్ట్‌డీడ్‌పేరుతో రాసిచ్చానని వెల్లడించడం కూడా కొంతట్విస్ట్‌నెలకొంది. ఇప్పుడు మరింతలోతుగా అతని ఆస్తులపై దర్యాప్తు చేయనుం డటంతో దాగిన అసలు విషయాలు ఏంటనేది నిగ్గుతేల్చనున్నారనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

**పూర్వ ఎవిఎస్ఒ మృతి వివరాలు సీల్డ్‌కవర్‌లో:**

2023 ఏప్రిల్‌లో తిరుమల పరకామణిలో రవికుమార్ 920 అమెరికన్ డాలర్లు చోరీ చేస్తూ అప్పటి ఎవిఎస్ఒ వై.సతీశ్‌కుమార్‌కు పట్టుబడ్డాడు. దీనిపై టిటిడిపై అధికారుల ఆదేశాలతో తిరుమల వన్‌టౌన్ పోలీసులకు అప్పగించారు. పోలీసులు కేసు నమోదుచేసి కోర్టుకు నివేదించారు. అయితే చట్టప్రకారం రవికుమార్‌ను అరెస్ట్ చూపకుండా ఇద్దరు మాజీ టిటిడి అధికారులు చూశారనేది గుప్పుమంది. లోక్‌అదాలత్‌తో రాజీచేయడం వెనుక పెద్దమొత్తంలో లబ్ధిపొందారనేది కూడా ప్రధాన ఆరోపణ.

ఇదే కేసులో నిందితుడు రవికుమార్ నుండి 2023 జూన్‌లోనే అప్పటి టిటిడి బోర్డు పెద్దలు 14.43కోట్ల రూపాయలు విలువైన ఆస్తులను 07 గిఫ్ట్‌డీడ్‌లుగా శ్రీవేంకటేశ్వరస్వామికి స్వీకరించడం కూడా జరిగింది. ఈ వ్యవహారంలో చోరీ సొత్తు విలువ లక్షల్లో ఉంటే శ్రీవారికి కానుకగా 14కోట్ల రూపాయలు ఆస్తులు ఎందుకు స్వీకరించారని, అతనికి ఆస్తుల వివరాలపై మరింతగా దర్యాప్తుచేయా లని తాజాగా హైకోర్టు సిఐడి,ఎసిబిని ఆదేశించడంతో, నిందితుడుకు సంబం ధించి ఆస్తులు చెన్నై, బెంగుళూరు, హైదరాబాద్, తిరుపతి, విశాఖల్లో ఉన్నట్లు డాక్యుమెంట్లను, వాటిల్లో కొన్ని విక్రయించినట్లు విక్రయ రికార్డులపై సిఐడి మరింత లోతుగా విచారణ చేయనుంది.

ఈ వివరాలను ఐటి,ఇడికి అందజేస్తే తదుపరి జరిగే పరిణామాలు ఎలా ఉంటాయనేది రాజకీయ వర్గాల్లో, టిటిడి వర్గాల్లో ఎడతెగని ఉత్కంఠగా మారింది. పూర్వ ఎవిఎస్ఒ సతీశ్‌కుమార్ గుంతకల్లునుండి రైల్లో ప్రయాణిస్తూ తాడిపత్రి వద్ద అనుమానాస్పదంగా మృతిచెందిన కేసులో పోస్టుమార్టమ్ సర్టిఫికేట్ వివరాలను సీల్డుకవర్‌లో రిజిస్ట్రార్ జ్యూడీషియల్‌కు అందజేయాలని సిఐడిని ఆదేశించింది.

# వేదాశీర్వచనం శాలువాల్లోనూ కుంభకోణమే

**తిరుమల, డిసెంబరు 10ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం పలు రకాలుగా తిరుమలకు వచ్చే వివిఐపిలు, విఐపిలకు ఆలయ మర్యాదలతో సత్కరించేందుకు, ఆర్జితసేవల్లో వేదాశీర్వచనం పొందే భక్తులకు అందజేసే పట్టుశాలువాలు (శేషవస్త్రం)టెండర్లలో భారీ కుంభకోణం జరిగిందనేది టిటిడి బోర్డు ఇటీవల వెల్లడించింది. పట్టుశాలువాలు సరఫరా చేయాల్సిన టెండరుదారులు ఆస్థానంలో పాలిస్టర్ శాలువాలు సరఫరా చేసినట్లు, పైగా ధర కూడా విపరీతంగా కోట్‌చేసి మూడింతలు అధికంగా టిటిడి సొమ్మును చేజిక్కించుకున్నారనేది ఇప్పుడు విజిలెన్స్‌అధికారులు తేల్చిన విషయం. ఈ అవినీతి అక్రమాల వ్యవహారంపై గతనెలలోనే టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, బోర్డు సభ్యులు విచారణకు ఎసిబికి అప్పగించాలని తీర్మానించారు. ఎసిబితో విచారణ చేయాలని అధికారులకు ఆదేశించింది. ఇప్పుడు ఈనెల 16వతేదీ టిటిడి బోర్డు సమావేశం కానున్న నేపథ్యంలో బుధవారం ఈ అవినీతి విషయంపై డిసిఎం పవన్‌కళ్యాణ్ వ్యాఖ్యలతో మళ్లీ తెరపైకి వచ్చింది. పట్టుతో నేసిన శాలువాలు (శేషవస్త్రం దుప్పటి) టిటిడికి అందజేయాల్సిన టెండర్‌దారులు పాలిస్టర్‌శాలువాలు సరఫరాచేసి భారీ మొత్తం తీసుకున్నారనేది గుప్పుమన్న ఆరోపణలు. ఈ వ్యవహారంలో గత పదేళ్లుగా నాసిరకం శాలువాలు సరఫరాపై ఆరోపణలు వెల్లువెత్తాయి. విజిలెన్స్ అధికారులు కూడా విచారణ చేసి నివేదికలు ఇచ్చారు. మార్కెట్లో మేలురకం శాలువాలు 300 రూపాయల నుండి 400రూపాయల వరకు ధర పలుకుతుంది. అయితే గతంలో ఒక్కోశాలువాకు 1,389రూపాయలు టెండర్‌దాఖలుచేసి ఓ ప్రైవేట్ సంస్థ దక్కించుకుని నకిలీవి సరఫరా చేసిందని తేలింది. కొనుగోళ్లలో భారీ మోసం వెలుగులోకి వచ్చింది. కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి విచ్చేసేదాతలు, విఐపిలు, ఆర్జితసేవల్లో వేదాశీర్వచనం ఉంటే భక్తులకు దేవదేవుని దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదాశీర్వచనం అందించి, పట్టుశేషవస్త్రంతో సత్కరిస్తారు. ఇందుకు టిటిడి 3వేల రూపాయలు వేదాశీర్వచనం టిక్కెట్ వసూలుచేస్తుంది. ఏటా కోట్లరూపాయలు వ్యయంతో పట్టుశాలువాలు కొనుగోలు చేస్తుంది. గతంలో నగరికి చెందిన విఆర్ఎస్ ఎక్స్‌పోర్ట్స్ సంస్థ 2015నుండి టెండర్ దక్కించుకుని శాలువాలు సరఫరా చేస్తోంది. స్వచ్ఛమైన పట్టుశాలువాలు నిబంధనల మేరకు ఓంనమో వేంకటేశాయ నామంతో శంఖుచక్రం తిరునామం ఉండాలి. అయితే గత ఆరేడుసంవత్సరాలుగా సరఫరాఅయిన పట్టుశాలువాలు నకిలీవని, పాలిస్టర్‌గా ఇటీవల విజిలెన్స్ అధికారులు గుర్తించారు. దీనిధర 400 రూపాయలు విలువ చేస్తే టెండర్‌దారుడు మూడురెట్లు అధికంగా ధర కోట్‌చేసి టిటిడికి సరఫరాచేసి మోసానికి పాల్పడినట్లు టిటిడి అధికారులు గుర్తించారు. ఈశాలువాలను బెంగుళూరు, ధర్మవరంలోని సిల్క్‌బోర్డు పరిశోధనశాలలకు పంపించి తనిఖీ చేయించగా పాలిస్టర్‌వేనని నివేదికలు రావడంతో ఇప్పుడు అవినీతిపై ఎసిబితో విచారణ జరిపించేందుకు సిద్ధమయ్యారు. 16వతేదీ జరిగే బోర్డు సమావేశంలో తుది నిర్ణయం వెలువడించే అవకాశం కనిపిస్తోంది.

## వారం - వర్జ్యం

11-12-2025, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం, మార్గశిరమాసం, దక్షిణాయణం
హేమంత ఋతువు, కృష్ణపక్షం
సప్తమి మ.2.02
పూర్వఫల్గుణి రా.3.57,జ్యేష్ఠ కార్తె
వర్జ్యం : ఉ.11.43-1.26
దు.ఉ.10.10-10.55, 2) మ.2.38-3.23
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా వుంటుంది. పెద్ద స్థాయిని కలిగిన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి.

**వృషభం:** ఇచ్చిన ఋణాలను తిరిగి వసూలు అవ్వటం కష్టమవుతుంది. కాంట్రాక్టులు దక్కుతాయి.ఆరోగ్యం జాగ్రత్త.

**మిథునం:** మిత్రులతో చేయు నూతన కార్యక్రమములు ఉత్సాహకరముగా, లాభకరముగా ఉంటాయి. వస్త్ర లాభం.

**కర్కాటకం:** మీరు చెబితేనే గాని అభివృద్ధి పనులు మీ కార్యాలయములోని వారికి తెలియవు. వస్తువులు కొనుగోలు చేస్తారు.

**సింహం:** శత్రువుల మూలకముగా కొంత మానసిక ఆందోళనకు గురిఅవుతారు. వాహనయోగం. మిత్రులను కలుస్తారు.

**కన్య :** స్త్రీలతో విభేదాలు ఏర్పడకుండా ముందుగానే జాగ్రత్తలు తీసుకోండి. మిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది.

**తుల :** అనేక లాభదాయక వ్యవహారములు మీకు అనుకూలముగా మారుటవలన అసూయ పెరుగుతుంది.

**వృశ్చికం:** కొన్ని త్యాగముల కొరకు నిర్బంధములను అతిక్రమించ వలసి వస్తుంది. ప్రమోషన్లకు అవకాశం వుంది.

**ధనుస్సు:** సహోదర, సహోదరీ వర్గములు కొన్ని కారణముల వలన దూరముగా ఉంటారు. గృహనిర్మాణ యత్నాలు ఫలించవు.

**మకరం:** స్వజనుల నుండి సహాయ సహకారాలు అందుకుంటారు. విక్రయ ప్రదర్శనలు కలిసివస్తాయి. ఇంటా బయటా అనుకూలం.

**కుంభం:** విద్యా సారస్వత, రాజకీయ రంగాలలో కొన్ని వివాదాలు రావచ్చు. వ్యాపార ప్రకటనలు ఆకర్షిస్తాయి.

**మీనం :** రహస్యవిరోధులపై విచారణలు, అభియోగాలు సంభవం. ఉమ్మడిగా సాగించే కృషికి ప్రతిఫలం వస్తుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# యునెస్కో వారసత్వ జాబితాలోకి 'దీపావళి'

**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** భారతీయ సంస్కృతికి, సనాతన ధర్మానికి ప్రతీకగా నిలిచే దీపావళి పండుగకు ప్రపంచ స్థాయిలో అరుదైన గౌరవం లభించింది. యునెస్కో తన మానవ సంస్కృతికి చెందిన వారసత్వ జాబితాలో దీపావళిని చేర్చినట్లు బుధవారం ప్రకటించింది. ఈ నిర్ణయం పట్ల ప్రధాని నరేంద్ర మోడీ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో స్పందిస్తూ భారత్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలు ఈ వార్తతో పులకించిపోతున్నారు. దీపావళి మన సంస్కృతి, విలువలతో పెనవేసుకుపోయింది. ఇది మన నాగరికతకు ఆత్మ లాంటిది. ఈ గుర్తింపుతో దీపావళి ప్రాముఖ్యత ప్రపంచవ్యాప్తంగా మరింత పెరుగుతుంది. శ్రీరాముడి ఆదర్శాలు మనందరినీ ఎల్లప్పుడూ నడిపించాలని పేర్కొన్నారు. కేంద్ర సాంస్కృతిక శాఖమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌కూడా స్పందిస్తూ, ఇది భారత్‌కు చారిత్రక దినమని అభివర్ణించారు. ప్రధాని మోడీ హయాంలో భారత సాంస్కృతిక వారసత్వానికి అపూర్వమైన అంతర్జాతీయ గుర్తింపు లభిస్తోందని ఆయన అన్నారు. మొట్టమొదటిసారిగా భారత్ ఆతిథ్యమిస్తున్న యునెస్కో 20వ అంతర్ ప్రభుత్వ కమిటీ సమావేశాలు ఈ నెల 8 నుంచి 13 వరకు ఢిల్లీలోని ఎర్రకోటలో జరుగుతున్నాయి. ఈ సమావేశాల్లోనే దాదాపు 80 దేశాలు సమర్పించిన 67 ప్రతిపాదనలను పరిశీలించి, దీపావళికి ఈ గుర్తింపునిస్తున్నట్లు యునెస్కో ప్రకటించింది. ఇప్పటి వరకు ఈ జాబితాలో కుంభమేళా, దుర్గాపూజ, గుజరాత్ గర్బాయోగా సహా 15 భారతీయ అంశాలు ఉండగా, తాజాగా దీపావళి చేరికతో ఈ సంఖ్య 16కి పెరిగింది.

# అట్టుడికిన లోక్‌సభ

>> తీసుకున్నారని, ఈసీ నియామకాలు,నిర్ణయాలు రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా ఎందుకు కనిపించాయని పారదర్శక సంస్కరణలు చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంటుందా అని ప్రశ్నించారు. దీంతో అమిత్ షా ఎదురుదాడికి దిగారు. సభలో తాను ఏం మాట్లాడాలో అన్నది ఎవరూ నిర్దేశించలేరని అన్నారు. కాగా, ఓటర్ల జాబితా నవీకరణ, అర్హత కలిగిన ఓటర్లను నిర్ధారించడం లక్ష్యంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) జరుగుతున్నదని అమిత్ షా తెలిపారు. ప్రతిపక్షాలు దీనిపై కూడా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయని విమర్శించారు. మీరు గెలిచినప్పుడు ఓటర్ల జాబితాలు ఖచ్చితంగా ఉంటాయి. మీరు కొత్త బట్టలు ధరించి ప్రమాణం చేస్తారు. కానీ బీహార్‌లో లాగా మీరు ఓడిపోయినప్పుడు ఓటర్ల జాబితాలో సమస్య ఉందని అంటారు. ఈ ద్వంద్వ ప్రమాణాలు పని చేయవు అని ఆయన ఎగతాళి చేశారు. మరోవైపు ఓటర్ల జాబితాలపై రాహుల్ గాంధీ నిర్వహించిన మీడియా సమావేశాలు, ఓటు చోరీని హైడ్రోజన్ బాంబుగా పేర్కొనడంపై అమిత్ షా మండిపడ్డారు. ప్రతిపక్ష నాయకుడు ఓటు చోర్రీ గురించి మాట్లాడారు. అయితే కొన్ని కుటుంబాలు తరతరాలుగా ఓటు దొంగలే అంటూ పరోక్షంగా నెహ్రూ, ఇందిరా గాంధీ కుటుంబాలను ఆయన విమర్శించారు. ఎన్నికల సంఘం రాజ్యాంగబద్ధమైన సంస్థ అని కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో పనిచేసే సంస్థ కాదని షా అన్నారు. ఎన్నికలు పారదర్శకంగా నిష్పాక్షికంగా జరపాల్సిన బాధ్యత ఈసీదేనని చెప్పారు. ఎన్నికల సంస్కరణలపై పార్లమెంటులోచర్చించాల్సి ఉండగా విపక్షాలు కేవలం సర్‌పైనే దృష్టిపెట్టాయని ఎద్దేవాచేసారు. గడచిన నాలుగునెలలు సర్‌పై అబద్దాలు వల్లేవేస్తూ ప్రజలను తప్పుదారిపట్టిస్తున్నాయన్నారు.

# రెవెన్యూ డివిజన్ యధాతథం

>> కృతజ్ఞతలు తెలియజేశారు. రామచంద్రపురం నియోజకవర్గ ప్రజలు ఆందోళన చెందవద్దని, యధావిధిగా అక్కడే పరిపాలన కొనసాగుతుందని మంత్రి సుభాష్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అనంతరం రైతాంగం సమస్యలపై మాట్లాడుతూ రైతుల అభీష్టం మేరకు ధాన్యం సేకరణ, కొనుగోలు 50 కిలోమీటర్ల వరకూ అవకాశం కల్పించామని, రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు. రైతులకు మద్దతు ధర కల్పించడంతోపాటు రైస్ మిల్లర్లు అందరికీ అధికార యంత్రాంగం ద్వారా తగు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని అన్నారు. రామచంద్రపురం రెవిన్యూ డివిజన్ విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలను నమ్మవద్దని ఈ సందర్భంగా మంత్రి సుభాష్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ఎపికి చెందిన ముగ్గురికి జాతీయ హస్తకళల అవార్డులు

**విజయవాడ,డిసెంబరు 10,ప్రభాత వార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ముగ్గురికి జాతీయ హస్తకళల అవార్డులు దక్కాయి. మంగళవారం, విజ్ఞాన్ భవన్‌లో నిర్వహించిన ఒక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము 2023, 2024కు గానూ జాతీయ హస్తకళల అవార్డులను ప్రదానం చేశారు. 2023కు గానూ శిల్ప గురు అవార్డును డి.శివమ్మ అందుకున్నారు. ఈమె శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరం మండలం నిమ్మలకుంట గ్రామానికి చెందిన వారు. తోలుపై రామాయణం, మహాభారతం, శ్రీకృష్ణ లీలలను ఆమె అద్భుతంగా చిత్రీకరించారు. అందుకుగాను కేంద్ర ప్రభుత్వం ఆమెను అవార్డుకు ఎంపిక చేసింది. ఏటికొప్పాక బొమ్మల తయారీలో ప్రావీణ్యం ఉన్న గోర్సా సంతోశ్ 2024కు గానూ జాతీయ అవార్డును అందుకున్నారు. సంతోశ్ అనకాపల్లి జిల్లా ఎలమంచిలి మండలం ఏటికొప్పాక గ్రామానికి చెందినవారు. కలంకారి చేతి పెయింటింగ్‌లో విశేష కృషి చేసిన పి.విజయలక్ష్మి 2023కు గానూ జాతీయ హస్తకళ అవార్డును అందుకున్నారు. ఈమె నెల్లూరు జిల్లా వెంకటగిరి మండలం కుప్పం గ్రామానికి చెందినవారు.

## అంధబాలుడు 220కిలో మీటర్ల స్కేటింగ్

న- గిన్నెస్‌బుక్ రికార్డు కోసం పరుగులు

న- 20వేలు నగదు బహుమతి ఇస్తూ సత్కరించిన



**శ్రీకాళహస్తి ప్రభాతవార్త, డిసెంబర్ 10 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి నియోజక వర్గంలోని ఏర్పేడు మండలం కందాడకు చెందిన హర్షవర్ధన్ స్కేటింగ్‌లో ప్రపంచ రికార్డు సాధించటానికి, గిన్నిస్ బుక్‌లో స్థానం సాధించుటకు ప్రయత్నం ప్రారంభించారు. అంధ బాలుడు సుమారు 220 కిలో మీటర్ల దూరం జాతీయ రహదారిపై స్కేటింగ్ చేయటం ను అభినందిస్తూ స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి రూ.20వేలు నగదు బహుమతి అందిస్తూ అభినందించారు.శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం లోని ఓ మారుమూల గ్రామం కందాడ.ఈ గ్రామానికి చెందిన హర్షవర్ధన్ తల్లి దండ్రులు సామాన్య కుటుంబీకులు వారి కుమారుడు హర్షవర్ధన్ అంధబాలుడు.పుట్టుకతోనే అంధత్వం వచ్చింది. పదేళ్ళ హర్షవర్ధన్ స్కేటింగ్‌లో రాణించారు. హర్షవర్ధన్ ఉత్తర ఆంధ్ర-కర్నాటకలోని సంగిలి నుంచి శ్రీకాళహస్తి వరకు సుమారు 220 కిలో మీటర్ల ప్రయాణం లక్ష్యంగా సాగారు. బాలుని వెంట అంబులెన్స్,పోలీసు సిబ్బంది వెంటరాగా ఎలాంటి ఒడుదుదుకులు లేకుండా ఆ చిన్నారి ప్రయాణం సాగింది. మారుమూల గ్రామంలో జన్మించిన అంధబాలుడు పట్టుదల ఉంటే సాధించలేదనిది ఏదీ లేదని తన మనో నేత్ర బలంతో లక్ష్యసాధన సాగించారు.

ఆతని ప్రయాణం శ్రీకాళహస్తికి చేరుకోగా శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి తెలుగుదేశం నాయకులు ఘనస్వాగతం పలకారు. ఓ అంధబాలుని సాహసాన్ని ప్రశం సించారు. అంతేకాక తన నియోజకవర్గంలో ఓ అంధబాలుడు ఇంతటి సాహసం చేయటం తనకు గర్వకారణమని అభినందించారు.చిన్నారి ప్రతిభను యువ విద్యాశాఖమంత్రి నారాలోకేష్ దృష్టికి తీసుకెళ్ళి ఆదుకొనుటకు ప్రయత్నిస్తానని శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి ప్రకటించారు.

## అగ్రిగోల్డ్ బాధితుల సమస్య పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది: హోంమంత్రి అనిత



**విజయవాడ,డిసెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** అగ్రిగోల్డ్ బాధితుల సమస్య పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి అనిత అన్నారు. మంగళవారం సచివాలయంలో హోం మంత్రి అనితను అగ్రిగోల్డ్ బాధితులు కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధితులెవరూ ఆందోళన చెందాల్సి న అవసరం లేదని, అన్ని విధాలా న్యాయం చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. నిరాశపడి ఎలాంటి అఘాయిత్యాలకు పాల్పడొద్దని సూచించారు. నష్టపోయిన ప్రతి ఒక్కరికీ తప్పకుండా న్యాయం చేస్తామని మంత్రి అనిత భరోసానిచ్చారు. అగ్రిగోల్డ్ బాధితులందరికి తాము రక్షణగా ఉంటామన్నారు.,ఈ అంశంపై సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకుని వెళ్ళి తగిన పరిష్కారం చేస్తామన్నారు.

# అధిక వడ్డీలతో ప్రజాధనం దుర్వినియోగం: సీఎం చంద్రబాబు



**అప్పులు రీషెడ్యూల్ అయితే వడ్డీ భారం తగ్గుతుంది**

**యేడాదికి రూ. 7 వేల కోట్లు ఆదా అవుతుంది**

**కేంద్ర నిధులను ఖర్చు పెట్టండి యూసీలు ఇవ్వండి..**

**విజయవాడ డిసెంబర్ 10,ప్రభాతవార్తప్రతినిధి:** గత ప్రభుత్వం అధిక వడ్డీలతో చేసిన రుణాల వల్ల ప్రజాధనం దుర్వినియోగం అవుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గత పాలకుల వల్ల రాష్ట్రానికున్న బ్రాండ్ దెబ్బ తినడంతో ఈ పరిస్థితి వచ్చిందన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకునే రుణాలు, వడ్డీలను రీషెడ్యూల్ చేసేలా చర్యలు తీసుకుంటున్నామని సీఎం ప్రకటించారు. బుధవారం రాష్ట్ర సచివాలయం ఐదో బ్లాకులో మంత్రులు, కార్యదర్శులు, హెచ్ ఓడీల సమావేశంలో వివిధ శాఖల అధికారులు... ఆయా శాఖలకు చెందిన ప్రగతిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ మేరకు సీఎం వివిధ అంశాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."గత పాలకుల నిర్లక్ష్యంతో సగటున 12 శాతం మేర అధిక వడ్డీలకు అప్పులు తెచ్చారు. కొన్ని రుణాలను రీషెడ్యూలింగ్ ద్వారా మొదటి ఏడాదిలోనే రూ.512 కోట్ల మేర ఆదా చేయగలిగాం. ఈ ఏడాది మార్చి నాటికి రూ.1000 కోట్ల మేర ఆదా అవుతుంది. ఇవి కొన్ని కార్పోరేషన్ల వివిధ బ్యాంకుల నుంచి అధిక వడ్డీలకు తెచ్చిన అప్పులను పరిశీలించి... బ్యాంకులతో సంప్రదింపులు జరిపితే... ఈ మేరకు ఆదా అయింది. హెచ్‌ఓడీలు జాగ్రత్తగా వ్యవహరిస్తే ప్రజా ధనం వృధా కాకుండా నిలువరించే అవకాశం ఉంది. మొత్తంగా అప్పులపై రూ.7 వేల కోట్ల మేర ఆదా అవుతుందని అంచనా. గత పాలనలో ఏపీ బ్రాండ్ పోవటం వల్ల అదనంగా వడ్డీలు చెల్లించాల్సి న పరిస్థితి. ఇప్పుడు వాటన్నిటినీ రీషెడ్యూలు చేసి ప్రజాధానాన్ని కాపాడుతున్నాం. ప్రభుత్వ పనితీరు పట్ల ప్రజల్లో సానుకూల దృక్పథం రావడంతోపాటు... వాళ్లకు సంతృప్తి కలిగించేలా ప్రభుత్వ శాఖలు పనిచేయాల్సి ందే. ఈ విషయంలో ఎలాంటి రాజీ లేదు. టెక్నాలజీ ఆడిటింగ్ తో పాటు ఆఫీసర్ల వ్యవహారశైలి మారితే ప్రజలు సంతృప్తి చెందుతారు. ప్రజల నుంచి ఫిర్యాదులు రాకుండా చూసుకోవడమే కాదు... ఫలానా అధికారి, ఫలానా విభాగం బాగా పని చేస్తుందని ప్రజలే చెప్పే స్థాయిలో అధికారులు పని చేయాలి. అంతా కలిసి పని చేస్తే మూడు నెలల్లో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చే అవకాశం ఉంది."అని సీఎం అన్నారు. ప్రజారోగ్యం విషయంలో అధికారులు అలెర్టుగా ఉండాలి. నీటి సరఫరా లోపాల వల్ల వ్యాధుల వచ్చే పరిస్థితి ఉండకూడదు. భవిష్యత్తులో ఇలాంటి వాటికి ఆయా శాఖలకు చెందిన అధికారులనే బాధ్యులుగా చేస్తాం. ప్రజలకు సేవలందించే విషయంలో సమాచారాన్ని క్రోడీకరించి... త్వరితగతిన నిర్ణయాలు తీసుకోవాలి. ఈ విషయంలో అధికారుల్లో పోటీతత్వం పెరగాలి. దీని కోసమే మొత్తం సమాచారాన్ని క్రోడీకరించి డేటా లేక్ వ్యవస్థను తెచ్చాం. అవేర్ ద్వారా 42 అంశాల్లో ప్రజలకు సమాచారం అందించేలా కార్యాచరణ చేశాం. ప్రతీ విభాగం శాటిలైట్ డేటాను వినియోగించుకుని ప్రజలకు మేలు జరిగేలా ఆ సమాచారాన్ని వినియోగించాలి. ప్రస్తుతం 800కు పైగా సేవలు వాట్సప్ ద్వారా అందిస్తున్నాం. మిగతా 383కుపైగా సేవలు కూడా ఈ పరిధిలోకి వస్తే 1200 సేవలు వాట్సప్ గవర్నెన్సు ద్వారా అందించే అవకాశం ఉంటుంది. అధికారులు తప్పు చేసినా... ప్రజాప్రతినిధులు తప్పు చేసినా ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుంది. న్యాయ విభాగంలోనూ సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి పెండెన్సీ కేసుల విషయంలో ప్రణాళికలు చేయండి. ఇ ఫైల్స్ డిస్పోజల్ కూడా వేగంగా జరిగేలా చూడండి. కోర్టు కేసులను త్వరగా క్లియర్ అయ్యేలా చూడాలి."అని సీఎం స్పష్టం చేశారు డిసెంబర్ నెలాఖరులోగా ఖర్చు పెట్టాల్సిన కేంద్ర ప్రాయోజిత పథకాల నిధులను ఇప్పటికీ ఖర్చు పెట్టకుండా వివిధ శాఖలు జాప్యం చేస్తున్నాయి. ఇవి సుమారుగా రూ. 1171 కోట్లు ఉంటాయి. ఈ నిధులను డిసెంబరు 20 లోగా ఖర్చు చేయాలి. వాటికి యుటిలైజేషన్ సర్టిఫికెట్లనూ కేంద్రానికి పంపాలి. ఈ ఏడాది మరిన్ని ప్రాజెక్టుల ద్వారా అదనపు నిధులు వినియోగించుకుంటే రాష్ట్రానికి ప్రయోజనం కలుగుతుంది. కేంద్రం ఇచ్చిన నిధులు మురిగిపోకుండా తక్షణం సద్వినియోగం చేసుకోవాల్సిందే. మంత్రులు ఈ విషయంలో చురుగ్గా వ్యవహరించాలి. ఈ మేరకు వారి వారి కార్యదర్శుల్ని గైడ్ చేయాలి. ఫైనాన్స్ విభాగం, ఏపీ భవన్ రెసిడెంట్ కమిషనర్లు ఈ అంశంలో బాధ్యత తీసుకోవాలి. ప్రభుత్వ శాఖలు చేసిన ఖర్చులపై కూడా విశ్లేషణ చేసి వారిని బాధ్యులను చేస్తాం. కేంద్ర ప్రాయోజిత పథకాలపై అన్ని ప్రభుత్వ శాఖలూ తక్షణం స్పందించి చర్యలు తీసుకోవాలి. 2026 మార్చి నాటికల్లా ప్రతీ విభాగం ఆడిట్ పరిధిలోకి రావాలి. ప్రభుత్వ శాఖలు చేసిన వ్యయాన్ని కాగ్ కు పూర్తిస్థాయిలో వివరించండి. అప్పుడే పారదర్శకంగా నివేదిక ఉంటుంది. తద్వారా క్రెడిబిలిటీ వస్తుంది. రోజుల తరబడి మంత్రుల వద్ద ఫైళ్లు ఉండేందుకు వీల్లేదు.

# రాష్ట్రవ్యాప్తంగా 11 చోట్ల డ్రగ్స్ కార్యాలయాలు

**విజయవాడ,డిసెంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** ,డ్రగ్స్ నియంత్రణ వ్యవస్థను బలోపేతం చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఏకకాలంలో 11 కొత్త డ్రగ్స్ కంట్రోల్ కార్యాలయాలను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ నూతన కార్యాలయాలను మంగళగిరి ఏపీఐఐసీ ప్రాంగణం వేదికగా రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వర్చువల్ విధానంలో లాంఛనంగా ప్రారంభించారు. మొత్తం రూ.11 కోట్ల వ్యయంతో ఈ ఆధునిక భవనాలను నిర్మించడం జరిగింది. ఈ ప్రారంభోత్సవంలో మంత్రి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, నాణ్యత లేని,కల్తీ మందుల విక్రయాలపై ఉక్కుపాదం మోపేందుకు ఈ కొత్త కార్యాలయాలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటికే మాదకద్రవ్యాల నియంత్రణ కోసం'ఈగల్' వంటి ప్రత్యేక బలగాలు ఏర్పాటు కాగా,డ్రగ్స్ కంట్రోల్ కార్యాలయాల విస్తరణ ద్వారా ఔషధ రంగంలో పర్యవేక్షణ మరింత పటిష్టమవుతుందని ఆయన పేర్కొన్నారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రసంగాన్ని కొనసాగిస్తూ...ఇప్పటి వరకు అద్దె గదుల్లో డ్రగ్స్ కార్యాలయాలు ఉండేవి. ఆ ఇబ్బందులు తప్పాయన్నారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 4వేల డ్రగ్ శాంపిల్స్ సేకరిస్తున్నామని పేర్కొన్నారు. కొత్త ల్యాబుల ఏర్పాటుతో ఏటా 3వేల శాంపిల్స్ అదనంగా సేకరణ జరుగుతుందన్నారు. లక్ష్యానికి ఇంకా 9వేల శాంపిల్స్ పరీక్షలు చేయవచ్చని తెలియచేశారు. కల్తీ మందులు, కాలం చెల్లిన మందులు,నిరోధానికి ఔషధ ప్రయోగశాలలు ఉపయోగపడతా యన్నారు. కల్తీ,నాణ్యతలేని మందులు చలామణిలో ఉండరాదనేది ప్రభుత్వం లక్ష్యంగా పేర్కొన్నారు. సిబ్బంది కొరత ఉందని,రెగ్యులర్ పోస్టులను ఏపీపీఎస్సీ ద్వారా కాకుండా వేగంగా భర్తీ చేయడానికి మెడికల్ సర్వీసు రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా నియామకాలు పూర్తి చేస్తామని ప్రకటించారు.కేంద్రప్రభుత్వం 20 వేల జన ఔషధ దుకాణాలు ఏర్పాటు చేయడం వల్ల పేదలకు మేలు జరుగుతుందన్నారు. కాలం చెల్లిన మందులు,నిషేధిత మందులు మార్కెట్ లోకి వస్తున్నాయన్నారు. వీటిపై నిఘా పెట్టాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. 152 మందుల దుకాణాలను ఇటీవల తనిఖీలు చేస్తే 148 దుకాణాలకు సరైన అనుమతులు లేవని వెల్లడించారు. భవిష్యత్తులో అలాంటి తప్పులు పునరావృతం కాకుండా చూడాలన్నారు. అధికారులు, ఉద్యోగులు అవినీతి,అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించే ప్రసక్తి లేదని హెచ్చరించారు. ప్రజల ఆరోగ్య సంరక్షణ ప్రభుత్వం ప్రాథమిక భాధ్యత అని స్పష్టం చేశారు. ప్రతి మండలానికి ఒక జన ఔషధ కేంద్రాన్ని ఏర్పాటు చేసే యోచనలో ఉన్నామని ప్రకటించారు.ఈ 11 నూతన కార్యాలయాలు అందుబాటులోకి రావడంతో డ్రగ్ స కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ తన పరిధిని విస్తరించుకోవడానికి ఆస్కారం ఏర్పడింది. తనిఖీలను వేగవంతం చేయడం,ఔషధ లైసెన్సుల జారీ,రెను య్వల్ ప్రక్రియలు మరింత పారదర్శకంగా,వికేంద్రీకృతం చేయడానికి అవకాశం లభించనున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో నాణ్యతా ప్రమాణాలు పాటించని ఫార్మసీలు, ఔషధ తయారీ యూనిట్లపై కఠిన చర్యలు తీసుకోవడానికి ఈ కార్యాలయాలు స్థానిక స్థాయిలో కీలక కేంద్రాలుగా పని చేస్తాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా కల్తీ ఔషధాల బెడదను నివారించడంలో లైసెన్స్ లేని మందుల అమ్మకాలను అరికట్టడంలో ఇవి క్రియాశీలక పాత్ర పోషిస్తాయి. ఈ కార్యాలయాల ద్వారా మందుల నాణ్యత పరీక్షల కోసం నమూనాలు సేకరించడం, వాటి విశ్లేషణలు వేగవంతం చేయడం వంటి పనులు మరింత సమంర్థవంతంగా నిర్వహించడానికి అవకాశం ఏర్పడుతుంది.



## గోదావరి డెల్టా ముంపు సమస్యను పరిష్కరిస్తాం :మంత్రి నిమ్మల

**విజయవాడ,డిసెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** గోదావరి డెల్టా ముంపు సమస్యను పరిష్కరించడంతోపాటు ఇరిగేషన్ సమస్యలను పరిష్కరించేలా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. గోదావరి డెల్టాలో ముంపు నివారణకు అవసరమైన లైడార్ సర్వేకు రూ.13.4 కోట్లు కేటాయించామని పేర్కొన్నారు. అమరావతి సచివాలయంలో గోదావరి డెల్టా ఆధునీకరణ పనులపై అధికారులతో సమీక్షించారు. డిసెంబర్ నెలకు గోదావరి జిల్లాల్లో ముంపు సమస్యపై లాకులు, గేట్లు మరమ్మతులకు సమగ్ర డిపిఆర్ తయారు చేయాలని ఏజెన్సీని ఆదేశించారు. వైసిపి ప్రభుత్వ హయాంలో డెల్టా ప్రాంతానికి తీరని అన్యాయం జరిగిందన్నారు. ఆధునీకరణ పనులు నిలిపేయడంతో సమస్య మరింత జఠిలమైందన్నారు. పూడికతీత చేయకపోవడంతో పొలాలన్నీ ముంపునకు గురై ధాన్యాగారంగా ఉండాల్సిన గోదావరి మొదటి పంట వేసుకోలేని పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు. దీనిపై లైడార్ సర్వే నిర్వహించి సమగ్ర అభివృద్ధి చేస్తామని చెప్పారు. అలాగే ధవళేశ్వరం గేట్లు ఏర్పాటు చేయడానికి ముఖ్యమంత్రి రూ.150 కోట్లు మంజూరు చేశారని అన్నారు. ఈ సమావేశంలో జలవనరులశాఖ సలహాదారు వెంకటేశ్వరరావు, ఇఎన్‌సిలు నరసింహామూర్తి పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగం అన్ని మతాలకూ ఒకేలా వర్తిస్తుంది : డిసిఎం పవన్

**విజయవాడ.డిసెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** భారత రాజ్యాంగం అన్ని మతాలకూ ఒకేలా వర్తిస్తుందని, ధర్మం , రాజ్యాంగం ఒకే దిశలో మార్గదర్శకాలుగా పనిచేస్తాయని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఇస్లాం, క్రైస్తవ మతాలకు ఒకలా, హిందూ మతానికి మరోలా నిబంధనలు ఉండకూడదని ఆయన స్పష్టం చేశారు. అమరావతిలో ఆయన మీడియాతో మాట్లాడారు. మెజారిటీ పేరిట హిందువులు వివక్షకు గురవుతున్నారని అన్నారు. హిందువులు మెజారిటీ అనేది ఒక భ్రమ. కులం, మతం, భాష, ప్రాంతాల వారీగా వారు విడిపోయి ఉన్నారు అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. సనాతన ధర్మ రక్షణ దేశంలోని ప్రతి హిందువుని బాధ్యత అని ఆయన పిలుపునిచ్చారు. తమిళనాడులోని తిరుప్పరంకుండ్రం మురుగన్ ఆలయంలో దీపావళి దీపోత్సవ కార్యక్రమానికి మద్రాస్ హైకోర్టులో విజయం సాధించినా, పోలీసులు అనుమతి ఇవ్వకపోవడాన్ని ఆయన ప్రశ్నించారు. హిందువులు తమ విశ్వాసాలు, ఆచారాలు పాటించడానికి కోర్టులు వెళ్లాల్సి పడటం దుర్భరం అన్నారు. సనాతన ధర్మ రక్ష బోర్డు ఏర్పాటును ఆయన ప్రతిపాదించారు. భక్తులు తమ ఆలయాలు, మతపరమైన కార్యక్రమాలను స్వయంగా నిర్వహించుకునేలా ఈ బోర్డు ఏర్పడాలి. కోర్టు విజయాలతో సరిపోదు, ఆచారాలు కాపాడాలి అని తెలిపారు.

## గుడివాడ రాజకీయాల్లో మాజీ మంత్రి కొడాలి నాని క్రియాశీలకం

**విజయవాడ,డిసెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** గుడివాడ రాజకీయాల్లో మాజీ మంత్రి కొడాలి నాని క్రియాశీలకమయ్యారు,. మెడికల్ కళాశాల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైసీపీ కోటి సంతకాల ప్రజా ఉద్యమంలో ఆయన పాల్గొన్నారు. సార్వత్రిక ఎన్నికల తర్వాత పార్టీ కార్యక్రమంలో తొలిసారి పాల్గొన్నారు కొడాలి. ఎన్నికల్లో ఓటమి, అనారోగ్య సమస్యలతో దాదాపు 18 నెలలుగా ప్రత్యక్ష రాజకీయాలకు మాజీ మంత్రి దూరంగా ఉన్న విషయం తెలిసిందే. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకిస్తూ వైసీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న కొడాలి నాని.. గవర్నర్‌కు అందించే వినతిపత్రంలో సంతకం చేశారు. ఆపై వినతి పత్రాలను జిల్లా కమిటీకి అందించే పార్టీ శ్రేణుల ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమానికి విచ్చేసిన పార్టీ శ్రేణులతో కొడాలి నాని ఉత్సాహంగా మాట్లాడారు. రాష్ట్రంలోని పేద విద్యార్థులకు వైద్య విద్య అందాలనే మంచి సంకల్పంతో మాజీ సీఎం జగన్‌మోన్ రెడ్డి రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలో ఏర్పాటుకు పునుకున్నారని కొడాలి నాని అన్నారు. వైసీపీ పాలనలో ఐదు కళాశాలలు పూర్తి చేయగా... మరో ఐదు కళాశాలల నిర్మాణం తుది దశకు చేరుకున్నాయని తెలిపారు. పేద ప్రజలు, విద్యార్థులకు ఉపయోగపడే ప్రభుత్వ మెడికల్ కళాశాలలు, హాస్పిటల్స్ ప్రైవేటీకరణ దుర్మార్గపు చర్య అని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వ కుట్రను అడ్డుకునేందుకు మాజీ సీఎం జగన్ ప్రజలతో కలిసి పోరాటాన్ని మొదలుపెట్టారన్నారు. తాము తలపెట్టిన ఉద్యమానికి ప్రజల నుంచి చక్కటి స్పందన వచ్చిందని చెప్పారు. ప్రజల విజ్ఞప్తులను దృష్టిలో ఉంచుకొని సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాభిష్టానికి అనుకూలంగా వ్యవహరించాలని కేంద్రాన్ని కోరనున్నట్లు తెలిపారు. ఉద్యమంలో తాము సేకరించిన వినతి పత్రాలను వైసీపీ అధినేత జగన్ నాయకత్వంలో గవర్నర్‌కు అందజేయనున్నట్లు మాజీ మంత్రి కొడాలి నాని పేర్కొన్నారు.

## రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ప్రతినిధి శ్రీకాంత్ అరెస్ట్

**విజయవాడ,డిసెంబరు 10 ప్రభాతవార్తప్రతినిధి:** మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణల నేపథ్యంలో విజయవాడ పటమట పోలీసులు ఏపీ కబడ్డీ అసోసియేషన్ ప్రతినిధి వై.శ్రీకాంత్‌ను అరెస్ట్ చేశారు. శ్రీకాంత్‌పై చర్యలు తీసుకోవాలని కబడ్డీ సంఘం మాజీ కార్యదర్శి కోడాలి పిచ్చేశ్వరరావు(కెపి) చేసిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఈ చర్యను తీసుకున్నారు. కబడ్డీలో రాణించాలనితమ ఆశలపై వై.శ్రీకాంత్ నీళ్ళు చల్లారని జిల్లాకు చెందిన కబడ్డీ క్రీడాకారులు ఇటీవల ఆరోపించారు. గత మూడేళ్ళుగా ఎంత మంది అధికారులకు ఫిర్యాదు చేసినా తమకు న్యాయం జరగలేదని అన్నారు. శ్రీకాంత్‌కు మున్సిపల్ కమీషనర్,శాప్ ఉన్నతాధికారులు,నగర పోలీసు అధికారులు,ఓ ఎంఎల్‌సి అండదండలు ఉన్నట్లు వారు ఇటీవల ఆరోపించారు. ఈ మేరకు గత నెల వారు ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం వద్ద నిరసనకు దిగారు. కృష్ణాజిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి పనిచేసిన శ్రీకాంత్ అవినీతితో పాటు అసోసియేషన్ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారని వారు ఆరోపణలు గుప్పించారు. అతడిని అసోసియేషన్ నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో మాజీ కార్యదర్శి కబడ్డీ సంఘం కేపీ రావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో శ్రీకాంత్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు.

# కూటమి పాలనలో ఎన్నో విజయాలు సాధించాం

### రూ. 1.54 కోట్లతో నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు: మంత్రి కొలుసు పార్థసారధి

**నూజివీడు ముసునూరు ప్రభాత వార్త:** నూజివీడు నియోజకవర్గం ముసునూరు మండలం ముసునూరు గ్రామంలో సి, సి, రోడ్లు, యాదవులు కమ్యూనిటీ, హాల్ , మరియు గుల్లపూడి గ్రామంలో సి, సి, రోడ్లు, శంకుస్థాపన చేసి విస్తృతంగా పర్యటించిన రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి. సుమారు.43.లక్షల తో సి, సి రోడ్ల శంకుస్థాపన మరియు యాదవులు కమ్యూనిటీ హాల్ రూ.20 లక్షల తో శంకుస్థాపన గుళ్లపాడు గ్రామములో జల్జీవన్ మిషన్ రూ.59లక్షల సుమారు, ,రూ.32లక్షల.సి, సి, రోడ్లు గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి శ్రీకారం చుట్టారు. గ్రామంలో అనంతరం ప్రజల తో మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ ఏడాదిన్నర పాలనలోనే ఎన్నో విజయాలు సాధించామని, రానున్న రోజులు అన్ని మంచి రోజులేనని అన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాలు ప్రజలు మనోభావాలు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించటమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు.

రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం లో రోడ్ల అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యతను ఇస్తున్నామని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం రెండు బ్యాలెన్సు గా ముందుకు సాగుతూ దేశంలో ఎక్కడ లేనివిధంగా పెద్దమొత్తంలో పెన్షన్లు ఇస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్నా క్యాంటీన్లను పునరుద్ధరించి కేవలం రూ 15 లకే మూడు పూటలూ కడుపునిండా భోజనం పెట్టి నిరుపేదలు ఆకలి తీర్చిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. తల్లికి వందనం అమలు చేసి, కుటుంబంలో ఎంతమంది ఉంటే అంతమందికి రూ 15వేల రూపాయలు



చొప్పున అందిస్తున్నామని అన్నారు. డిఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయుల పోస్టులను నియమించామని అన్నారు. అన్నదాత సుఖీభవ రూ.20 వేలు,రైతన్నా మీకోసం ద్వారా రైతులకు వ్యవసాయ సాగులో మెలుకవలు తెలియజేయడం. పింఛన్లు రూ.4 వేలు పెంపు. మహిళలకు ఉచిత బసు.వికలాంగులకు రూ .6 వేలు, బెడ్ రెస్ట్ పేసెంట్లకు రూ.15వేలు, డయాలసిస్ పేసెంట్లకు రూ.10 వేలు అందిస్తున్న కూటమి ప్రభుత్వం అన్నారు. బహుళ జాతి సంస్థల రాకతో రూ.16 లక్షల కోట్ల పెట్టుబడి తద్వారా సుమారు. నిరుద్యోగ యువతకు సుమారు.7 లక్షల ఉద్యోగ కల్పన దేశంలోనే నెంబర్ 1 నిలిసిన కూటమి ప్రభుత్వం అన్నారు.3లక్షల ఇళ్ల నిర్మాణం. ఉచిత దీపం పథకం.

### స్క్రబ్ టైఫస్‌పై ఆందోళన వద్దు : రాష్ట్ర ఆరోగ్యశాఖ

**విజయవాడ,డిసెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో రోజురోజుకూ స్క్రబ్ కేసులు,వాటి వల్ల సంభవిస్తున్న మరణాల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. ఈ ఏడాదిలో ఇప్పటి వరకూ 1566 స్క్రబ్ టైఫస్ కేసులు నమోదైనట్లు రాష్ట్ర ఆరోగ్యశాఖ తెలిపింది. ప్రతి సంవత్సరం శీతాకాంలో ఈ బాక్టీరియా వసుందని,ఇది వెంటనే ప్రాణాంతకం కాదని, స్కబ్ టైఫస్ గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొంది. దీనిపై అంతర్జాతీయ నిపుణులతో చర్చించామని, బాక్టీరియా వల్లే మరణాలు సంభవిస్తున్నాయనేందుకు ప్రూఫ్ లేదని తెలిపింది. ఈ మరణాలకు అనేక కారణాలున్నాయని తెలిపింది. ఎవరైనా రే జ్వరం వస్తే వెంటనే డాక్టర్ వద్దకు వెళ్ళాలని,పేడ పురుగు వల్ల ఈ వైరస్ వస్తున్నందువల్ల.గ్రామాల్లో ప్రజలు .జాగ్రత్తగా ఉండాలని సూచించింది. డాక్టర్‌లు సూచించిన యాంటీ బయాటిక్స్ వాడాలని తెలిపింది. కాగా...గుంటూరు జీజీహెచ్‌లో స్క్రబ్ టైపస్ లక్షణాలతో నలుగురు చనిపోయినట్లు ఆస్పత్రి సూపరిండెంటెంట్ తెలిపారు.

## పార్టీకి తెలియకుండా ప్రకటనలు ఇవ్వకండి : జనసేన

**విజయవాడ,డిసెంబరు 19,ప్రభాతవార్తప్రతినిధి:** పార్టీ నాయకులకు జనసేన పార్టీ కీలక అలర్ట్ జారీ చేసింది. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి సంచలన ప్రకటన విడుదల చేసింది. జనసేన పార్టీ నాయకులకు విజ్ఞప్తి అంటూ పలు సూచనలు పాటించాలని తెలిపింది. వివిధ రాజకీయ,సామాజిక అంశాలపై పార్టీ నాయకుడు హోదాలో స్పందించే సమయంలో ఖచ్చితంగా కింది సూచనలు పాటించాలని పిలుపునిచ్చింది.. మెడలో తప్పనిసరిగా పార్టీ కండువా ఉండాలి.కార్యాలయం లేదా ఇంటి నుంచి వీడియో రికార్డు చేసేటప్పుడు వెనుక భాగంలో పార్టీ లోగో,పార్టీ ఎన్నికల గుర్తు,అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఫొటోతో కూడిన ప్లెక్సీ ఉండాలి,..మాట్లాడే భాష అదుపులో ఉండాలి. ఎటువంటి అసభ్య పదజాలం,బాడీ షేమింగ్ లేకుండా సద్విమర్శ చేస్తూ,పార్టీ గౌరవానికి భంగం కల్గకుండా మాట్లాడాలి.ఈ సూచనలు పాటించని ఎడల మీ వ్యాఖ్యలకు పార్టీ భాధ్యత తీసుకోదు అనే విషయాన్ని గమనించగలరు.

ఈ ప్రపంచం మార్పును ద్వేషిస్తుంది. కాని మార్పు మాత్రమే అభివృద్ధిని కనపరచగల ఏకైక సాధనం.

-ఛార్లెస్ కాథరింగ్

# కొత్త దార్శనిక మార్గం

చిన్న అడుగులే భారీ లక్ష్యాల సాధనకు తోడ్పాటునందిస్తాయని ప్రముఖ ఆర్థికవేత్త, నోబెల్ అవార్డు గ్రహీత అభిజీత్ బెనర్జీ చెప్పిన భాష్యాలు నూటికి నూరు పాళ్లూ నిజం. గమ్యం లేకుండా గమనం ఉండదు.అందుకే తెలంగాణ ప్రభుత్వం 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌ను నిర్వహించింది. ఎందరో పారిశ్రామికవేత్తలు, ఆర్థికవేత్తలు వచ్చి దీవించి వెళ్లారు.భాగస్వాములవ్వాలని ఆశించారు. నోబెల్ గ్రహీతలు సైతం వారికున్న విశేషానుభవం, విశ్లేషణా సామర్థ్యంతో తెలంగాణ సదస్సు ముందుంచిన భవిష్యత్ ప్రణాళికలను, ఆర్థిక ప్రగతి పనరతాలను క్రోడీకరించారు. తెలంగాణ వెలిగిపోవడం ఖాయమనే నమ్మకాన్ని వెలిబుచ్చి వెళ్లారు. ఇకపై తెలంగాణ ప్రభుత్వం వేసే ప్రతి అడుగూ, చేసే ఆలోచనల 'రేపటి తెలంగాణ' కోసమేనని తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు స్పష్టం చేయడాన్ని బట్టి తెలంగాణ నేటి గమనం- రేపటి గమ్యస్థానంపై స్పష్టమైన అవగాహనలోనే ప్రణాళికలు ఏర్పాటు చేసినట్లు ద్యోతకమవుతోంది. బుడిబుడి అడుగులు లేకుండానే అమాంతం అభివృద్ధిని 'ఫ్యూచర్ సిటీ' వైపు నుంచే కేంద్రీకృతం చేయాలన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆలోచనను ఎంతో మంది ప్రశంసించారు. తెలంగాణ అభివృద్ధిని, పారిశ్రామిక ప్రగతిని కాంక్షిస్తూ బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్ శుభాకాంక్షలు అందచేసారు. సమ్మిట్‌లో ఆర్థిక, సమ్మిళిత, సుస్థిరవృద్ధి దిశగా ముందడుగు వేసి, భావితరాల కోసం తెలంగాణ రైజింగ్ -2047 విజన్ డాక్యుమెంట్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఆ తర్వాత సమ్మిట్‌కు హాజరైన ఆహూతులు, పారిశ్రామికవేత్తలు, సెలబ్రిటీలు దార్శనిక పత్రంలోని అంశాలపై చర్చించారు. 'తెలంగాణ మీన్స్ బిజినెస్' నినాదంతో విడుదల చేసిన పత్రంలో వాంఛించినట్లే తెలంగాణలో 5.75 లక్షల కోట్లు భారీ పెట్టుబడులు పెట్టేందుకు ఎందరో పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చారు.ఆశించిన మేరకు పరిశ్రమల స్థాపన జరిగితే లక్షలాది మందికి ఉద్యోగాలు వస్తాయి. ఇదొక తెలంగాణ ప్రాంత ఆశయాల వేదికగా పలువురు పేర్కొన్నారు.పదేళ్లలో ఒక ట్రిలియన్, 22 ఏళ్ల తర్వాత స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లయిన నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యంతో నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్‌లో ప్రముఖుల ప్రసంగాలు హైదరాబాద్‌ను శీఘ్రగతిన మరోస్థాయికి తీసుకెళ్లే విధంగా ఉన్నాయి. ఢిల్లీలో కాలుష్యం, బెంగళూరులో ట్రాఫిక్ సమస్యలతో అక్కడి పరిశ్రమలు తరలిపోతున్నాయన్న అభిప్రాయాన్ని వెలిబుచ్చిన మాజీ చీఫ్ ఎకనామిక్ అడ్వైజర్ ప్రొ.అరవింద్ సుబ్రహ్మణ్యం వాటన్నిటికీ హైదరాబాద్‌లో మంచి అవకాశాలున్నాయని తెలిపారు. ఆకాంక్షలు ఏ స్థాయిలో ఉన్నా ఆచరణలో సమర్థవంతంగా కదిలితే లక్ష్య సాధన తేలికేనని పలువురు అభిప్రాయపడ్డారు. సదస్సు తొలిరోజు 2 లక్షల 43 వేల కోట్ల మేరకు, రెండో రోజున మరింత ఆశాజనకంగా 3 లక్షల 32వేలకోట్ల పెట్టుబడులు సాధించడంలో ప్రభుత్వ ప్రణాళిక విజయవంతమైనట్లే. పెట్టుకున్న లక్ష్యాలు ఆచరణలో కష్టతరమైనప్పటికీ అసాధ్యమేమీ కాదంటూనే తెలంగాణ అన్‌స్టాపబులే కాదు అన్‌బీటబుల్ కూడా అని ఆర్బీఐ మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు తెలంగాణ అభివృద్ధిని కాంక్షించారు. రాష్ట్రంలో రూ.70వేల కోట్లతో 150 ఎకరాల్లో 1గిగావాట్ సామర్థ్యంతో డేటా పార్క్‌ను ఏర్పాటు చేయడానికి ఇన్‌ఫ్రాకీ పార్క్‌తో ఒప్పందం కుదిరింది. జెసికె ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్ రూ.9వేల కోట్ల పెట్టుబడులకు, పర్యాటన రంగంలో రూ. 7,045 కోట్లు పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలు కుదిరాయి. ఎసిపి గ్రూపు మొత్తం రూ. 6750తో 1 గిగావాట్ డేటా సెంటర్‌కు పెట్టుబడులకు సంసిద్ధత వ్యక్తం చేయగా, బయోలాజికల్-ఇ సంస్థ పరిశోధన అభివృద్ధి తయారీ విభాగాల్లో రూ. 3,500 కోట్ల పెట్టుబడులు పెట్టాలని ప్రణాళిక వేసుకుంది. రూ.1100 కోట్లతో ప్రపంచంలోనే తొలి ప్లగ్‌ఇన్ హైబ్రిడ్ మోటార్ బైక్ కేంద్రేర్పాటు చేయనుంది. ఏమయితేనే హైదరాబాద్‌తో ఫ్యూచర్ సిటీ వినూత్నంగా రూపుదిద్దుకోనుంది. ఈ ప్రతిపాదనలన్నీ దిగ్గజ పారిశ్రామికవేత్తల నుంచే రావడం ఒక శుభసూచికం. అన్ని వర్గాలకు అభివృద్ధి ఫలాలు దక్కాలనే ఆశయంతో రూపొందించిన దార్శనిక పత్రంలో ప్రజల ఆకాంక్షలన్నీ పొందుపరిచారు. తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్‌ను ఐఎస్‌బి, నీతి ఆయోగ్ సహకారంతో మేధావులచే రూపొందించడంతో విశిష్టత పొందింది. మౌలిక సదుపాయాల కల్పన, డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, సోషల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వంటి వైవిధ్యమైన అంశాలను క్రోడీకరించారు. పైగా చైనాలోని గ్వాంగ్ డాంగ్ ప్రావిన్స్ అభివృద్ధిలో చోటుచేసుకున్న అంశాలను కూడా చర్చించారు. అదే మోడల్‌లో ముందుకెళ్లాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. ఇప్పటికే హైదరాబాద్ నగరం ఐటి, బయోసైన్సెస్,వంటి రంగాల్లో అప్రతిహాత అభివృద్ధి సాధించింది. ఈ తరుణంలో వాటి అనుబంధరంగాలకు కూడా ప్రోత్సహించాల్సిన ఆవశ్యకత ఉందని గుర్తించింది. ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థికవ్యవస్థ రూపకల్పన దిశగా'వికసిత్ భారత్' లక్ష్య సాధనతో ప్రధాని నరేంద్రమోడీ ముందుకు వెళ్తుండగా అందులో పదోవంతు హైదరాబాద్ అభివృద్ధికి దోహదపడే దార్శనిక పత్రాన్ని ప్రతిపాదించడం తెలంగాణ పాలకుల విజన్‌ను తెలియచేస్తోంది. తెలంగాణ ఆత్మవిశ్వాసాన్ని ఈ సమ్మిట్ ప్రతిబింబింప చేసింది.

ఉపన్యాసకుడైనా, రచయిత అయినా తనభావాల్ని సంక్షిప్తీకరించడం నేర్చుకోగలిగేంత వరకూ విజయం సాధించలేడు.



ఎమర్సన్

జీవించడం వల్ల గొప్పగా ఏదీ గణనలోకి రాదు. కాని మన అల్పకాలపు జీవితంలో మనం ఏం చేశాం అన్నదే గణనలోకి వస్తుంది.



నెహ్రూ

## ప్రజావాక్కు



### ప్రకృతి విపత్తులు

భూవాతావరణంలో వస్తున్నవేగవంతమైన మార్పుల కారణంగా ప్రకృతి విపత్తులు ఇప్పుడు అరుదైన ఘటనలు కాక, తరచూపునరావృతమయ్యే సాధారణ పరిణామాల్లా మారుతున్నాయి. అతి భారీ వర్షాలు, తుఫాన్లు, వరదలు వంటివి భవిష్యత్తుకు హెచ్చరికలుగా నిలుస్తున్నాయి. ఈ ఏడాది దక్షిణాసియాలో (థాయిలాండ్, ఇండోనేషియా, శ్రీలంక) అసాధారణ వర్షాలు,తుఫాన్ల కారణంగా వెయ్యికి పైగా ప్రాణ నష్టం, వేలాది కుటుంబాలకు నిలువ నీడ లేకుండా పోయింది. ఈ విపత్తులు ప్రకృతి ఉగ్రరూపం కాదని,మనం ప్రకృతితో వ్యవహరిస్తున్న తీరుకు ప్రతిఫలమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. భారతదేశంలో ప్రాణ నష్టం కొంతవరకు అదుపులోఉన్నా,వేలాది హెక్టార్ల పంట నష్టం దేశ ఆహార భద్రతపై ప్రభావం చూపుతోంది.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### పరీక్షల షెడ్యూల్

తెలంగాణ ప్రభుత్వం తాజాగా ప్రకటించిన 10వ తరగతి (ఎస్ఎస్‌సి) పరీక్షల షెడ్యూల్ విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది.మార్చి 14నుండి ఏప్రిల్ 16వరకు జరిగే ఈ పరీక్షలకు ప్రతీ పరీక్షమధ్య మూడు రోజుల విరామం ఇవ్వడం ప్రభుత్వం తీసుకున్న అత్యంత శ్లాఘనీయమైన నిర్ణయం. సాధారణంగా 10వ తరగతి పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసే కీలక దశ. ఈ నేపథ్యంలో ఒకదాని తరువాత ఒకటి పరీక్షలు ఉండడం వల్ల విద్యార్థులు తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురవుతారు. ఈసారి ప్రభుత్వం ఇచ్చిన విరామం వల్ల పాఠ్యాంశాలను సమగ్రంగా పునశ్చరణ చేసుకునే అవకాశమూ, ప్రశాంతంగా పరీక్షలకు హాజరయ్యే అవకాశం కూడాలభిస్తుంది.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

### హక్కులను హరించవద్దు

నాలుగు కార్మిక కోడులను కార్మికసంఘాలు వ్యతిరేకించినను నోటిఫై చేయడం వలన అవి 21 నవంబర్ 2025 నుండి అమల్లోకి వచ్చాయి.ఈ కోడ్ వలన ఫిక్సెడ్ టర్మ్ ఎంప్లాయిమెంట్ ప్రోత్సహిస్తుంది. రెగ్యులర్ ఉద్యోగుల మాదిరిగానే వారికి కూడా ప్రయోజనాలు లభిస్తాయని ఇది పేర్కొంటున్నప్పటికీ, కార్మికులకు ఉద్యోగ భద్రత లేదనే సత్యాన్ని ఇది దాచిపెడుతుంది.

- ఆళవందార్ వేణు మాధవ్, హైదరాబాద్

### వందేమాతరంపై చర్చ గరంగరం

వందేమాతరం గీతం బంకించంద్ర చటోపాధ్యాయ రచించి 150 ఏళ్లు గడిచిన సందర్భంగా పార్లమెంట్‌లో సుదీర్ఘ చర్చ జరిగింది. ఆంగ్లేయుల పాలనకి వ్యతిరేకంగా దేశాన్ని ఏకంచేసి నడిపించిన ఆ గీతం,స్వాతంత్ర్య పోరాటానికిముందు, తర్వాత దేశభక్తిని ప్రోది చేస్తూ ప్రజల్ని ఉర్రూతలూపుతున్న ఆ గీతం పార్లమెంట్‌లో అన్నిపక్షాల్ని ఏకంచేయడంలో మాత్రం విఫలమైంది.యథావిధిగా రాజకీయలబ్ధికోణాలు చర్చలో చోటు చేసుకున్నాయి.ఆ గీతంపైవివాదాలు పాతవేఅయినా, నేడు వివాదాలను పక్కనపెట్టి, స్ఫూర్తిని నింపుకోవాల్సింది. రానున్న కాలంలో భారతీయత గొప్పదనాన్ని ఎలా కాపాడుతూ ముందుకు పోగలమో చర్చించాల్సింది. ఆ దిశగాచర్చ నడిపించడం కన్నా, తమ తమ వాదనల్ని ముందుకు నడిపించడానికే ఇరువర్గాల ప్రయత్నాలు జరిగాయి. 150 ఏళ్ల పాటు జాతిని మేల్కొలిపిన వందేమాతరం గీతంపై చర్చ జరగాల్సిన తీరు ఇది మాత్రం కాదు. జాతీయ గేయం సౌందర్యం, స్ఫూర్తి కాపాడుకొనే అవసరం ఇప్పుడు అందరిపై ఉంది.

- డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

### మంచివారిని చెడ్డవారిగా చూపొద్దు

వంద సంవత్సరాల క్రితం బంకిమ్ చంద్ర చటర్జీ కలం నుండి ఆవిర్భవించిన వందేమాతరం గీతంభారత స్వాతంత్ర్య ఉద్యమంలో ఉద్వేగంతో ఆనాటి రథసారథులు ఆలాపించి నడిపించి అనేక ప్రాణత్యాగాలు చేసిఎట్టకేలకు బ్రిటిష్‌వారి సంకెళ్ల నుంచి విముక్తి పొందడం జరిగింది. భారత ప్రథమ ప్రధాని ఆనాటి కాంగ్రెసు అధ్యక్షుడైన జవహర్ లాల్ నెహ్రూ కొన్ని అనివార్య కారణాల వల్ల వందేమాతరం గీతం నుంచి కొన్ని లైన్లు సెక్యులరిజమ్‌ను దృష్టిలోఉంచుకొని తీసివేయవలసి వచ్చింది. ఆనాటి మంచివారిని ఇప్పుడుచెడ్డవారిగా చూడడం మంచి పద్ధతి కాదు.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### భూకబ్జాలను అరికట్టాలి

రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన ఎస్సీ ఎస్టీ ఇండ్ల స్థలాలలోబీసీ సామాజిక వర్గానికి చెందిన వారు నిబంధనలకు వ్యతిరేకంగా కొనుగోలు అమ్మకాలు చేసి ఇతరుల ఇండ్ల స్థలాలను ఆక్రమించి అడిగితే దాడులు దౌర్జన్యాలు చేస్తూ భూకబ్జాలకు పాల్పడుతున్నారు. ఇండ్ల పట్టాల విస్తీర్ణం. మ్యాపులు రెవిన్యూ అధికారుల వద్ద ఉన్న వాటిని ప్రదర్శించాలి. చాలా కాలనీలలో భూకబ్జాలు ఎక్కువగా అవుతున్నాయి.

- రాపాక రవీందర్, జనగాం

మన వి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్


(e-mail: editpage@vaartha.com)

# ప్రపంచాన్ని వెనక్కి నడిపిస్తున్న ట్రంప్

*సాంకేతికంగా అధునాతన జ్ఞానాన్ని కూడా అందించాలి. కాని డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడైన తర్వాత 'భూతాపం' దుష్పరిణామాలపై అగ్రరాజ్య దేశాధ్యక్షునికి విశ్వాసం లేకపోవడం ప్రపంచాన్ని వెనక్కి నడిపిస్తోంది. ఇప్పటికే పారిశ్రామిక విప్లవ శతాబ్దాల ముందు రోజులకంటే సగటున 0.8డిగ్రీల సెంటీగ్రేడ్ దాటిన గ్లోబల్ వార్మింగ్ కారణంగా ప్రపంచం వరదలు, తుఫాన్‌లు, భూకంపాలు, కరవు కాటకాలు,అగ్ని విపత్తులతో మానవాళి మృత్యు విధ్వంసం చవిచూస్తోంది. 2030 నాటికి పూర్వ అమెరికా అధ్యక్షుడు ఒబామా కాలం నాటి లక్ష్యం ప్రకారం కర్బన కాలుష్య వాయువులను విద్యుత్ ఉత్పాదన రంగంలో 2005లోని తీవ్రతకు ఎగువగా 32శాతం క్షీణింపచేయాలి. ప్రస్తుత ట్రంప్ అధ్యక్షతన, అమెరికా విశ్వవిలయానికి ఉర్రూతలూగే సన్నాహాలు ప్రకటిస్తోంది. 'డ్రిల్ బేబీ డ్రిల్' ట్రంప్ కట్టుకథలు ప్రపంచాన్ని ఎటు నడిపిస్తాయి?*

జయసూర్య

మానవాళి మనుగడకే పెను విపత్కర వైపరీత్యాలతో యావత్ప్రపంచాన్ని మృత్యుపాశావరణంగా విలయం వైపు నడిపిస్తున్న భూతాపాన్ని నియంత్రించే తక్షణ చర్యగా కర్బన ఉద్గారాలను క్షీణింప చేయాలని, ఐక్యరాజ్య సమితి హెచ్చరిస్తోంది. బొగ్గు, చమురు వంటి భూగర్భ నిక్షేపాలను, ఇంధనాలుగా మండించటం వలన కార్బన్ డై ఆక్సైడ్ తదితర ఉద్గారాల వలన భూతాపం పెరిగి, ప్రపంచ మానవాళి విధ్వంసం, మృత్యు సంక్షోభాన్ని ఎదు ర్కొంటోంది. 2016 ప్యారిస్ ఒప్పందం, వాతావరణ ఉష్ణోగ్రతలు పారిశ్రామిక విప్లవం ముందు ఉన్న స్థాయి కన్నా, రెండు డిగ్రీల సెంటీగ్రేడ్‌కు మించకుండా నియంత్రించాలని, రెండు దశాబ్దాల క్రితం నుంచి పర్యావరణ శాస్త్రజ్ఞులు హెచ్చరికకు అను కూలంగా తీర్మానించింది. కాని ప్రస్తుత అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 'అమెరికా ఫస్ట్' అంటూ కొత్త నినాదం తలకెక్కించుకుని 195 దేశాలు ఆమోదించిన ప్యారిస్ ఒప్పందానికి తూట్లు పొడిచాడు. పారిశ్రామిక యుగం ఆవిర్భావం తర్వాత, అగ్ర సంపన్న రాజ్యాలైన అమెరికా, చైనాలు అగ్రస్థాయిలో కర్బన కాలుష్యం సృష్టి స్తూ, పర్యావరణ విధ్వంస కారకులుగా ప్రపంచాన్ని మృత్యు సంక్షోభం వైపు నెట్టేసాయి. డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడు అయిన మరు క్షణంలో అమెరికా ప్యారిస్ ఒప్పందం నుంచి వైదొలగింది. కర్బన్ ఉద్గారాల తగ్గింపు చర్యలు తీవ్ర విఘాతం ఎదుర్కొంటున్నాయి. ట్రంప్ ప్రభుత్వం బొగ్గు, చమురు వంటి శిలాజ ఇంధనాల వినియోగంపై దృష్టి సారించింది. నిస్సిగ్గుగా అగ్గి రాజేసి, భూమిని తాపాన్ని మరింత పెంచి, అగ్నిగుండం చేయాలని అధ్యక్షుడు ట్రంప్ కార్యాచరణ ప్రారంభించాడు. భూతాపం పెరగడం ఉత్తుత్తి భ్రమగా కొట్టిపారేసాడు. గ్లోబల్ వార్మింగ్ ఒక తమాషా అన్నాడు. 'మనకున్నది ఒక్కటే భూమి' అన్న స్పృహ లేకుండా వ్యవహరిస్తున్నాడు. బొగ్గు వంటి శిలాజ ఇంధనాలు మరింతగా కొల్లగొట్టడానికి 'డ్రిల్ బేబీ డ్రిల్' డ్రిలింగ్ గాండ్రింపు మొదలెట్టాడు. ప్యారిస్ ఒప్పం దం అమెరికా ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తోందని, దాన్ని చించిపారేయాలన్నాడు. చైనా ఎటువంటి శిక్ష లేకుండా తప్పించుకొంటుంటే అమెరికా తన పరిశ్రమలను ధ్వంసం చేసుకోలేదని ఆక్రోశం, ఆగ్రహం వెళ్లగక్కాడు. ప్రపంచంలో అతిపెద్ద ముడి చమురు దేశంగా అమెరికా 2023లో రికార్డు సాధించింది. 2022లోనే లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్ అతిపెద్ద ఎగుమతి సాధించిన, అగ్రరాజ్యాంగా గుర్తింపు పొందింది. 2025లో మళ్లీ దేశాధ్యక్షుడైన ట్రంప్ 'డ్రిల్ల్ బేబీ డ్రిల్ల్' నినాద లక్ష్యం ముడిచమురు,గ్యాస్, బొగ్గు మరింతగా త్రవ్వి వెలికితీసే, భూతాపాన్ని పెంచే మానవాళి విలయానికి ప్రోత్సాహం అందిస్తోంది. వాతావరణ సమతుల్యానికి విఘాతం కలిగిస్తున్న కర్బన ఉద్గారాలను నియంత్రించడానికి ఇప్పటికే అభివృద్ధి పథంలో ఉన్న, సంపన్న దేశాలు, వర్ధమాన దేశాలకు యేటా 10వేల కోట్ల



డాలర్ల హరిత నిధి ఏర్పాటు అంశం, పారిశ్రామిక అగ్రదేశాలు కచ్చితమైన భరోసా ఇవ్వకుండా, దశాబ్దంపైగా ముఖం చాటేస్తున్నాయి. ఐక్యరాజ్యసమితి 2050 నాటికి అభివృద్ధి చెందిన ప్రపంచం ఫండింగ్, టెక్నాలజీ, తదితర అంశాలకు యేటా వాతారణ దుష్పరిణామాల నివారణకు 500 బిలియన్ డాలర్లు వినియోగించవలసి ఉంటుందని 2015లో స్పష్టం చేసింది. 2025 నాటికి, పర్యావరణ విధ్వంసానికి తెగబడి బొగ్గు పులుసువాయు ఉద్గారాల అగ్గిరాజేస్తున్న ట్రంప్‌బొగ్గు వంటి శిలాజ ఇంధనాల వినియోగానికి నిస్సిగ్గుగా మళ్లీ తెరలేపాడు. పూర్వాధ్యక్షుడు ఒబామా 2014లో 26-28 శాతంకాలుష్య వాయువుల నియంత్రణకు ఉద్దేశించిన కార్యా చరణ ప్రణాళికకు ట్రంప్ రావడంతోనే మంగళం పాడాడు. భూమి సురక్షితంగా మనుగడ సాగించాలంటే, ప్రమాదకర వాయు ఉద్గారాలను కట్టడి చేయాలని ఐరాస ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ప్రపంచ దేశాల సదస్సులు, శాస్త్రజ్ఞు లు ఎంత మొత్తుకొంటున్నా, ట్రంప్ పారిస్ ఒప్పందాన్ని తోసిపుచ్చడమే కాక, 2040 నాటికి అమెరికా మూడు లక్షల కోట్ల డాలర్ల దేశీయోత్పత్తిని, 65 లక్షల పారిశ్రామిక ఉద్యోగాలను, ప్రతీ కుటుంబం కనీసంగా 7000 డాలర్ల ఆదాయాన్ని కోల్పోవలసి వస్తుందని గత 8 సంవత్సరాలుగా బొగ్గు, ఇతర శిలాజ ఇంధనాలకు రాచబాటపరిచే అడ్డగోలు, వాదన కొనసాగిస్తున్నాడు. పర్యావరణ పరిరక్షణ కోసం అన్ని త్యాగాలు అమెరికానే చేయాలా అంటూ చిందులు తొక్కుతున్నాడు. 2025 నాటికి 27 లక్షల ఉద్యోగాలకు ఎసరుపెట్టే పారిస్ పర్యావరణ ఒప్పందం అమెరికా ప్రయోజనాలను దోచిపెడ్తోందని అసత్య ప్రచారంతో'అమెరికా ఫస్ట్' సంకుచిత నినాదం లేవదీసి మళ్లీ అధ్యక్షుడు కాగలిగాడు. పర్యావరణాన్ని రాజకీయ చదరంగంలో పావుగా మార్చేసిన ట్రంప్ పోకడ, అమెరికాను పెడసరపు అగ్రరాజ్యాంగా శిలాజ ఇంధనాల విచ్చలవిడి వినియోగానికి పాల్పడుతోంది. ఈ సంవత్సరం నవంబరు నెలాఖరులో బ్రెజిల్, బెలెమ్‌లో ముగిసిన కాన్ఫరెన్స్ ఆఫ్‌పార్టీస్, 30వ అంతర్జాతీయ సదస్సు ప్రపంచ దేశాలకు, శిలాజ ఇంధనాలపై ఆధారపడటం న్యాయ, ప్రణాళికా బద్ధంగా నిలుపుదల చేయాలని అడవుల నిర్మూలన అరికట్టాలని పిలుపు మళ్లీ ఇచ్చింది. పారిస్ ఒప్పందంలో ఆర్టికల్ 9 ప్రకారం ఇప్పటికే అభివృద్ధి సాధించిన సంపన్న దేశాలు, అభివృద్ధి చెందుతూ బొగ్గు, చమురు వంటి శిలాజ ఇంధనాలపై ఆధారపడిన దేశాలకు, నిధులు అందించి ఆ వినియోగం క్షీణింప చేయాలి. సాంకేతికంగా అధునాతన జ్ఞానాన్ని కూడా అందించాలి. కాని డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడైన తర్వాత 'భూతాపం' దుష్పరిణామాలపై అగ్రరాజ్య దేశాధ్యక్షునికి విశ్వాసంలేకపోవడం ప్రపంచాన్నివెనక్కి నడిపిస్తోంది.ఇప్పటికే పారిశ్రామిక విప్లవ శతాబ్దాల ముందు రోజులకంటే సగటున 0.8డిగ్రీల సెంటీగ్రేడ్ దాటిన గ్లోబల్ వార్మింగ్ కారణంగా ప్రపంచం వరదలు,తుఫాన్‌లు, భూకంపాలు, కరవు కాటకాలు,అగ్ని విపత్తులతో మానవాళి మృత్యు విధ్వంసం చవి చూస్తోంది. 2030 నాటికి పూర్వ అమెరికా అధ్యక్షుడు ఒబామా కాలం నాటి లక్ష్యం ప్రకారం కర్బన కాలుష్య వాయువులను విద్యుత్ ఉత్పాదన రంగంలో 2005లోని తీవ్రతకు ఎగువగా 32 శాతం క్షీణింపచేయాలి. ప్రస్తుత ట్రంప్ అధ్యక్షతన,అమెరికా విశ్వవిలయానికి ఉర్రూతలూగే సన్నాహాలు ప్రకటిస్తోంది. 'డ్రిల్ బేబీ డ్రిల్' ట్రంప్ కట్టుకథలు ప్రపంచాన్ని ఎటు నడిపిస్తాయి?. ●

# పంచాయతీ ఎన్నికలలో ఆశ్చర్యకర వింతలు!

డా.పోలం సైదులు

పల్లెలలో డిసెంబర్ 11,14,17 న జరుగు పంచాయతీ ఎన్నికల సందర్భంగా ప్రచార హడావిడి జోరందుకున్నది. మొదటి విడుత ప్రాంతాలలో గుర్తులు కేటాయించడంతో ప్రచారం తారాస్థాయికి చేరుకుంది. ఈ ఎన్నికలను గమనిస్తే ఎన్నో ఆశ్చర్యకర వింతలు చోటుచేసుకున్నాయి. మొదటగా ఏకగ్రీవం అనేది అభివృద్ధికి సూచిక. అంటే గ్రామంలోని ప్రజలందరూ పార్టీలకతీతంగా అభివృద్ధిని కాంక్షించే నిస్వార్థపరుడిని ఎన్నుకోవడం ద్వారా డబ్బు వృథాగా ఖర్చుగాకపోగా ప్రభుత్వం సైతం గ్రామాభివృద్ధికై అదనంగా కొంతడబ్బు కేటాయించడం జరుగుతుంది. కానీ ఈ దఫా ఎన్నికలలో బహిరంగంగా చాలా గ్రామాలలో ఏకగ్రీవం పేరుతో కోట్లకు పడగెత్తి వేలంపాట పాడి గుడులకు లేదా వివిధ కార్యాలనిమిత్తం కేటాయించాలని సర్పంచ్‌గా ఎన్నికగావడం ఈ ప్రజాస్వామిక విధానంలో దేనికి నాందియే అర్థంగానీ పరిస్థితి. కోట్లకు కోట్లు ఖర్చుపెట్టి ఇలా ఎన్నికై ఉచితంగా సేవచేయడానికి వారేమన్నా మహాత్ములా? ఒక వేళ నిజంగానే సేవాదృక్పథం కలిగి ఉంటే గ్రామాలలో అభివృద్ధి పనులు చేయడానికి సర్పంచ్ కానవసరంలేదు. ముందుగానే ఒక పౌరుడిగా గ్రామానికి సేవలందించి ప్రజల మన్ననలు పొందితే వారే సర్పంచ్‌గా ఆశీర్వదిస్తారు. కానీ బహిరంగంగా ఇలా వేలంపాట పాడి ఎన్నుకోవడాన్ని ప్రభుత్వం తేలికగా తీసుకోవడం కూడా సరైనదికాదు. రిజర్వేషన్ పుణ్యమా ఎవరెవరికో అనుకోకుండా అవకాశాలు రావడం, ముఖ్యంగా మహిళా రిజర్వేషన్ కారణంగా నాయకులు వారి భార్యలను ఎన్నికల బరిలో నిలబెట్టడం, ఎప్పుడు బయటికి రాని వారుకూడా భర్త చాటుభార్యల ప్రచారంలో పాల్గొని కేవలం సంతకాలకే పరిమితం కావడం గమనించవచ్చు. పంచాయతీ ఎన్నికలలో రాజకీయపార్టీల గుర్తులు లేకపోయినా ఆయా పార్టీలు బలపరిచిన అభ్యర్థులే ఎన్నికల బరిలో నిల్చోవడం జరుగుతుంది. కానీ ఇక్కడ సర్పంచ్ వార్డు సభ్యులుగా పోటీచేసే అభ్యర్థులు అప్పటికప్పుడు అక్కడి సమీకరణాల దృష్ట్యా ఒకే కుటుంబంలోని వ్యక్తులను అన్నదమ్ములను, అన్నచెల్లలను, అక్కచెల్లలను, తల్లికొడుకులను, తల్లికూతురులను, అత్తకోడళ్లను ఇరుపార్టీలు అభ్యర్థులుగా ఎంచుకోవడం పులువురిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది.




సంతోషకరమైన విషయమేమిటంటే గతంతో పోలిస్తేఈసారి ఎన్నికలలో ఉన్నత చదువులు చదివిన యువత, విద్య, వైద్య, సాంకేతికరంగాలలో ఉద్యోగ విధులు నిర్వహిస్తున్న మేధావివర్గం లక్షల జీతాలను వదులుకొని, తమ గ్రామాభివృద్ధిని కాంక్షిస్తూ ఎన్నికల బరిలో నిల్చోవడం శుభపరిణామంగా చెప్పవచ్చు.ఇంకా కొన్నిచోట్ల గొడవలు,హత్యలు, ఆత్మహత్యలు జరగడాన్ని వివిధ మాధ్యమాల ద్వారా చూడవచ్చు. కానీ ఈ పద్ధతి మారాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. ఎన్నికలలో రాజకీయా పార్టీల మేనిఫెస్టో సామాజిక మాధ్యమాల పాత్ర గతంలో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో ఎక్కువగా కనిపించేది. కానీ ప్రస్తుతం పంచాయతీ ఎన్నికలలో వాట్సాప్, ఇన్స్టాగ్రామ్, ఫేస్బుక్, యూట్యూబ్‌లలో హామీలతో కూడిన మేనిఫెస్టో, ప్రచార కార్యక్రమాలు పలువురిని ఒకింత ఆశ్చర్యాలకు గురిచేస్తున్నాయని చెప్పవచ్చు. సాధారణంగా సామాజిక మాధ్యమాలలో వైరలవుతున్న అభ్యర్థుల మేనిఫెస్టోలలో కొన్నింటిని చూస్తే కూతురు పుడితే పదివేలు ఎవరైనా చనిపోతే అంత్యక్రియలకు ఐదువేలు ఇస్తామంటూ కొందరు, అమ్మాయిల పెళ్లిలకు పట్టువస్త్రాలు, తాళిబొట్టు,పదివేల నూటపదహారు రూపాయల నగదు సహాయం చేస్తామంటూ ఇంకొందరు, ఐదు సంవత్సరాలు ఉచితంగా కటింగ్, వైఫై సేవలు కల్పిస్తామని మరికొందరు ఇలా ఎన్నోరకాల హామీలను బాండ్ పేపర్లలో ద్వారా గ్రామ ప్రజలకివ్వడం కవిత్వాలు వ్రాసే కవులుగా మారడం, ఓటరు విలువను తెలియజేసే సందేశాలను పెట్టడం, తమ అభ్యర్థుల ఫోటోలకు పాటలనుపెట్టి తమ నైపుణ్యంతో పెట్టేవీడియోలు వివిధ సామాజిక మాధ్యమాలలో దర్శనమివ్వడం ఒక్కెత్తయితే వివిధ నగరాలకు, పట్టణాలకు వలస వెళ్లిన కుటుంబాలకు రవాణా ఛార్జీలతో పాటు ఓటుకు వెయ్యికిపైగా పలకడం గమనార్హం. ఇదిలా ఉంటే గ్రామాలలో ఓటర్లను ఆకర్షించడానికి పలురకాల ప్రణాళికలు రచిస్తూ అమలు పరచడం. ఎన్నికల వరకు యువత సాయంత్రం అయిందంటే చాలు మద్యంమత్తులో గెలుపోటముల గురించి చర్చలు పెట్టడం గమనించవచ్చు. ఇలా ఎన్నో వింతలు, విశేషాలు తారసపడిన ఈ అతి తక్కువ సమయంలో ఓటుహక్కు అనే బ్రహ్మాస్త్రం ఉపయోగించి నాయకులిచ్చే తాయిలాలను ఆశించకుండా గ్రామాభివృద్ధికి పాటుపడుతూ నిస్వార్థసేవ అందించేవారిని ఎన్నుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. ఇక గ్రామంలో ఎన్నికలవరకు మద్యం ఏరులై పారనుంది. ఎన్నో ప్రోత్సాహక బహుమతులు (చీరలు,మిక్సీలు,కుక్కర్లు,ఫోన్లు, డబ్బు లు) ఆశజూపి, ఓటును లాకెళ్లాలని చూస్తుంటారు. ఒక్క సారి వీటిని ఆశిస్తే మరో ఐదేళ్లు ప్రశ్నించే అవకాశాన్ని కోల్పోయి, అభివృద్ధిని నోచుకోలేని పరిస్థితి నెలకొంటది కావున తస్మాత్ జాగ్రత్త. ●

# పిల్లల జీవన ప్రమాణం పెంపునకు యునిసెఫ్ కృషి



రామ కిష్టయ్య సంగన భట్ల

అభివృద్ధి చెందుతున్న దేశాలలో పిల్లలు, వారి తల్లుల జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి ఈ సంస్థ కృషి చేయడమే లక్ష్యంగా యునిసెఫ్ ఏర్పాటు జరిగింది. ఐక్యరాజ్యసమితి సంబంధితఅంతర్జాతీయ బాలల అత్యవసర నిధి లేదా ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ బాలల అత్యవసర నిధి యునిసెఫ్ 1946 డిసెంబరు 11న సంస్థ ఏర్పాటైంది. ప్రధాన కార్యాలయం న్యూయార్క్ నగరంలో ఉంది. మొదట దీనిని ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ పిల్లల అత్యవసర నిధి (యునిసెఫ్) అని పిలిచారు. ప్రస్తుతం దీని పేరులో 'అంతర్జాతీయ, అత్యవసర' అనే పేర్లను తొలగించి ఐక్యరాజ్య సమితి బాలల నిధి అని వ్యవహరిస్తున్నారు. రెండవ ప్రపంచ యుద్ధానంతరం1946 నుండి 1950 వరకు, 'అత్యవసర అవసరాల విధానం' అంటే పిల్లల ఆహారం, దుస్తులు, ఆరోగ్య అవసరాలను, ముఖ్యంగా ఐరోపాలో యునిసెఫ్ పన్నెండు దేశాలలో ఐదు మిలియన్ల పిల్లలకు వివిధ రకాల దుస్తులను పంపిణీ చేసింది. క్షయవ్యాధికి వ్యతిరేకంగా ఎనిమిది మిలియన్లకు టీకాలు వేసింది. పాల ప్రాసెసింగ్, పంపిణీ సౌకర్యాలను పునర్నిర్మించింది. ఐరోపాలో మిలియన్ల మంది పిల్లలకు రోజువారీ అనుబంధ భోజనాన్ని అందించింది. 1951-1960 మధ్య కాలంలో, యునిసెఫ్ అత్యవసర అవసరాలను తీర్చడం కొనసాగించింది. అదే సమయంలో దీర్ఘకాలిక ప్రాయోజిత కార్యక్రమాలకు చేపట్ట నిర్ణయించింది. పిల్లల ఆరోగ్యాన్ని కాపాడటానికి, యునిసెఫ్ క్షయ, కుష్టు వ్యాధి, మలేరియాకు వ్యతిరేకంగా ప్రచారం నిర్వహించింది. పర్యావరణ పారిశుద్ధం కోసం నిబంధనలు రూపొందించింది.తల్లి, పిల్లల ఆరోగ్య సంరక్షణ విద్యను ప్రోత్సహించింది. పిల్లలకు పోషక ప్రమాణాలను పెంచడానికి,యునిసెఫ్ దేశాలకు తక్కువ ధర, అధిక ప్రోటీన్ కలిగిన ఆహార పదార్థాలను ఉత్పత్తి చేయడానికి, అలాగే పంపిణీ చేయడానికి సహాయపడింది. ప్రజలను వారి ఉపయోగంలో అవగాహన కల్పించడానికి ప్రోత్సహించింది. పిల్లల సాంఘిక సంక్షేమం కోసం, యునిసెఫ్ పిల్లల పెంపకం, గృహ మెరుగుదలపై తల్లులకు అనధికారిక శిక్షణ, డే కేర్, పొరుగు కేంద్రాలు, కుటుంబ సలహా, యువజన క్లబ్‌ల ద్వారా పిల్లలకు సహాయక సేవలను ఏర్పాటు చేసింది. 1961-1970 కాలంలో యునిసెఫ్ పిల్లలకు దేశ అభివృద్ధికి సహాయం చేసే భావనను పెంపొందించే కార్యక్రమాలను అనుసరించింది. జాతీయ విధానం, పిల్లలకు సహాయపడే కార్యక్రమాల మధ్య పరస్పర సంబంధాన్ని గుర్తించి, 'దేశం విధానం' అని పిలువబడే ఈ విధా




నం, యునిసెఫ్ పిల్లల అవసరాలను తీర్చడంలో ప్రతి దేశం తాను ఏర్పాటు చేసిన ప్రాధాన్యతలను తగిన మార్గాల్లో అమలు చేయడానికి అనుమతించింది. పర్యవసానంగా, పిల్లల మేధో, మానసిక, వృత్తిపరమైన అవసరాలతో పాటు వారి శారీరక అవసరాలను తీర్చడం, యునిసెఫ్ ఉపాధ్యాయ విద్య, పాఠ్యాంశాల సంస్కరణలకు సహాయం అందించింది. పూర్వ వృత్తి శిక్షణ కోసం నిధులు కేటాయించింది. సాంకేతిక విద్యను, సమాచారాన్ని ప్రోత్సహించింది. యునిసెఫ్ అభివృద్ధి చెందుతున్న దేశాలలో పిల్లల జీవన ప్రమాణాలను పెంచడానికి ప్రయత్నించింది. దాని ప్రయత్నాలను సంబంధిత ప్రభుత్వాలతో సమన్వయం చేసింది. అంతర్జాతీయ, బహుళజాతి, ఆదాయ వనరుల సమకూర్పుకు ప్రభుత్వేతర ఏజెన్సీలనుండి మద్దతును పొందాలని యునిసెఫ్ భావించి, తదనుగుణ చర్యలు చేపట్టింది. యునిసెఫ్ 70సంవత్సరాల చరిత్రకు సంబంధించిన గణాంకాలుసాధించిన నిర్మాణాత్మక పనిని స్పష్టం చేస్తుంది. కోట్లాది మంది పిల్లలు పరీక్షించబడ్డారు. చికిత్స పొందారు. చికిత్స కోసం పరీక్షించబడ్డారు. క్షయవ్యాధికి నివారణ టీకాలు,మలేరియా, కుష్టు వ్యాధి నుండి అనేక మిలియన్ల మంది రక్షించబడ్డారు. గ్రామీణ ఆరోగ్య కేంద్రాలు, ప్రసూతి వార్డులు, ఉపాధ్యాయ శిక్షణా పాఠశాలలు, ప్రాథమిక, మాధ్యమిక పాఠశాలలు, ప్రీ వృత్తి శిక్షణా పాఠశాలలు, ప్రీవొకేషనల్ బోధకులకు శిక్షణ ఇవ్వడానికి పాఠశాలలు, ఆహార సిబ్బం దికి శిక్షణ ఇవ్వడానికి పాఠశాలలు, పోషకాహార కేంద్రాలు, కమ్యూనిటీ గార్డెన్స్, పాఠశాల తోటలు, క్యాంటీన్లు, డే కేర్ సెంటర్లు, మహిళా క్లబ్‌లు కమ్యూనిటీ సెంటర్లకు ఇచ్చిన పరికరాలు, బిలియన్లలో దుస్తు పంపిణీ, అనుబంధ భోజనం,వరదలు, భూకంపాలు, ఇతర ప్రకృతి వైపరీత్యాలకు గురైన లక్షలాది మందికి అత్యవసర సహాయం అందించబడింది. యునిసెఫ్ పిల్లల ప్రదర్శనల కోసం సినిమాలను విడుదల చేసింది. ఈ చిత్రాలలో ఆంగ్లంలో నాలుగు ఉన్నాయి. పిల్లలను ప్రభావితం చేసే పట్టణీకరణ సమస్యలపై ఒక డాక్యుమెంటరీ, డిజైన్ నుండి అమ్మకం వరకు యునిసెఫ్ గ్రీటింగ్ కార్డ్‌కథలో ఒకటి ఉన్నాయి. 2019లో,యుని సెఫ్ 137 ప్రభుత్వ భాగస్వాములతోపాటు, ఇంటర్ గవర్న మెంటల్ సంస్థలు, అంతర్ సంస్థాగత ఏర్పాట్ల ద్వారా 4.7 బిలియన్ల డాలర్లు అందించాయి. ప్రైవేటు రంగాలతో భాగస్వామ్యాలు ప్రాముఖ్యతను పెంచుకుంటూ, 1.5 బిలియన్ల డాలర్లను అందించాయి. కోవిడ్ 19 మహమ్మారితో సహా అత్యవసర పరిస్థితుల్లో రెగ్యులర్ వనరుల నిధులతో ప్రపంచవ్యాప్త పిల్లలకు సహకరించింది. యునిసెఫ్ వార్షిక నివేదిక 2019 ద్వారా 2019 చివరి నాటికి, యునిసెఫ్ 2018-2021 వ్యూహాత్మక ప్రణాళిక మిడ్‌టర్మ్ మార్క్, నిర్దేశించిన లక్ష్యాలలో 74 శాతం సాధించబడింది.ఇందులో 5 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న 307 మిలి యన్ల మంది పిల్లలు పోషకాహార లోపాన్ని నివారించడాని కి, 17 మిలియన్ల మంది పాఠశాల నుండి బయట పిల్లలు, నైపుణ్యాల అభివృద్ధితో 4 మిలియన్ల పిల్లలు, యువకులు లాభోక్తలైనారు. సురక్షితమైన తాగునీరు 18.3మిలియన్ల ప్రజలు, ప్రాథమిక పారిశుధ్య సేవలతో 15.5 మిలియన్లు, 96 దేశాలలో 281 అత్యవసర పరిస్థితుల్లో మానవతా సహాయం పొందారని నివేదిక స్పష్టం చేసింది. ●

# ఇండిగో సంక్షోభంపై ఢిల్లీ హైకోర్టు ఆగ్రహం




## డిజిసిఎ తీరును తప్పుబట్టిన ధర్మాసనం

## తక్షణపరిహారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశం

**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** ఇండిగో ఎయిర్‌లైన్ సంక్షోభంపై ఢిల్లీ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కేంద్రం, డిజిసిఎ తీరును తప్పుబట్టింది. విమానాల రద్దు, జాప్యాన్ని తీవ్రమైన సంక్షోభంగా పేర్కొన్న కోర్టు ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందని కేంద్రాన్ని ప్రశ్నించింది. ఇండిగో విమానాల రద్దుతో ప్రభావితమైన ప్రయాణికులకు తక్షణ పరిహారం అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. వేలాదివిమానాలరద్దుతో ప్రభావితమైన ప్రయాణికులకు ఉపశమనం, రీఫండ్స్ కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని ఢిల్లీ హైకోర్టు బుధవారం విచారించింది. విమానాల రద్దుతో ప్రయాణికులకు అసౌకర్యం కలిగించడమే కాకుండా ఆర్థిక వ్యవస్థకు కూడా హాని కలిగించాయని కోర్టుపేర్కొంది. టికెట్ల ధరలను అడ్డగోలుగా ఇతర ఎయిర్‌లైన్స్ కంపెనీలు ఎలా పెంచుతాయని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయ్, జస్టిస్ తుషార్ ధర్మాసనం ప్రశ్నించింది. ఎఫ్‌డిటిఎల్ నిబంధనల అమలులో జాప్యం, సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్ల దేశవ్యాప్తంగా రెండువేలకుపైగా విమానాలు రద్దు కావడంతో 40వేలకు మందికిపైగా ప్రయాణికులు చిక్కుకుపోయారని ధర్మాసనం పేర్కొంది. ప్రయాణికుల భద్రతలో రాజీపడకూడదని పైలట్ అలసట ప్రమాదాన్ని పెంచుతుందని, నియంత్రణ సంస్థలు ముందస్తు చర్యలు తీసుకొని ఉండాల్సిందని కోర్టు వ్యాఖ్యానించింది. ఇండిగో విమానాల రద్దు తర్వాత ఇతర ఎయిర్‌లైన్ కంపెనీలు చార్జీలను 40వేలకుపైగా పెంచడంపై కోర్టు అసంతృప్తిని వ్యక్తంచేసింది. నాలుగు, ఐదువేలకు లభించే విమాన టికెట్ల ధరలు ఇప్పుడు పెరిగాయని ఈ ఛార్జీలు 39వేల వరకు ఎలా పెరుగుతాయని కోర్టు ప్రశ్నించింది. ప్రస్తుత డిజిసిఎ మార్గదర్శకాలు, భారత ఎయిర్‌లైన్స్ చట్టం ప్రకారం ప్రభావితమైన ప్రయాణికు లందరికీ పూర్తి పరిహారం చెల్లించాలని కోర్టు ఆదేశించింది. విమానాల రద్దుకు సంబంధించి మాత్రమే కాకుండా ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి పరిహారం చెల్లించాల్సిందేనని స్పష్టం చేసింది. డిజిసిఎ తరఫు న్యాయవాదులు ఈ విషయంలో ఇండిగోకు నోటీసులు జారీచేశారని చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇండిగో సంస్థ తప్పుకు క్షమాపణలు చెప్పిందని పరిస్థితిని సరిదిద్దుతామని హామీ ఇచ్చిందని కేంద్రం పేర్కొంది. ఈ కేసు తుదిపరి విచారణ జనవరి 22న జరుగుతుందనితెలిపింది. ప్రస్తుతం ఇండిగో గురించి ఏమీ చెప్పలేమని పరిహారం విషయంలో ఆదేశాలు పాటించాలని చెప్పింది. కమిటీ దర్యాప్తు జనవరి 22 నాటికి పూర్తయితే నివేదికను సీల్డ్ కవర్‌లో కోర్టుకు సమర్పించాలని కోర్టు ఆదేశించింది.ఇండిగో తరఫున సందీప్ సేథి విచారణకు హాజరయ్యారు. ఫ్లయిట్ రోస్టర్ కారణంగా పరిస్థితి తలెత్తలేదని చాలా కారణాలున్నాయని తెలిపారు.

డిసెంబర్ 5న సంక్షోభం సాంకేతిక లోపంతో సహా అనేక కారణాలతో ఈ పరిస్థితి ఎదురైందనిచెప్పగా, ప్రస్తుతం 90శాతం సామర్థ్యంతో విమానాలు నడుస్తున్నాయని సేథీ కోర్టుకు తెలిపారు. ఈ అంశంపై విచారణ జరుగుతుందని, విమానాల సేవలను తిరిగి ప్రారంభం కావడం సంతోషమేనన్న కోర్టు వారం పాటు ఇబ్బందులు పడ్డ ప్రయాణీకుల గురించి ఆలోచించాలని పరిహారం చెల్లించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నామని తాము ఇంకా ఆదేశాలు గురించి ప్రస్తావించలేదని కానీ, పరిహారం చెల్లింపు ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని ఇండిగోను ఆదేశించింది.



# అమెరికన్ల ఓట్లకోసం రూటుమార్చిన ట్రంప్!

**పెన్సిల్వేనియా, డిసెంబరు 10:** అంతర్జాతీయంగా తీవ్రమైన టారిఫ్‌యుద్ధాలు, వివాదాస్పద వ్యాఖ్యలతో నిత్యం వార్తల్లో ఉండే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పుడు సొంత దేశ ప్రజల సమస్యలపై దృష్టి సారించారు. అమెరికాలో అధిక ధరలు, పెరుగుతున్న జీవన వ్యయం ఓటర్లను తీవ్రంగా వేధిస్తుండటంతో, ఆయన తన వ్యూహాన్ని మార్చుకున్నారు. మంగళవారం కీలకమైన స్వింగ్ స్టేట్ అయిన పెన్సిల్వేనియాలో తక్కువ ధరలు, ఎక్కువ జీతాలు అనే నినాదంతో భారీర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ట్రంప్ మాట్లాడుతూ ధరల తగ్గింపుపై కొత్త హామీలు ఇవ్వకుండా తన హయాంలో పెట్రోల్ ధరలు తగ్గాయని, ట్రిలియన్ల కొద్దీ పెట్టుబడులు వచ్చాయని, ఉద్యోగాలు సృష్టించామని పాత విషయాలనే మళ్ళీ ప్రస్తావించారు. తన ప్రసంగంలో మాజీఅధ్యక్షుడు జో బైడెన్‌ను, డెమొక్రాట్లను తీవ్రంగా విమర్శించారు. అయితే, కొన్ని రోజుల క్రితం అందుబాటు ధరలు అనేది డెమొక్రాట్ల కుంభకోణం అని వ్యాఖ్యానించిన ట్రంప్, ఇప్పుడు అమెరికాను మళ్లీ చౌకగా మారుద్దాం అని నినదించడం గమనార్హం. వచ్చే ఏడాది ప్రతినిధుల సభకు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రిపబ్లికన్ పార్టీలో ఆందోళన కనిపిస్తోంది. ఇటీవలి కొన్ని ఎన్నికల్లో అఫర్డబిలిటీ నినాదంతో డెమొక్రాట్లు పుంజుకోవడం, పలు సర్వేలలో ట్రంప్ పనితీరుపై వ్యతిరేకత వ్యక్తమవుతుండటం ఈ మార్పుకు కారణంగా విశ్లేషకులు భావిస్తున్నారు. హౌస్‌లో రిపబ్లికన్లకు స్వల్ప మెజారిటీ మాత్రమే ఉండటంతో, ప్రజల ఆర్థిక సమస్యలపై దృష్టి పెట్టకపోతే నష్టం తప్పదని సొంత పార్టీ నేతలే హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో, ప్రజల దృష్టిని ఆకర్షించేందుకు ట్రంప్ కొన్ని కొత్త హామీలు ఇచ్చారు. టారిఫ్ డివిడెండ్ చెక్ కింద చాలామంది అమెరికన్లకు 2,000 డాలర్లు చెల్లిస్తామని, కొత్తగా పుట్టిన పిల్లల కోసం 1,000 డాలర్లతో ట్రంప్ అకౌంట్ ప్రారంభిస్తామని ప్రకటించారు. టారిఫ్ యుద్ధం వల్ల నష్టపోయిన రైతులకు 12 బిలియన్ డాలర్లు పంపిణీ చేస్తామని తెలిపారు.



## రాహుల్‌జర్మనీ పర్యటనపై బిజెపి విమర్శలకు ప్రియాంక కౌంటర్

**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిసెంబరు 15వ తేదీ నుంచి జర్మనీలో పర్యటించనున్న క్రమంలో బిజెపి నేతలు విమర్శల దాడి షురూచేసారు. రాహుల్ గాంధీ లీడర్ ఆఫ్ పర్యటన్ అయినట్లు బిజెపి ఆరోపించింది. ఆ వ్యాఖ్యలకు ఇవాళ రాహుల్ గాంధీ సోదరి ప్రియాంకా గాంధీ కౌంటర్ఇచ్చారు. ప్రతిపక్ష నేత గురించి ఎందుకు అడుగుతున్నారని, ప్రధాని మోడీ తన సగంపనిదినాలను దేశంబయటే గుడుపుతున్నట్లు ప్రియాంకా ఆరోపించారు. డిసెంబరు 15వ తేదీ నుంచి 20వ తేదీ వరకు రాహుల్ గాంధీ జర్మనీలో భారతీయులతో భేటీకానున్నారు. జర్మనీ మంత్రుల్ని కూడా ఆయన కలవనున్నారు. రాహుల్ ఈజ్ ఎల్‌వోపీ అంటే లీడర్ ఆఫ్ పర్యటన్ అని బిజెపి పేర్కొన్నది. విదేశీ నాయకుడు తన నచ్చిన అంశాన్ని చేస్తున్నారని, విదేశీ టూరుకు వెళ్తున్నారని, శీతాకాల పార్లమెంట్ సమావేశాలు డిసెంబరు 19వ తేదీ వరకు ఉన్నాయని, కానీ రాహుల్ గాంధీ మాత్రం డిసెంబరు 15 నుంచి 20 వరకు జర్మనీకి వెళ్తున్నట్లు బిజెపి ప్రతినిధి షెహజాద్ పూనావాలా తన ఎక్స్ అకౌంట్‌లో పేర్కొన్నారు. బీహార్ ఎన్నికల సమయంలోనూ రాహుల్ విదేశాల్లో ఉన్నారని, జంగిల్ సఫారీ చేసినట్లు ఆరోపించారు. రాహుల్ గాంధీపై వస్తున్న విమర్శల గురించి అడిగిన సమయంలో ప్రియాంకాగాంధీ స్పందించారు.దేశం బయటే తన సగందినాలను ప్రధాని మోడీ గడిపేస్తున్నారని, మరి ప్రతిపక్ష నేతపై ఎందుకు ప్రశ్నలు వేస్తున్నారని ప్రియాంకా అన్నారు.



## సౌదీని ముంచెత్తిన వరదలు

### జనజీవనం అస్తవ్యస్తం

**జెడ్డా, డిసెంబరు 10:** సౌదీ అరేబియా అనగానే మక్కా, మదీనా, ఎడారి చిత్రాలే కళ్ల ముందు కదలాడుతాయి. కానీ, ప్రస్తుతం అక్కడ వాతావరణ పరిస్థితులు మారుతున్నాయి. భారీ వర్షాల కారణంగా వరదలు పోటెత్తుతున్నాయి. ఎడారి దేశాన్ని వరదలు ముంచెత్తాయి. సౌదీలోని మదీనా, జెడ్డా, మక్కా తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. బలమైన ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన కుండపోత వర్షం కురిసింది. ఈవర్షానికి ఆకస్మిక వరదలు సంభవించాయి. దీంతో జనజీవనం స్తంభించింది. జెడ్డాలో కురిసిన కుంభవృష్టికి నగరం మొత్తం అతలాకుతలమైంది. కుండపోత వర్షాల తర్వాత నగరాన్ని వరదలు ముంచెత్తాయి. రోడ్లు, లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. ట్రాఫిక్ స్తంభించడంతో ప్రజా రవాణానిలిచిపోయింది. దీంతో అధికారులు నగరంలో రెడ్ అలర్ట్ జారీ చేసినట్లు సౌదీ మీడియా నివేదించింది. వరద ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. వరదలకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌అవుతున్నాయి. సౌదీలోని మక్కా, మదీనా ముస్లింలకు పవిత్రమైన స్థలాలు. హజ్, ఉమ్రా యాత్ర కోసం ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది మంది ముస్లింలు ఆయా నగరాలకు చేరుకుంటారు.

# హెచ్1బి వీసా అపాయింట్‌మెంట్ల వాయిదా!




**వాషింగ్టన్, డిసెంబరు 10:** అమెరికా వెళ్లాలనుకునే భారతీయ హెచ్1బీ వీసా దరఖాస్తుదారులకు ఊహించని అడ్డంకి ఎదురైంది. అమెరికా ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన సోషల్ మీడియా తనిఖీల విధానం కారణంగా, భారత్‌లో అనేక వీసా అపాయింట్‌మెంట్లు వచ్చే ఏడాదికి వాయిదా పడ్డాయి. ఈ మార్పులపై భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం రాత్రి దరఖాస్తుదారులకు కీలక సూచనలు జారీ చేసింది. వీసా అపాయింట్‌మెంట్ తేదీ మార్చబడినట్లు మీకు ఈమెయిల్ వచ్చి ఉంటే, కొత్త తేదీలో మాత్రమే హాజరు కావాలని రాయబార కార్యాలయం స్పష్టం చేసింది. ఒకవేళ ఎవరైనా పాత తేదీలో ఇంటర్వ్యూ కోసం వస్తే, వారిని కాన్సులేట్‌లోకి అనుమతించబోమని హెచ్చరించింది. డిసెంబర్ మధ్య నుంచి చివరి వరకు జరగాల్సిన అనేక ఇంటర్వ్యూలు వచ్చే ఏడాది మార్చి నెలకు మార్చబడ్డాయి. కొత్త నిబంధనల ప్రకారం హెచ్1బీ, హెచ్4 వీసా దరఖాస్తుదారులు తమ సోషల్ మీడియా ప్రొఫైల్స్ ప్రైవసీ సెట్టింగులను పబ్లిక్‌గా మార్చుకోవాల్సి ఉంటుంది. ఈ నెల 15 నుంచి అధికారులు వారి ఆన్‌లైన్ కార్యకలాపాలను సమీక్షించి, జాతీయ భద్రతకు ముప్పు కలిగించే వారిని గుర్తిస్తారు. "ప్రతి వీసా మంజూరు ప్రక్రియ ఒక జాతీయ భద్రతా నిర్ణయంచి" అని అమెరికా విదేశాంగ శాఖ పేర్కొంది. ట్రంప్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హెచ్1బీ వీసా ప్రోగ్రామ్‌పై నిఘా పెరిగింది. నైపుణ్యం కలిగిన విదేశీ ఉద్యోగులకు ప్రాథమిక మార్గమైన ఈ వీసాపై ఇప్పటికే అనేక ఆంక్షలు విధించారు. గతంలో హెచ్1బీ వీసాలపై 100,000 డాలర్ల రుసుము విధించడం, 19 దేశాల నుంచి గ్రీన్ కార్డ్ దరఖాస్తులను నిలిపివేయడం వంటి చర్యలు తీసుకున్న విషయం తెలిసిందే.

# 100 కోట్లమంది చిన్నారులపై లైంగిక వేధింపులు!

**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** ప్రపంచవ్యాప్తంగా 2023 సంవత్సరంలో 15 యేళ్ల వయసు దాటిన వంద కోట్ల మందికిపైగా చిన్నారులు లైంగిక వేధింపులకు గురైనట్లు ద లాన్సెట్ జర్నల్ తన నివేదికలో పేర్కొన్నది. ఇక సుమారు 60 కోట్ల మంది అమ్మాయిలు తమ రహస్య భాగస్వామి చేతిలో హింసకు గురైనట్లు ద లాన్సెట్ జర్నల్ తన రిపోర్టులో వెల్లడించింది. రహస్య భాగస్వామి హింస, లైంగిక వేధింపుల కేసులు ఎక్కువగా ఆఫ్రికా, దక్షిణాసియా దేశాల్లో నమోదు అవుతున్నట్లు గుర్తించారు. ఈ ప్రాంతాల్లో ఆరోగ్య సమస్యల ఆధారంగాకూడా నిర్ధారణకువచ్చారు. ఆఖండాల్లో ఎక్కువ హెచ్ఐవితో పాటు ఇతర దీర్ఘకాలిక వ్యాధులు నమోదు అవుతున్నట్లు పరిశోధకులు వెల్లడించారు. 15 యేళ్ల దాటిన మహిళలపై ఇండియాలో రహస్య భాగస్వాముల హింస సుమారు 23 శాతం ఉన్నట్లు తేల్చారు. 15 ఏళ్ల దాటిన సుమారు 30 శాతం మంది మహిళలు, 13 శాతం మంది పురుషులు తమ చిన్నతనంలో లైంగిక వేధింపులకు గురైనట్లు స్టడీలో తెలిపారు. గ్లోబల్ బర్డన్ ఆఫ్ డిసీజెస్( జిబిడి) స్టడీ 2023 నివేదికలో ఉన్న డేటా ఆధారంగా పరిశోధకులు ఈ అంచనా వేశారు. రహస్య భాగస్వామి వల్ల కలిగిన వేధింపులతో ఎక్కువ శాతం మంది డిప్రెషన్‌కు లోనవుతున్నట్లు గుర్తించారు. చిన్నతనంలో లైంగిక వేధింపులకు గురైనవారిలో మానసిక ఆరోగ్యం దెబ్బతింటున్నదని నివేదికలో తెలిపారు.

# తన ప్రెస్ సెక్రటరీ అందాలను ప్రశంసించిన ట్రంప్



**పెన్సిల్వేనియా, డిసెంబరు 10:** వైట్‌హౌజ్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లివిట్ అందానికి మళ్లీ ఫిదా అయ్యారు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్. తాజాగా పెన్సిల్వేనియాలో జరిగిన ఓ సభలో ప్రసంగిస్తూ కరోలిన్ అందాన్ని తెగ పొగిడేశారు. 79 ఏళ్ల ట్రంప్ మాట్లాడుతూ 28 ఏళ్ల కరోలిన్ పెదవుల్ని మెషీన్‌గన్‌తో పోల్చేశారు. ఆర్థిక ఎజెండా గురించి సభలో ప్రసంగిస్తూ అకస్మాత్తుగా తన స్పీచ్‌ను మార్చేశారు. ఈ సభకు వైట్‌హౌజ్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ కూడా వచ్చిందని ట్రంప్ తన అభిమానుల్ని ఉత్తేజపరిచారు. ఆ జోరులోనే కరోలిన్ అందాన్ని ఆకాశానికెత్తేశారు. మన సూపర్‌స్టార్ కూడా ఈ మీటింగ్‌కు వచ్చిందని, నిజంగా ఆమె గ్రేట్ కదా అంటూ పబ్లిక్‌ను ఉద్దేశించి ట్రంప్ అన్నారు. గతంలోనూ కరోలిన్ అందాలను పొగిడిన ట్రంప్ ఈసారి కూడా తనదైన స్టయిల్‌లో పంచ్‌లు వేశారు. ఆమె భౌతిక అందాన్ని తెగ కీర్తించారు. టీవీ ఛానళ్లకు వెళ్లినప్పుడు కరోలిన్ తన వాదనలతో ప్రేక్షకుల్ని కట్టిపడేస్తుందని, ఆమె అందమైన ముఖం, ఆమె అందమైన పెదవులు మెషీన్‌గన్‌లా ఉన్నాయని ట్రంప్ అన్నారు. కరోలిన్ నిర్భయంగా వాదిస్తుందని, ఎందుకంటే మన విధానాలను ఆమె సూటిగా చెప్పేస్తుందన్నారు. ఆగస్టులో న్యూస్‌మ్యాక్స్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలోకూడా కరోలిన్ బ్యూటీపై టెప్టింగ్ రీతిలో ట్రంప్ మాట్లాడేశారు. అదే ఆ ముఖం.. ఆదే ఆ బ్రెయిన్ అవే ఆ పెదవులు వాటి కదలికలు అవి మెషీన్‌గన్‌లా కదులుతాయని ట్రంప్ ఆ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. ఇంతకన్నా ఉత్తమ ప్రెస్ సెక్రటరీ ఇంకెవరికి ఉంటుందని తెలిపారు. ట్రంప్ మొదటి పాలన సమయంలో అసిస్టెంట్ ప్రెస్ సెక్రటరీగా 2019 నుంచి 2021 వరకు లివియట్ పనిచేశారు. న్యూహ్యాంప్‌షైర్‌కు చెందిన ఆమె రియల్ ఎస్టేట్ డెవలపర్ నికోలస్ రిక్కోను పెళ్లాడింది. ఎన్నికల్లో ఓడిన ఆమె మళ్లీ జనవరిలో వైట్‌హౌజ్‌లో ప్రెస్ కార్యదర్శిగా చేరింది.

# ఓట్ల ప్రత్యేక సవరణ జరగాల్సిందే

## మోడీ ఇవిఎంలను కాదు దేశ ప్రజల మనసులు హ్యాక్ చేసారు: ఎంపి కంగనా రనౌత్

**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ హ్యాక్ చేస్తోంది ఇవిఎంలను కాదు దేశ ప్రజల హృదయాలను అంటూ బిజెపి ఎంపీ, ప్రముఖ నటి కంగనా రనౌత్ లోక్‌సభలో వ్యాఖ్యానించారు. బుధవారం ఎన్నికల సంస్కరణలపై జరిగిన చర్చలో పాల్గొన్న ఆమె, ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియను గట్టిగా సమర్థించారు. ప్రతిపక్షాలు చేస్తున్న ఓట్ల దొంగతనం ఆరోపణలను నిరాధారమైన ప్రచారంగా కొట్టిపారేశారు. ఈ ప్రక్రియ దేశ భద్రతకు, మహిళల ఆత్మగౌరవానికి ఎంతో కీలకమని ఆమె ఉద్ఘాటించారు. గత ఏడాది కాలంగా పార్లమెంటులో తన అనుభవాలు చాలా బాధ కలిగించాయని కంగనా ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్ష సభ్యులు మమ్మల్ని ప్రతిరోజూ బెదిరిస్తున్నారు, భయపెడుతున్నారు. మేమిక్కడ నేర్చుకోవడానికి, దేశానికి సేవ చేయడానికి వస్తే, వారు సభను ముందుకు సాగనివ్వడం లేదని ఆమె ఆరోపించారు. ఓటర్ల జాబితా సవరణపై ప్రతిపక్షాలు ఉద్దేశపూర్వకంగానే సభా కార్యకలాపాలను అడ్డుకుంటున్నాయని విమర్శించారు. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై కంగనా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "రాహుల్ గాంధీ ఏదో పెద్ద రహస్యం బయటపెడతారని ఆశించాను. కానీ మళ్లీ అదే విదేశీ మహిళ ఫొటోను 22 సార్లు ఓటర్ ఐడీలో వాడారంటూ పాత ఆరోపణే చేశారు. కానీ ఆ మహిళ అసలు భారత్‌కే రాలేదని స్వయంగా స్పష్టం చేసింది. ఆ మహిళకు ఈ సభ తరఫున నేను క్షమాపణ చెబుతున్నానని అన్నారు. ప్రతిపక్షాలు తన ఫొటోలను ప్రదర్శించి తనను అవమానించారని, ఇది మహిళల గౌరవానికి భంగం కలిగించడమేనని ఆమె మండిపడ్డారు. మోడీ ప్రభుత్వం బేటీ బచావో, బేటీ పఢావో వంటి పథకాలతో మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తోందని గుర్తుచేశారు. పేపర్ బ్యాలెట్ కావాలంటున్న కాంగ్రెస్‌కు కంగనా చరిత్రను గుర్తుచేశారు. ఇందిరా గాంధీ వర్సెస్ రాజ్‌నారాయణ్ కేసును గుర్తుచేసుకోవాలి. ఆ కేసులో ఇందిర



అక్రమాలకు పాల్పడినట్లు తేలడంతో ఒక్క రాత్రిలో పదవిని ఖాళీ చేయాల్సి వచ్చింది. ఇప్పుడు పేపర్ బ్యాలెట్ కావాలంటున్న వారు ఆ చరిత్రను మరిచిపోయినట్లున్నారని చురకలంటించారు. గాంధీ కుటుంబంపై కంగనా తన దాడిని కొనసాగించారు. ప్రియాంకా గాంధీజీ, ప్రజలు కొన్నిసార్లు ఇతరుల దయపై ఆధారపడవచ్చు. కానీ ఈ దేశ చట్టాలు రాజకీయ కుటుంబాలను కాపాడటానికి కాదు. సోనియా గాంధీకి పౌరసత్వం లేకుండానే 1983 నుంచి ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇది రికార్డుల్లో ఉంది. ఇదేనా ప్రజాస్వామ్యమని ఆమె సూటిగా ప్రశ్నించారు. ఓటర్ల జాబితా సవరణను ఒక శుద్ధీకరణ ప్రక్రియగా అభివర్ణించిన కంగనా, బీహార్ ఉదాహరణను ప్రస్తావించారు. బీహార్‌లో 60 లక్షలకు పైగా వలసదారులు, అనుమానాస్పద ఓట్లను తొలగించారు. ఆ తర్వాత అక్కడ 67 శాతం పోలింగ్ నమోదైంది. ఈ ప్రక్షాళన దేశవ్యాప్తంగా జరగాలని స్పష్టం చేశారు. చివరగా, ఒకే దేశం, ఒకే ఎన్నిక విధానాన్ని దేశంలో తప్పనిసరిగా ప్రవేశపెట్టాలని ఆమె గట్టిగా డిమాండ్ చేశారు.

# కేన్సర్ చికిత్సలో సరికొత్త అద్భుతం

## వెలుగులు విరజిమ్మే గ్లోక్యాస్ 9 ప్రోటీన్ అన్వేషణ

**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** జన్యు సంబంధిత వ్యాధులు, క్యాన్సర్ చికిత్సలో సరికొత్త ఆశలు రేకెత్తిస్తూ భారత శాస్త్రవేత్తలు ఒక అద్భుత ఆవిష్కరణ చేశారు. జన్యు సవరణ జీన్ ఎడిటింగ్ చేస్తున్నప్పుడు వెలుగును విరజిమ్మే గ్లోక్యాస్9 అనే ఒక ప్రత్యేక క్రిస్పర్ ప్రొటీన్‌ను అభివృద్ధి చేశారు. కోల్‌కతాలోని బోస్ ఇన్‌స్టిట్యూట్ శాస్త్రవేత్తలు ఈ ఘనత సాధించినట్లు కేంద్ర శాస్త్ర సాంకేతిక మంత్రిత్వ శాఖ బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించింది. సాధారణంగా క్రిస్పర్‌క్యాస్9 టెక్నాలజీ ద్వారా డిఎన్ఎను కత్తిరించి, సరిచేయడం సాధ్యమే. కానీ, ఈ ప్రక్రియను జీవించి ఉన్న కణాల్లో ప్రత్యక్షంగా చూడటం ఇప్పటివరకు సాధ్యపడలేదు. కణాలను నాశనం చేస్తేనే ఆ ప్రక్రియను గమనించగలిగేవారు. ఈ సమస్యను అధిగమించేందుకు బోస్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన డాక్టర్ బసుదేబ్ మాజి నేతృత్వంలోని బృందం గ్లోక్యాస్9ను రూపొందించింది. సముద్ర గర్భంలోని రొయ్యల ప్రొటీన్ల నుంచి సేకరించిన నానోలూసిఫెరేజ్ అనే ఎంజైమ్‌ను క్యాస్9తో కలపడం ద్వారా దీనిని సృష్టించారు. జన్యు సవరణ సమయంలో ఈ ప్రొటీన్ మిణుకుమిణుకుమంటూ వెలుగును వెదజల్లుతుంది. ఈ కొత్త ప్రొటీన్ సాయంతో, కణాలకు హాని కలగకుండానే జన్యు సవరణ ప్రక్రియను శాస్త్రవేత్తలు ప్రత్యక్షంగా పర్యవేక్షించవచ్చు. అంతేకాకుండా, సాధారణ క్యాస్9 ఎంజైమ్‌తో పోలిస్తే గ్లోక్యాస్9 అధిక ఉష్ణోగ్రతల వద్ద కూడా స్థిరంగా పనిచేస్తుందని పరిశోధకులు గుర్తించారు. ఇది జన్యు చికిత్సల విజయవంతానికి ఎంతో కీలకం. ముఖ్యంగా సికిల్ సెల్ ఎనీమియా, కండరాల క్షీణత వంటి వ్యాధులకు కారణమైన జన్యు లోపాలను సరిచేసే హెచ్‌డిఆర్ (హోమోలజీ డైరెక్టెడ్ రిపేర్) ప్రక్రియ కచ్చితత్వాన్ని ఇది గణనీయంగా పెంచుతుంది. ఈ పరిశోధన వివరాలు ఆంగేవాంటె కెమీ ఇంటర్నేషనల్ ఎడిషన్ అనే అంతర్జాతీయ జర్నల్‌లో ప్రచురితమయ్యాయి. ఈ టెక్నాలజీని మొక్కలపై కూడా ప్రయోగించవచ్చని, పంటల అభివృద్ధిలో సురక్షితమైన మార్పులకు ఇది దోహదపడుతుందని శాస్త్రవేత్తలు తెలిపారు.

# సంక్షిప్తంగా..

## రైలు టికెట్లు మన దేశంలోనే తక్కువ: అశ్విని వైష్ణవ్

**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** అభివృద్ధి చెందిన దేశాలు, పొరుగుదేశాలతో పోలిస్తే భారత్‌లోనే రైలు టికెట్ ధరలు తక్కువగా ఉన్నాయని రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు. వీటి ధరలు తక్కువగా ఉంచేందుకు గతేడాది రూ.60 వేల కోట్లు సబ్సిడీ అందించామన్నారు. వయోవృద్ధులకు రైలు టికెట్ రాయితీని పునరుద్ధరించే ఆలోచన ప్రభుత్వానికి ఉందా? అని కాంగ్రెస్ ఎంపి ఎంకె విష్ణుప్రసాద్ లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు రైల్వేమంత్రి ఈ సమాధానమిచ్చారు. పొరుగు దేశాలతో పోలిస్తే మనదగ్గర రైలు టికెట్ ధరలు చాలా అందుబాటులో ఉన్నాయి. అభివృద్ధి చెందిన దేశాల ధరల్లో ఇవి అయిదు నుంచి పదిశాతం మాత్రమే. గతేడాది దాదాపు రూ.60వేల కోట్లు రాయితీల కోసం అందించాం. తద్వారా ప్రయాణికుల టికెట్ ధరలు అందుబాటులో ఉన్నాయి అని రైల్వే మంత్రి వివరణ ఇచ్చారు.

## వీర్‌సావర్కర్ అవార్డు తిరస్కరించిన శశిథరూర్!



**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** కాంగ్రెస్ సీనియర్ నేత, తిరువనంతపురం ఎంపీ శశి థరూర్ వీర్ సావర్కర్ పేరిట ఏర్పాటు చేసిన అవార్డును తిరస్కరించారు. ఓ ఎన్జీవో సంస్థ ప్రకటించిన ఈ పురస్కారాన్ని స్వీకరించేందుకు ఆయన నిరాకరించారు. హైరేంజ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ (హెచ్‌ఆర్‌డీఎస్) అనే ఎన్జీవో వీర్ సావర్కర్ ఇంటర్నేషనల్ ఇంపాక్ట్ అవార్డ్ 2025ను ఏర్పాటు చేసింది. తొలి పురస్కారానికి థరూర్‌ను ఎంపిక చేసినట్లు ప్రకటించింది. అయితే, ఈ విషయంపై థరూర్ స్పందిస్తూ అవార్డు స్వరూపం, దానిని అందిస్తున్న సంస్థ లేదా ఇతర వివరాలపై ఎలాంటి స్పష్టత లేదని తెలిపారు. అందువల్ల, కార్యక్రమానికి హాజరయ్యే లేదా అవార్డును స్వీకరించే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. తన అనుమతి లేకుండా తన పేరును ప్రకటించడం నిర్వాహకుల బాధ్యతారాహిత్యమని ఆయన విమర్శించారు. ఈ అవార్డు గురించి తనకు నిన్న కేరళలో ఉండగా మీడియా ద్వారానే తెలిసిందని అన్నారు.

## హలసూరు ఆలయంలో ఇకపై వివాహాలు బంద్!

**బెంగళూరు, డిసెంబరు 10:** వివాహ క్రతువుతో వేల జంటలను కలిపిన బెంగళూరులోని ఓ ప్రముఖ ఆలయం సంచలన నిర్ణయం తీసుకుంది. ఆలయంలో ఇకపై వివాహాలు చేయకూడదని అధికారులు, అర్చకులు నిర్ణయించారు. వివాహం చేసుకున్న జంటలు కొన్ని రోజులకే విడాకులు తీసుకోవడం, తప్పుడు పత్రాలతో పెళ్లి చేసుకోవడం వల్ల కోర్టుల్లో కేసులు ఇటీవల కాలంలో పెరుగుతున్నాయని చెప్పారు. దీంతో వారి వివాహం జరిపించిన అర్చకులు విచారణ కోసం కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తోందని వాపోయారు. ఆలయంలో నిత్య పూజల కన్నా కోర్టులకు వెళ్లడమే ఎక్కువవుతోందని అర్చకులు ఆవేదన వ్యక్తంచేశారు. ఈ నేపథ్యంలోనే ఇకపై పెళ్లిళ్లు జరపకూడదని నిర్ణయించినట్లు పేర్కొన్నారు.

## లీజుకు తీసుకున్న గనిలో రూ.50 లక్షల వజ్రం లభ్యం

**భోపాల్, డిసెంబరు 10:** ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న ఇద్దరు స్నేహితుల తలరాతను ఓ వజ్రం రాత్రికి రాత్రే మార్చేసింది. మధ్యప్రదేశ్‌లోని పన్నా జిల్లాలో వారు లీజుకు తీసుకున్న గనిలో జరిపిన తవ్వకాల్లో ఏకంగా రూ.50 లక్షల విలువైన వజ్రం లభించింది. ఈ అదృష్టం సతీశ్ ఖాతిక్ (24), సాజిద్ మొహమ్మద్ (23) అనే యువకులను వరించింది. పన్నాలోని రాణిగంజ్‌కు చెందిన సతీశ్ మాంసం దుకాణం నడుపుతుండగా, సాజిద్ పండ్ల వ్యాపారం చేస్తున్నాడు. సుమారు 20 రోజుల క్రితం ఓ చిన్న గనిని లీజుకు తీసుకుని తవ్వకాలు ప్రారంభించారు. తవ్వకాలు చేస్తుండగా ఓ మెరిసేరాయి వారి కంటపడింది. దానిని వెంటనే స్థానిక డైమండ్ అధికారికి అప్పగించారు. అధికారులు దాన్ని పరిశీలించి, అది 15.34 క్యారెట్ల నాణ్యమైన వజ్రమని నిర్ధారించారు. మార్కెట్‌లో దీని విలువ రూ.50 లక్షల వరకు ఉంటుందని అంచనా వేశారు.

## లిథువేనియాలో నేషనల్ ఎమర్జెన్సీ తెచ్చిన బెలూన్లు

**విలినియస్, డిసెంబరు10:** బెలారస్ ప్రయోగిస్తున్న వాతావరణ బెలూన్ల వల్ల లిథువేనియాలో నేషనల్ ఎమర్జెన్సీ ప్రకటించింది. ఇందులో భాగంగా పోలీసులు, భద్రతా బలగాలతో పాటు సైన్యం కూడా సరిహద్దు ప్రాంతాల్లో గస్తీ నిర్వహిస్తుందని ఆ దేశాధ్యక్షుడు తెలిపారు. ఈ సమయంలో పార్లమెంట్ నుంచి వచ్చే అదనపు హక్కుల ద్వారా సైన్యం అనుమానాస్పద ప్రదేశాల్లో సోదాలు నిర్వహించడం, నిబంధనలు ఉల్లంఘించిన వారిని అదుపులోకి తీసుకోవడం వంటి చర్యలు చేపడుతుంది. పౌరులపై దీని ప్రభావం పరిమితంగా ఉంటుందని ప్రభుత్వం తెలిపింది. ఇరుదేశాల సరిహద్దు ఉద్రిక్తతలపై చర్చలు జరపడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు లిథువేనియా అధ్యక్షుడు గిటానస్ ప్రకటించారు. బెలూన్లతో తమపై బెలారస్ చేస్తున్న హైబ్రిడ్ దాడిని ఎదుర్కోవడానికి కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు ప్రధాని ఇంగా రుగినియెక్ పేర్కొన్నారు.

# మహిళా సాధికారతే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే చిర్రి బాలరాజు,


జీలుగుమిల్లి, డిసెంబర్-10, ప్రభాతవార్త: మహిళా సాధికారతే కూటమి ప్రభుత్వం యొక్క లక్ష్యం అని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. మండలంలోని కామయ్యపాలెంలో ' డీఆర్డీఏ ' ఆధ్వర్యంలో ఉన్నతి పథకం ద్వారా ఏర్పాటు చేసిన "ఎగ్ కోర్టు" వ్యాపార సముదాయాన్ని ఆయన బుధవారం స్థానిక కూటమి నేత గుడెల్లి లక్ష్మీనారాయణతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్థిరత్వం, స్వయం ఉపాధి అభివృద్ధి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. గ్రామీణ మహిళలు వ్యాపార రంగంలో ముందుకు సాగేందుకు ఉన్నతి పథకం కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. కామయ్యపాలెం గ్రామానికి చెందిన ఆముదాలపల్లి నాగ తులసి, కుమార్ కుటుంబానికి ప్రభుత్వం అందించిన ఈ కోర్టు ద్వారా స్థిరమైన ఉపాధి అవకాశాలు కలుగుతాయన్నారు. గ్రామీణ స్థాయిలో



స్వయం సహాయక సమూహాలు, మహిళా శక్తీకరణ, ఉపాధి అవకాశాల విస్తరణ కోసం ఇలాంటి పథకాలు మరింత బలంగా అమలు చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్, మండల జనసేన ప్రెసిడెంట్ పసుపులేటి రాము, గ్రామ ప్రెసిడెంట్ బండారు అనిల్, బండారు ధనయ్య, కూటమి నాయకులు గుడపాటి అరుణ్ కుమార్, డీఆర్డీఏ ఏపిఎం బళ్ళారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ఏలూరు ప్రభాతవార్త :కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ఘటనలో ఒక యువకుడు మృతిచెందగా మరొకరు గాయాల పాలయ్యాడు ఈ ఘటన పెదవేగి మండలం వంగూరు జానంపేట మధ్య బుధవారం సాయంత్రం చోటు చేసుకుంది. ప్రమాదానికి చెందిన కారు




ఎక్సైజ్ స్క్వాడ్ అధికారి ఒకరు వినియోగిస్తున్నట్లు, ఆ వాహనం హయ్యర్ చేసుకుని వినియోగిస్తున్నట్లు తెలుస్తుంది. టూవీలర్ ముందుగా వెళుతున్న వాహనాన్ని ఓవర్టేక్ చేస్తూ ఉండగా ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు చెబుతున్నారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఏలూరు సర్వజన ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ చైతన్య వరప్రసాద్ 19 అనే యువకుడు మృతి చెందాడు. ఇంకొక యువకుడు చికిత్స పొందుతున్నాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# సవరించిన సమాచార హక్కు బోర్డు వివరాలు

## వార్తకు స్పందన



అత్తిలి- డిసెంబర్ 10 (ప్రభాత వార్త): అత్తిలి తాసిల్దార్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం నోటీసు బోర్డులో గతంలో పనిచేసిన అధికారుల పేర్లు ఉన్నాయని, బోర్డును సవరించాలని కోరుతూ వార్త దినపత్రికలోఈనెల 9న ప్రచురించిన వార్తకు తాసిల్దార్ దశిక వంశీ స్పందించారు. నోటీసు బోర్డు కు సవరణలు చేశారు. సహాయ పౌర సంబంధ అధికారిగా సీనియర్ అసిస్టెంట్ ఏ వల్లి సుభద్ర గారు, పౌర సంబంధ అధికారిగా డిప్యూటీ తాసిల్దార్ యూ. వెంకటేశ్వర్లు, అప్పిలెట్ అధికారిగా తాడేపల్లిగూడెం ఆర్డీవో కే. కౌసర్ భాను పేర్లను పేర్కొంటూ నోటీసు బోర్డును సవరించారు.

# సేద్యమంటే నష్టమా... కన్నీళ్లే కర్షకుడా...

- పాడి లేకపోతే పంటకు దిక్కేలేదు
- డెల్టాలో రాను రాను వరి ఒకపంటే
- ఆరు నెలలు ఖాళీగా మాగాణి భూములు



సార్వా పంట పండించని మల్లవరం భూములు



సార్వా పంట పండించని సరిపల్లి భూములు

ప్రభాతవార్త... నరసాపురం

పంట కెక్కడిది
ఈ పసిడి ఛాయ..?
ఈ ఇల్లాలి పుస్తెల సొమ్మే
ఆ పంటకు పెట్టుబడి
మేలిమి బంగారం కదా!

కవి రచయిత ఎడిటర్ ఎం సతీష్ చందర్ పద చిత్రం లోని కవిత ఇది. కవి చెప్పినట్లుగానే పరిస్థితి ఉంది. ఉన్న కాసు బంగారం అమ్ముకుంటేనే నమ్ముకున్న కంకులను అమ్ముకునే పరిస్థితి ఇవాళ. డెల్టాలో వరి పరిస్థితి అలాగే ఉంది. సార్వకు దాళ్వా పంట దిగుబడిలోనే నాలుగు నుండి ఐదు లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం తేడా ఉంటుంది. సగానికి సగం మండలాల్లో 20 నుండి 30 శాతం భూముల్లో సార్వ పంట పండించడం లేదు. కారణం పెట్టుబడి డబ్బు కూడా రాకపోవడమే. కమతానికి తీసుకున్న రైతులు సైతం ఒక పంట మాత్రమే పండిస్తామని భూములు తీసుకుంటున్నారు. ఇవాళ కేవలం వరి పండించడానికి ప్రధాన కారణం పాడి. గ్రామాల్లో రైతు కుటుంబంలో ఆవులు గేదెల పాడి కచ్చితంగా ఉంటుంది. గడ్డి కొనాలంటే ఎకరాకు 5 నుండి 7వేల రూపాయలు ఇవ్వాల్సి వస్తోంది. అది కూడా దొరకడం లేదు. దీంతో అధిక రైతులు కేవలం ఎండు గడ్డి కోసం వరి పండిస్తున్నారు అంటే ఆశ్చర్యం లేదు. గట్టు వెంబడి పెరిగే పచ్చ గడ్డి కోసుకుంటూ వేడి నీళ్లకు చన్నీళ్లు సాయం అన్నట్లు ఏ డ్వాక్రా కో కట్టుకోవడానికి ఉపయోగపడుతుందని పాడిని కొనసాగిస్తూ పంటను పండిస్తున్నారు. పుస్తెలు అమ్మో తాకట్టు పెటో వడ్డీలు కడుతూనో.... నష్టపోతునే వరి పండిస్తున్నారు. అయితే అది కొంత కాలంగా సాగడం లేదు. నెమ్మది నెమ్మదిగా గ్రామాల నుండి యువత వలస వెళ్లి పోతున్నారు. కొద్దిపాటి చదువు చదువుకున్న వారు సైతం వరి పండించేందుకు సుముఖత వ్యక్తం చేయడం లేదు. నాలుగు నుండి ఐదు నెలలు కష్టపడితే లాభం రాకపోగా పెట్టుబడి కూడా దక్కడం లేదు. ముఖ్యంగా సార్వా పంట సమయంలో ఊడ్చిన పొలాల్లో మురుగు కాలువలు పంట కాలువలు పక్కనున్న భూముల్లో ముంపు సమస్యతో అసలు కోత కోయడమే సాధ్యం కావడం లేదు. నరసాపురం పాలకొల్లు ఆచంట భీమవరం వీరవాసరం ఉండి తాడేపల్లిగూడెం అత్తిలి తణుకు మండలాల్లో ఈ ఏడాది సార్వ పంట పూర్తిగా నష్టపోయారు. అధిక వర్షాలు వరదలు తుఫానులు రైతును ఊడ్చిపెట్టుకుపోయాయి. అప్పులు పాలు అయిపోయారు. చాలామంది బంగారం పెరగడంతో తాకట్టులో ఉన్న బంగారాన్ని అమ్ముకుని బయటపడ్డారు. బ్యాంకులు కూడా రైతుకు ఏమాత్రం ప్రయోజకరంగా లేవు. గతంలో బంగారం తాకట్టు పెడితే దాన్ని ఏడాది పోయాక తిరగవేయడానికి సాలు సరి వడ్డీ కట్టించుకుని బాకీ మళ్ళీ తిరగరాసేవారు. ఇప్పుడు ఆ అవకాశాన్ని తీసివేశారు. మొత్తం అసలు తో సహా కడితేనే ఆ బాకీ ని రెన్యువల్ చేస్తున్నారు. సన్న చిన్న కారు రైతులకు ఇదో పెద్ద సమస్యగా మారింది. మరోవైపు మురుగు కాలువల సమస్య ఏమాత్రం తీరడం లేదు. పొలాలు మునిగిన తర్వాత ఆ నీరు రెండు మూడు నెలల వరకు తీయడం లేదు. దీంతో ఏ దశలో వరి వున్నా అది కుళ్ళిపోతోంది. సార్వాకు అసలే తక్కువగా దిగుబడి వస్తుంది. కష్టంగా 30 బస్తాలు రావడం గొప్ప. అలాంటిది 10 బస్తాలు కూడా అవ్వని భూములు వేల సంఖ్యలో ఉన్నాయి. రైతు భరోసా సాయం కేవలం కంటి తుడుపుగా మాత్రమే ఉంటుంది. దాని తీరు చూస్తే ప్రచారం ఎక్కువ సాయం తక్కువ అన్నట్లుగానే నడుస్తోంది. ఇక వరద నష్టాలు తుఫాను నష్టాలు డబ్బు రావడానికి మరో రెండు మూడు తుఫాన్లు చూడాల్సి వస్తోంది. ప్రభుత్వ ప్రకటనలకు రైతులుకు అందుతున్న సాయానికి అసలు పొంతనే లేదు. కౌలుదారు రైతులకు కష్టాలే తప్ప అసలు మిగులు అనేదే కనబడడం లేదు. మరోవైపు ఎరువుల ధరలు పీల్చి పిప్పి చేస్తున్నాయి. కూలీల ధరలు చూస్తుంటే కళ్ళ వెంబడి నీళ్ళే వస్తాయి. ఎకరం పంట నాటడానికి 10000 నిజంగా పండితే కోయడానికి ఒబ్బిడి చేసే తేమ లేకుండా చేయడానికి ఎకరాకు 15000 పైగా ఖర్చుతోంది.. ఇక ఎరువులు పురుగు మందులు కలుపుతీతలకు మొత్తం రైతుకు తీరిపోతుంది. అన్ని భరించాక చివరన భరించాల్సింది కంటతడిని. ఈ దిశగా వరి సాగు మున్ముందు అవుతుందో లేదు నేతలకే తెలియాలి. పంట కాలువలు మురుగు కాలువలను పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేయడం ధాన్యానికి గిట్టుబాటు ధర పెంచడం రైతు భరోసా సాయాన్ని ప్రతి ఎకరాకు అందేలా చేయడం జరిగితేనే వరిని చూడగలుగుతాం. లేకపోతే ప్రస్తుతం నడుస్తున్న తరం దాటితే వరి కూడా గట్టు దాటుతుంది. అప్పుడు పాడి సమస్య కూడా పెరుగుతుంది.



ముంపు కారణంగా రంగు మారిన ధాన్యం

# కూటమిలో కుమ్ములాట

- మూడు పార్టీలలో వర్గ విభేదాలు
- పట్టించుకోని అధినాయకత్వం

ప్రభాతవార్త చాట్రాయి: కూటమిగా ఏర్పడిన మూడు పార్టీలు రాష్ట్రంలో ఏకాభిప్రాయంతో పాలన సాగిస్తున్నప్పటికీ చాట్రాయి మండలంలో మాత్రం దానికి భిన్నంగా సాగుతోంది. మూడు పార్టీలల్లోనూ వర్గ విభేదాలు తారాస్థాయికి చేరుతున్నప్పటికీ జిల్లా అధినాయకత్వం మాత్రం పట్టించుకున్న దాఖలాలు లేవనే చెప్పాలి. ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ విషయానికి మండలంలో దాదాపుగా అన్ని గ్రామాలలో గ్రూపు తగాదాలు కొట్టొచ్చినట్లు కనపడుతున్నాయి. చాట్రాయి మండలంలో 18 గ్రామ పంచాయతీలు ఉండగా 15 గ్రామపంచాయతీలలో వర్గ పోరు స్పష్టంగా కనబడుతోంది. మంత్రి పార్థసారథి పలుమార్లు వర్గ విభేదాలపై హెచ్చరికలు జారీ చేసినప్పటికీ ఎక్కడ తగ్గుముఖం పట్టిన దాఖలాలు లేవు. నాయకులు బహిరంగంగానే విమర్శలు చేసుకునే పరిస్థితికి రావడంతో పార్టీ పరువు ఏమవుతుందో అని కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారు. ఇక జనసేన విషయానికొస్తే ఆ పార్టీలో కూడా మండలంలో వర్గపోరు చెప్పనలివి కాకుండా ఉంది. మండలానికి మండల పార్టీ అధ్యక్షుడు కూడా లేకపోవడంతో కనీసం రెండు నెలలకు మూడు నెలలకు జరగాల్సిన మండల పార్టీ సమావేశాలు కూడా జరగటం లేదు. దీంతో ఎవరికి వారే యమునా తీరే అన్న చందాన పార్టీ తయారయింది. ఈ పార్టీలు కూడా జిల్లా నాయకత్వం మండలాలపై దృష్టి సారించకపోవడంతో పార్టీ బలోపేతం అయ్యే అవకాశాలు కనపడకపోగా పార్టీలో ఉన్నవారే ఏమి చేయాలో ఆలోచనలో పడ్డారు. ఇక బిజెపి విషయానికి వస్తే ఒకప్పుడు చాట్రాయి మండలంలో క్రమశిక్షణతో ఉన్న పార్టీ ఇప్పుడు మూడు ముక్కలాటలా తయారయింది. పార్టీని గ్రామాలలో పెరగనీయకుండా కొందరు నాయకులు కష్టపడుతున్నట్టు తెలుస్తోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలనొచ్చి బీజేపీపై అభిమానంతో పార్టీలోకి వచ్చేందుకు కొందరు ప్రయత్నం చేస్తున్నప్పటికీ ఆ పార్టీలో ఉన్న వర్గ విభేదాలకు పార్టీలో చేరే వారు కూడా ముందుకు వచ్చే పరిస్థితి కనపడటం లేదు. పార్టీ నీ బలోపేతం చేయాలని జిల్లా నాయకత్వం చెబుతున్నప్పటికీ మండలంలో ఉన్న గ్రూపు తగాదాలను,వర్గ విభేదాలను ఆధిపత్య పోరును అరికట్టకపోవడంతో పార్టీ బలోపేతం అయ్యే అవకాశాలు కనబడటం లేదు. జిల్లా భారతీయ జనతా పార్టీ ఏదైనా కార్యక్రమం చేయాలని



సూచిస్తే గ్రూపులు వారిగా చేయటం అలవాటుగా మారుతుంది. పార్టీలో ఉన్న వారికి ఒకరు చూస్తే ఒకరకి పచ్చగడ్డి వేస్తే బొగ్గు మనే రీతిలో తయారయింది. దీంతో గతంలో పార్టీ మీద అభిమానం ఉన్నవారు కూడా ఈ గ్రూపులో ఎవరి మాట వినాలో తెలియక చాలామంది పార్టీకి దూరంగానే ఉంటున్నారు. ఒకప్పుడు చెట్టరాయి మండలంలో బిజెపి కార్యకర్తలు పదిమంది ఉన్న పటిష్టమైన పాత్ర పోషించే వారు. కానీ నేడు పార్టీపై అభిమానం ఉన్నవారు కూడా పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉండటం దురదృష్టకరమని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. పంచాయతీ ఎన్నికలు త్వరలో జరగనున్న నేపథ్యంలో ఈ పార్టీలలో ఉన్న వర్గ విభేదాలు ప్రతిపక్ష వైసిపికి మరింత మేలు జరిగే అవకాశాలున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. ఇప్పటికైనా మూడు పార్టీల అధినాయకత్వం వర్గ విభేదాలు గాడిలో పెట్టి పార్టీ పటిష్టతపై దృష్టి పెట్టాలని కార్యకర్తలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# గోదావరి క్రీడా సంబరాల పోటీల టీముల ఎంపిక ప్రారంభించాలి.


భీమవరం డిసెంబర్ 10 ప్రభాతవార్త : బుధవారం యంత్రాంగం ఆధ్వర్యంలో నిర్వహించే గోదావరి వివిధ శాఖల జిల్లా అధికారులతో గూగుల్ మీట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని శాఖల పాల్గోవాలన్నారు. ఈ క్రీడ పోటీలలో పాల్గొనేందుకు నమోదు చేసుకున్నారన్నారు. క్రికెట్, క్యారమ్స్, ఉద్యోగులు ఆసక్తి చూపారన్నారు. డివిజనల్ సంబంధిత సామాగ్రిని సిద్ధం చేసుకోవాలని



జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నుండి జిల్లా క్రీడా సంబరాల ఏర్పాట్లపై డిఆర్ఓ, ఆర్డీవోలు, ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ అధికారులు, ఉద్యోగులు ఉత్సాహంగా 3,300 మంది అధికారులు, ఉద్యోగులు టెన్నిస్ విభాగాలలో ఆడేందుకు ఎక్కువ మంది స్థాయిలో క్రీడా పోటీలకు క్రీడ మైదానాలను, ఆర్డీవోలను ఆదేశించారు. వివిధ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు టీముల ఎంపిక ప్రక్రియను ప్రారంభించాలన్నారు. క్రీడ పోటీల నిర్వహణ కమిటీ సభ్యులు క్రీడ పోటీల టీముల ఎంపిక, వివిధ పాఠశాలల, కళాశాలల నుండి క్రీడా సామాగ్రి సేకరణ పై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఈ పోటీలు సజావుగా జరిగేందుకు సమన్వయంతో పనిచేయాలని జాయింట్ కలెక్టర్ అధికారులను కోరారు. ఈ గూగుల్ మీట్లో డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, ఆర్డీవోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి, దాసిరాజు ఖతి బ్ కౌసర్ భానో, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పసుపు పువ్వులు అలంకరణలో అభయాంజనేయ స్వామి దర్శనం,

పెనుమంట్ర- ప్రభాతవార్త : మండలంలోని మార్టేరు జెడ్ వంతెన దగ్గర కొలువైయున్న కొలువైయున్న శ్రీ అభయాంజనేయ స్వామికి ఎంతో ప్రీతి ప్రా తకమైన మంగళవారం పసుపు పువ్వులు అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. అర్చకులు విజయ గోపాలచార్యులు ప్రత్యేక పూజలు చేశారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రసాదాలు స్వీ కరించారు. కమిటీ సభ్యుల్లో ఒకరైన కర్రి అచ్చుతామారెడ్డి మాట్లాడుతూ ప్రతి మంగళవారం స్వామివారిని ప్రత్యేక అలంకరణ చేస్తున్నామని భక్తులు పెద్ద ఎత్తున దర్శనం



చేసుకోవాలని కోరారు. అలాగే ఈ అలంకరణకు సహకరిస్తున్న భక్తులకు కమిటీ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# అగ్ని ప్రమాద బాధితులకు అండగా టీడీపీ నాయకులు

## బాధిత కుటుంబానికి పరామర్శ

తణుకు, డిసెంబర్ 10 (ప్రభాత వార్త) :తణుకు పట్టణ పరిధిలోని సజ్జాపురం 28వ వార్డులో బుధవారం తెల్లవారుజామున జరిగిన అగ్నిప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన బాధ్యత కుటుంబానికి తెలుగుదేశం పార్టీ నాయకులు అండగా నిలిచారు. ఆకుల రత్తయ్యకు చెందిన ఇంట్లో షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ఆదేశాల మేరకు కూటమి నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. తక్షణ సాయం కింద రూ. 15 వేలు ఆర్థిక సాయంతో పాటు నిత్యావసరాలను అందజేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మరో రూ. 10వేలు ఆర్థిక సాయం చేయగా రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిత్యావసరాలను అందజేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందించేలా



కృషి చేస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముసునూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మంత్రి వరాల జల్లు

ముసునూరు:డిసెంబరు:10 : రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారధి పర్యటనలో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రి లో పరిశీలించి వరాల జల్లు కురిపించారు. వైద్య సిబ్బంది కొన్ని సమస్యలు మంత్రి వర్యుల దృష్టికి తీసుకుని రాగా టాయిలెట్స్ రూమ్, పేషంట్ల కోసం వెయిటింగ్ హాల్ త్వరలో నిర్మిస్తామని మంత్రి తెలిపారు. మరియు ప్రహరీ గోడ సక్రముగా లేకపోడంతో పాముల బెడద ఎక్కువుగా ఉందని అదికూడా త్వరలో నిర్మిస్తామని, పాత భవనం తీసి కొత్త భవనం నిర్మాణం కోసం ఆలోచన చేస్తామన్నారు. ఆసుపత్రికి కావలసిన మౌలిక సదుపాయాలు సమకూరుస్తామన్నారు. . స్టాఫ్ అంతా కలిసి



సమన్వయంతో పని చేసి పేద ప్రజలకు సేవ చేయాలని వైద్య సిబ్బందికి మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# కూటమి పాలనలోఎన్నో విజయాలు సాధించాము.

## రూ 1.54. కోట్లతో నియోజకవర్గములో పలు అభివృద్ధి కార్యక్రమాలు - రాష్ట్ర మంత్రి కొలుసు పార్ధసారధి ...

నూజివీడు/ ముసునూరు/ ప్రభాత వార్త :నూజివీడు నియోజకవర్గం ముసునూరు మండలం ముసునూరు గ్రామంలో సి, సి, రోడ్లు, యాదవులు కమ్యూనిటీ, హాల్ , మరియు గుల్లపూడి గ్రామంలో సి, సి, రోడ్లు, శంకుస్థాపన చేసి విస్తృతంగా పర్యటించిన రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి. సుమారు. 43.లక్షల తో సి, సి రోడ్లు శంకుస్థాపన మరియు యాదవులు కమ్యూనిటీ హాల్ రూ. 20 లక్షల తో శంకుస్థాపన గుల్లపాడు గ్రామములో జల్జీవన్ మిషన్ రూ. 59లక్షల సుమారు, ,రూ. 32లక్షల.సి, సి, రోడ్లు గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి శ్రీకారం చుట్టారు. గ్రామంలో అనంతరం ప్రజల తో మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ ఏడాదిన్నర పాలనలోనే ఎన్నో విజయాలు సాధించామని, రానున్న రోజులు అన్ని మంచి రోజులేనని అన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాలు ప్రజలు మనోభావాలు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించటమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం లో రోడ్ల అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యతను ఇస్తున్నామని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం రెండు బ్యాలెన్సుగా ముందుకు సాగుతూ దేశంలో ఎక్కడ లేనివిధంగా పెద్దమొత్తంలో పెన్షన్లు ఇస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్నా క్యాంటీన్లను పునరుద్ధరించి కేవలం రూ 15 లకే మూడు పూటలూ కడుపునిండా భోజనం పెట్టి నిరుపేదలు ఆకలి తీర్చిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. తల్లికి వందనం అమలు చేసి, కుటుంబంలో ఎంతమంది ఉంటే అంతమందికి రూ 15వేల రూపాయలు చొప్పున అందిస్తున్నామని అన్నారు. డిఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయుల పోస్టులను నియమించామని అన్నారు. అన్నదాత సుఖీభవ రూ. 20 వేలు,రైతన్నా మీకోసం ద్వారా రైతులకు వ్యవసాయ సాగులో మెలుకవలు తెలియజేయడం. పింఛన్లు రూ. 4 వేలు పెంపు. మహిళలకు ఉచిత బసు.వికలాంగులకు రూ .6 వేలు, బెడ్ రెస్ట్ పేసేంట్లకు రూ. 15వేలు, డయాలసిస్ పేసెంట్లకు రూ. 10 వేలు అందిస్తున్న కూటమి ప్రభుత్వం అన్నారు. బహుళ జాతి సంస్థల రాకతో రూ. 16 లక్షల కోట్ల పెట్టుబడి తద్వారా



సుమారు. నిరుద్యోగ యువతకు సుమారు. 7 లక్షల ఉద్యోగ కల్పన దేశంలోనే నెంబర్ 1 నిలిసిన కూటమి ప్రభుత్వం అన్నారు. 3లక్షల ఇళ్ల నిర్మాణం. ఉచిత దీపం పథకం. ఇలా పలు అభివృద్ధి సంక్షేమంలో కూటమి ప్రభుత్వం ఎంతో ప్రగతి సాదించిదన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు రఘు, డేలారం, గణేష్, ప్రసాద్, కూటమి నాయకులు,డివిజనల్ అధికారులు తహశీల్దారు, వివిధ శాఖల అధికారులు, సచివాలయ ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి



మొగల్తూరు డిసెంబర్ 10 ( ప్రభాతవార్త) మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో 19 సంవత్సరాల నుండి పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మొగల్తూరు మండల మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రోగ్రాం ఆఫీసర్, ఎంపీడీవో సిహెచ్ త్రిశూలపాణికి బుధవారం యూనియన్ సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాడేసు విధానం రద్దు చేయాలని, మండల స్థాయిలో బదిలీ సౌకర్యం కల్పించాలని, ఎన్ఎంఎంఎస్ యాప్ నందు కూలీల హాజరు, హెడ్ కౌంటింగ్ అప్లోడ్ సర్వర్ లోపాలను సకాలంలో సరిదిద్దాలని, కూలీల బకాయిలు వెంటనే చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమమునకు సంఘ ప్రతినిధులు వి గంగా, పి నారాయణమూర్తి, కేపీ రాజు, టి వెంకటేశ్వరరావు, గుడాల వెంకటేశ్వరరావు, టి జయరాం, ఎం సురేష్, ఎస్ నాగరాజని, తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నిలిపివేయాలి -మాజీ మంత్రి చెరుకువాడ



పెనుమంట్ర–ప్రభాతవార్త :వైద్య కళాశాలల ప్రైవేటీకరణను కూటమి ప్రభుత్వం తక్షణ నిలుపుదల చేయాలని మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని బ్రాహ్మణ చెరువు సాయినాథ్ కళ్యాణ మండపంలో జరిగిన సంతకాల సేకరణ ముగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆచంట నియోజవర్గ మాజీ శాసనసభ్యులు చెరుకువాడ శ్రీ రంగనాథరాజు మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆచంట నియోజకవర్గం ప్రజలతో 72 వేల సంతకాలు తీసుకొని వాటిని జిల్లా వైయస్సార్ పార్టీ కార్యాలయానికి పంపించినట్లు తెలిపారు. వైద్యం పేద, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండాలని రాష్ట్రంలో ఆరోగ్య సేవలకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చిన నాయకుడు డా. వైయస్ రాజశేఖర్ రెడ్డి అని వారు పేర్కొన్నారు. ఆయన అడుగుజాడల్లోనే జగన్ మోహన్ రెడ్డి నడుస్తూ, గతంలో కనుమరుగైన 108 అంబులెన్స్ సేవలను పునరుద్ధరించి ప్రతి పల్లె, ప్రతి మారుమూల ప్రాంతానికి అందుబాటులోకి తెచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డిదేనని వారు అన్నారు. మనుషులకే కాదు, పశువుల కోసం కూడా అంబులెన్స్ వాహనాలు ఏర్పాటు చేసిన ప్రత్యేక తీరు కూడా జగన్మోహన్ రెడ్డి పాలనకే చెందినదని పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గం నుండి 60 – 71 వేల సంతకాలు సేకరించగా, విద్యార్థులు, రైతులు, వివిధ రాజకీయ పార్టీలు చెందినవారు కలిసి ఈ ఉద్యమంలో భాగమయ్యారు. ఒక నెలలో పెన్షన్లకు పంచిపెట్టే ఖర్చుతో ప్రభుత్వ మెడికల్ కాలేజీలు అభివృద్ధి చెయ్యవచ్చని సమావేశంలో ప్రత్యేకంగా ఉదహరించారు. కోటికి పైగా సంతకాలు సేకరించి ప్రజా సంకల్పాన్ని ప్రభుత్వానికి చేరవేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా నిలిచింది.

## జర్నలిస్ట్ కుక్కల రవికుమార్‌కు పితృవియోగం



పెనుమంట్ర–ప్రభాతవార్త :మండలంలోని భట్లమగటూరు గ్రామానికి చెందిన వైద్యులు, స్థానిక సూర్య పత్రిక జర్నలిస్ట్ కుక్కల రవికుమార్ తండ్రి కుక్కల బాల్యాద్రి (70) బుధవారం మృతి చెందారు. మెదడులో నరాలు చిట్లడం వల్ల సోమవారం తణుకు ఆసుపత్రి లో కోమా లో ఉన్న ఆయన ఉదయం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయనకు భార్య, నలుగురు కుమారులు ఉన్నారు. పెద్ద కుమారుడు రవి జర్నలిస్ట్ గా, వీడియో, ఫోటో గ్రాఫర్ గా పని చేస్తున్నారు. ఈ సంగతి తెలిసిన పలువురు రాజకీయ, ఉద్యోగ, ప్రముఖులు తమ సంతాపం వ్యక్తం చేశారు.

## విద్యార్థులకు టెన్త్ స్టడీ మెటీరియల్ పంపిణీ



అత్తిలి /గణపవరం– డిసెంబర్ 10( ప్రభాత వార్త ):యుటిఎఫ్ జిల్లా నాయకుడు హెూత ఆంజనేయులు ఆర్థిక సౌజన్యం తో గణపవరం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులు లకు యుటిఎఫ్ 10 క్లాస్ మోడల్ క్వశ్చన్ బుక్ లెట్లను గణపవరం మండల విద్యాధికారి ఎం. బాలయ్య ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు తోట అప్పారావు గ, హెూత ఆంజనేయులు ,ఎం ఎస్ ఎల్ ఎస్ ఎస్ నారాయణ, ఉన్నత పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## తల్లికి వందనం నిధుల కొరకు చిన్నారుల ఎదురుచూపు




వేలేరుపాడు, డిసెంబర్ 10, ప్రభాత వార్త : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా గతంలో తల్లికి వందనం పథకాన్ని అమలు చేసింది. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం పథకాన్ని అమలు చేశారు. నిధులు జమ జరిగిన ప్రతి కుటుంభం సంతోషం వ్యక్తం చేశారు. రెండో విడతలోను నిధులు జమ జరిగింది. ఇదంతా బాగానే ఉన్నప్పటికీ వేలేరుపాడు మండలంలోని చాలామంది విద్యార్థులకు నిధులు విడుదల జరగలేదు. ఒక్క కేజీబీవీ పాఠశాలలోనే 99 మంది విద్యార్థునులకు నిధులు జమ జరగలేధంటే ఆశ్చర్యం వ్యక్తం అవుతుంది. అర్హుల డేటాలో పేర్లు ఉన్నప్పటికీ ఇప్పటికీ డబ్బులు జమ కాలేదు. ఈ పాఠశాలలోనే పేద కుటుంబాలకు సంబంధించిన విద్యార్థులే ఎక్కువగా విద్యనభ్యసిస్తూ ఉన్నారు. నిధులు జమ కోసం వెయ్యి కళ్లతో ఎదురుచూస్తూ ఉన్నారు విద్యార్థులు. విద్యార్థుల తల్లిదండ్రులు గ్రీవెన్స్ లోను నిధులు జమ జరగలేదని అర్జీలు ఇవ్వడం కూడా జరిగిందని తల్లిదండ్రులు తెలియజేశారు. మండల విద్యాశాఖ అధికారులను వివరాలు అడగగా అర్హుల జాబితాలో విద్యార్థుల పేర్లు ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేస్తే ఎటువంటి సమస్య లేకుండా 99 మందితో పాటు పెండింగ్లో ఉన్నవారికి జమవుతాయని తెలియజేశారు . తల్లికి వందనం పథకం అమలు చేసి చాలా నెలలు గడిచిపోతుందని ఇంకెన్నాళ్లు ఎదురు చూడాలని విద్యార్థుల తల్లిదండ్రుల పరిస్థితిని అర్థం చేసుకొని త్వరితగతిన ఎటువంటి సమస్యలు లేకుండా నిధులు విడుదల చేయాలని తల్లిదండ్రులు విద్యార్థులు కోరుచున్నారు.

## తహసిల్దార్ కార్యాలయం ఎదుట సిపిఐ నిరసన




వేలేరుపాడు, డిసెంబర్ 10,ప్రభాత వార్త : ధాన్యం, పత్తి మొక్కజొన్న తదితర పంటలకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ప్రకటించి కొనుగోలు చేయాలని,భూమిలేని కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఐ నాయకులు బుధవారం నిరసన వ్యక్తం చేసి వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. రైతులకు సరైన గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. వ్యవసాయ అప్పుల బాధలతో ఆత్మహత్య చేసుకున్న ప్రతి రైతు కుటుంబానికి 10 లక్షలు ఎక్స్గ్రేసియా చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎండి మునీర్, రాష్ట్ర సమితి సభ్యులు కారం దారయ్య, మండల కార్యదర్శి బాడిశ రాము తదితరులు పాల్గొన్నారు.

## కే.జీ.ఆర్.ఎల్ ఫార్మసీ కళాశాలలో హార్ట్‌ఫుల్‌నెస్ మెడిటేషన్ శిబిరం



భీమవరం డిసెంబర్ 10 ప్రభాతవార్త :భీమవరం హార్ట్‌ఫుల్‌నెస్ మెడిటేషన్ సెంటర్ ఆధ్వర్యంలో విద్యార్థుల్లో మానసిక ఆరోగ్యం, ఏకాగ్రత, భావనీయ స్థిరత్వం పెంపొందించే లక్ష్యంతో మెడిటేషన్ శిబిరం కే.జీ.ఆర్.ఎల్ ఫార్మసీ కళాశాల లో జరిగింది.హార్ట్‌ఫుల్‌నెస్ సెంటర్ ట్రైనర్లు విద్యార్థులకు ధ్యానం, శ్వాస సాధన, మైండ్ రీలాక్సేషన్, పాజిటివ్ ఎనర్జీ మెడిటేషన్ వంటి పద్ధతులను ఆచరణాత్మకంగా నేర్పించారు. రోజువారీ జీవితంలో ధ్యానం ప్రాముఖ్యత, ఒత్తిడి నియంత్రణ, చదువులో ఏకాగ్రత పెంపొందించే మార్గాలపై విద్యార్థులకు మార్గదర్శనం అందించారు.కళాశాల డైరెక్టర్ డా. కవల నాగేశ్వరరావు మాట్లాడుతూ మెడిటేషన్ శిబిరాలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం, మానసిక ప్రశాంతత, ఆత్మవిశ్వాసం పెంపొందించడంలో ఎంతో సహాయపడతాయని చెప్పారు. విద్యార్థులు కూడా ఈ శిబిరాన్ని ఎంతో ఆసక్తిగా స్వాగతించారు. ఈ ధ్యాన శిబిరంలో డైరెక్టర్ డా.కవల నాగేశ్వరరావు , ప్రిన్సిపాల్ డా.డి రాఘవ , అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## మానవత్వపు విలువలు కాపాడుతూ సాంకేతిక ప్రగతితో యువత ముందుకు సాగాలి!




భీమవరం డిసెంబర్ 10 ప్రభాతవార్త దేశంలో ప్రతి ఒక్కరూ మానవత్వపు విలువలు కాపాడుతూ సాంకేతిక ప్రగతితో ముందుకు సాగాలని సీనియర్ ఐపీఎస్ ఆఫీసర్, రిటైర్డ్ తెలంగాణ స్టేట్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ వి సత్యనారాయణ పేర్కొన్నారు. వరల్డ్ హ్యూమన్ రైట్స్ డే బి2025 నీ పురస్కరించుకొని కళాశాలలోని బోర్డ్ ఆఫ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ త్రు ఎడ్యుకేషన్ (బి సి డి ఈ) ఉన్నత భారత్ అభియాన్, కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ సంయుక్త ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. బి సి డి ఈ కన్వీనర్ డాక్టర్ కే ఎం గణేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఐజి వి సత్యనారాయణ ఐపీఎస్ మాట్లాడుతూ విద్యార్థులు తమ చదువుకే పరిమితం కాకుండా దేశంలో సాంకేతిక ప్రగతి ఏ విధంగా జరుగుతుంది ప్రపంచ దేశాల్లో ఏవిధంగా సాగుతుంది ప్రగతి ఏ విధంగా జరుగుతుంది, ఇరిగేషన్, ఎలక్ట్రికల్, విద్యుత్ రంగాలలో ప్రగతి ఏ ఏ విధంగా ముందుకు వెళుతుంది వంటి పరిశోధనాత్మక ఆలోచనలతో చదువు సాగితే ఆ విద్యార్థి ఉన్నత శిఖరాలు అధిరోహించడమే కాకుండా విద్య యొక్క విలువలు, మానవీయ విలువలు అధ్యయనం చేయగలరని నొక్కి చెప్పారు. విజ్ఞానం, సాంకేతిక ప్రగతి తోనే చెడు విధానాలను చెడు సంప్రదాయాలను అరికట్టగలమని ఆయన స్పష్టంగా పేర్కొన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు మాట్లాడుతూ యువత చదువుతో పాటు విలువలు పెంపొందించుకోవాలని సూచించారు. సహచర విద్యార్థులను స్నేహ పూర్వకంగా భావిస్తూ గురువులను గౌరవిస్తూ ర్యాగింగ్ వంటి దురాచారాలకు దూరంగా ఉంటూ ఉత్తమ విద్యార్థిగా ఎదగాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో బి సి డి ఈ కోఆర్డినేటర్ డాక్టర్ కెఎం గణేష్ మాట్లాడుతూ విద్యార్థుల్లో హ్యూమన్ రైట్స్ పై అవగాహన కల్పించేందుకు కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు చెప్పారు.


## చెత్త రాజకీయాలను గాడిలో పెడుతున్న....

## ఎమ్మెల్యే నాయకర్

### తెల్లవారుజామునుండే చెత్త తొలగింపునకు హాజరు

### కమిషనర్కు ఘాటైన హెచ్చరిక






ప్రభాతవార్త నరసాపురం : చెత్త తొలగించడం విషయంలో ఎవరు నిర్లక్ష్యంగా వ్యవహరించిన తీవ్ర పరిణామాలకు దారితీస్తుందని ప్రభుత్వ విప్పు ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ హెచ్చరించారు. వెంటనే సెలవు పెట్టి వెళ్లిపోవాలని కోరారు. నరసాపురాన్ని శాంతం పాడు చేయడమే మీ లక్ష్యమా అని ప్రశ్నించారు. చెత్త తొలగించే వాహనాలను వెనక్కి ఎందుకు పంపాలని అడిగారు. ఎక్కడ చెత్త వెయ్యమని ఆదేశాలు ఇచ్చేంతవరకు చెత్తను తొలగించి అన్ని వీధులు శుభ్రంగా ఉంచాలని కోరారు. చెత్తకు కూడా రాజకీయ నడుపుతున్నది ఇక్కడేనని చెత్త వేసేందుకు కంపోస్ట్ యాడ్ స్పష్టం అయ్యేవరకు ప్రత్యామ్నాయని చూడాలని దీనికి ఎవరైనా రాజకీయాలు చేస్తే వారి గుమ్మాల్లో వేయండి అని హెచ్చరించారు. 15 సచివాలయ సిబ్బంది కూడా బాధ్యులవుతారు అన్నారు. ముందుగా హెచ్చరించినట్లుగానే ఆయన బుధవారం తెల్లవారుజాము నుండి చెత్త తొలగింపులో నిమగ్నమయ్యారు. ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఆయన స్వయంగా చెత్త తీసి శ్రమదానం చేశారు. త్వరలోనే చెత్త సమస్యను పూర్తిగా పరిష్కరిస్తామని కోరారు.

## కోటి సంతకాల సేకరణకు అనూహ్య స్పందన




తణుకు, డిసెంబర్ 10(ప్రభాత వార్త) : ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేయొద్దంటూ కోటి సంతకాల కార్యక్రమంలో ప్రజలు వెల్లువలా వచ్చి సంతకాలు చేశారని చంద్రబాబు సర్కారుకు దిగి రావాల్సిందేనంటూ మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు ధ్వజమెత్తారు. సంతకాల కోసం వేసిన శిబిరాలకు మహిళలు, విద్యార్థులు, పెద్దలు సైతం స్వచ్ఛందంగా వచ్చి సంతకాలు చేశారని స్పష్టం చేశారు. తణుకు వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో బుధవారం కోటి సంతకాల కార్యక్రమంలో భాగంగా ప్రజలు చేసిన సంతకాల పత్రాలను భీమవరం ర్యాలీగా తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య కళాశాలలు ప్రభుత్వం నడిపితేనే పేదలకు నాణ్యమైన వైద్యం ఉచితంగా అందుతుందని అన్నారు. వైద్య సీట్లు సైతం ఉచితంగానే అర్హులైన పేదలందరికీ చేరువఅవుతాయని, ప్రైవేటుపరం అయితే లక్షలాది రూపాయిలు వెచ్చించి మెడికల్ సీట్లు కొనుక్కోవాల్సిందేనని ప్రజలు గ్రహించే సంతకాలు చేశారని అన్నారు. ప్రజలు చేసిన ప్రతి సంతకాన్ని డేటా ఆపరేటర్స్‌తో అవన్నీ పూర్తిస్థాయిలో డిజిటలైజేషన్ చేసి లిస్టు ప్రకారం పంపించామని చెప్పారు. ప్రతి నియోజకవర్గానికి 60వేలు టార్గెట్ అయితే తణుకు నియోజవర్గంలో 80235 సంతకాలు చేసి ప్రజలు తమ అభిప్రాయాన్ని వెల్లడించారన్నారు. ప్రజాభిప్రాయంతో చంద్రబాబు సర్కారు దిగి రావాల్సిందేనని హెచ్చరించారు.

## ముగిసిన ఫిట్ ఇండియా జిల్లా పోలీసు క్రీడా పోటీలు



భీమవరం డిసెంబర్ 10 ప్రభాతవార్త :ఫిట్ ఇండియా కార్యక్రమంలో భాగంగా పశ్చిమగోదావరి జిల్లా పోలీసు విభాగం ఆధ్వర్యంలో, పోలీసు సిబ్బందిలో శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం, జట్టు ఐక్యతను పెంపొందించాలనే లక్ష్యంతో నిర్వహించిన పోలీస్ క్రికెట్ లీగ్ పోటీలు ఘనంగా ముగిశాయి. భీమవరం డిఎన్నార్ కళాశాల క్రికెట్ మైదానంలో బుధవారం నాడు నిర్వహించిన ఈ క్రీడా పోటీలు పోలీసు సిబ్బందిలో అపూర్వ ఉత్సాహాన్ని నింపాయి.టోర్నమెంట్‌లో జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లు, విభాగాల ప్రతినిధులతో ఏర్పడిన జట్లు పరస్పర క్రీడాస్ఫూర్తితో పోటీపడి, అభిమానులను ఆకట్టుకునే ప్రదర్శనలు ఇచ్చాయి.బుధవారం జరిగిన ఫైనల్ మ్యాచ్ అత్యంత ఉత్కంఠభరితంగా సాగి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి ఆధ్వర్యంలోని ఎస్పీ ఎలెవన్ టీమ్, తాడేపల్లిగూడెం సబ్ డివిజన్ టీంపై అద్భుత విజయం సాధించి విజేతగా నిలిచింది. ఫైనల్ మ్యాచ్ అనంతరం జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మిమాట్లాడుతూ పోలీస్ సంక్షేమం కేవలం విధుల పరమైన సౌకర్యాలకే కాకుండా, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించటంతో కూడి ఉంటుంది. ఇలాంటి క్రీడా కార్యక్రమాలు సిబ్బందిలో ఒత్తిడిని తగ్గించి, నాయకత్వం, పరస్పర గౌరవం, జట్టు భావనను పెంపొందిస్తాయి. ఇవి చివరికి ప్రజలకు మరింత సమర్థవంతమైన, స్నేహపూర్వకమైన పోలీసు సేవలుగా రూపాంతరం చెందుతాయి అని పేర్కొన్నారు. ఈ టోర్నమెంట్ నిర్వహణలో భాగంగా క్రికెట్‌తో పాటు ఇతర క్రీడా శాఖల ద్వారా కూడా పోలీసు సిబ్బందిలో ఆరోగ్య అవగాహనను పెంపొందించడంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఎస్పీ తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి క్రీడా కార్యక్రమాలను నిరంతరంగా నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) వి. భీమారావు , నర్సాపురం డీఎస్పీ జి. శ్రీ వేద , జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ కె.వి.వి.ఎన్ సత్యనారాయణ , ఆర్మ్డ్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ కె.వెంకట్రావు, భీమవరం టూ టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీ జి. కాళీ చరణ్ , రూరల్ ఇన్స్పెక్టర్ బి.శ్రీనివాసరావు , తాడేపల్లిగూడెం గూడెం టౌన్ ఇన్స్పెక్టర్ ఆది ప్రసాద్, పెనుగొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్.విజయ్ కుమార్ , జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది, క్రీడాకారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జిల్లాలో ఏపీ టెట్ పరీక్షలు ప్రారంభం



భీమవరం డిసెంబర్ 10 ప్రభాతవార్త : జిల్లాలో ప్రారంభమైన ఎపిటెట్ పరీక్షలు సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి బుధవారం భీమవరం విష్ణు కాలేజీలోని టెట్ పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఏపీ టెట్ 2025 పరీక్షలు ముందుగా ప్రకటించిన విధంగా బుధవారం నుండి ప్రారంభమయ్యాయని, భీమవరం, తాడేపల్లిగూడెం, నరసాపురం కేంద్రాలలోని 8 సెంటర్లలో 12,985 మంది అభ్యర్థులు టెట్ పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈరోజు 10వ తేదీ నుండి ఈ నెల 21 వ తేదీ వరకు టెట్ ఎగ్జామ్స్ జరుగుతాయని తెలిపారు. వీటికి సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు ముఖ్యంగా పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. అలాగే 144 సెక్షన్ కూడా విధించడం జరిగిందని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద త్రాగునీరు, టాయిలెట్స్, మెడికల్ క్యాంపులు, చుట్టుపక్కల శానిటేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈరోజు మొదలుకొని ఈనెల 21వ తేదీ వరకు 12,985 మంది అభ్యర్థులు జిల్లాలో ఏర్పాటు చేసిన 8 సెంటర్ లలో ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా ఎడ్యుకేషన్, పోలీస్, రెవిన్యూ శాఖలు చర్యలు తీసుకోవడం జరిగింది అని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు.

## మానవ హక్కులను గౌరవించాలి



భీమవరం డిసెంబర్ 10 ప్రభాతవార్త :"ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ 1948 డిసెంబరు 10న మానవ హక్కులపై సార్వత్రిక ప్రకటనను స్వీకరించడం జరిగిందని, 1950 డిసెంబరు 10 నుండి మనదేశంలో మానవ హక్కుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని, స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం మానవ హక్కుల పునాదులని, ప్రతీ ఒక్కరూ మానవ హక్కులను గౌరవించాలని, మానవ హక్కులకు భంగం కలిగితే జాతీయ, రాష్ట్ర మానవ హక్కుల కమీషన్ ను సంప్రదించవచ్చని" భీమవరం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) ఎం.సుధారాణి అన్నారు. బుధవారం మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా వీరవాసరం గ్రామ సచివాలయం–1 లో నిర్వహించిన న్యాయ అవగాహనా సదస్సుకు న్యాయమూర్తి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ "డిసెంబర్ 13న భీమవరం అన్ని కోర్టుల ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని, పెండింగ్ లో వున్న అన్ని సివిల్ కేసులు, రాజీ కాదగ్గ క్రిమినల్ కేసులు, మోటార్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ కేసులు, వివాహ సంబంధ తగవులు, ప్రాంశరీ నోటు బాకీ కేసులు, మనోవర్తి, గృహహింస కేసులు, తదితర కేసులన్నీ ఈ జాతీయ లోక్ అదాలత్ లో రాజీ చేసుకోవచ్చని, ఏళ్ళ తరబడి పెండింగులో వున్న కేసులు రాజీ చేసుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని" అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు యేలేటి యోహాను (న్యూటన్), ఎంపీడీఓ కె.వైభావతి, గ్రామ సర్పంచి చికిలే మంగతాయారు, ప్యానల్ న్యాయవాది పి.అంబేద్కర్, సబ్ ఇన్స్పెక్టర్ ఎం.రామ్ కుమార్, డిప్యూటీ తహసిల్దార్ నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి కె.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఐడిబిఐ బ్యాంకు సహకారంతో..!

### పాఠశాలకు కంప్యూటర్ సామాగ్రి పంపిణీ,



జీలుగుమిల్లి, డిసెంబర్–09, ప్రభాతవార్త: మండలంలోని ములగలంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఐ డి బి ఐ బ్యాంకు వారి సౌజన్యంతో కంప్యూటర్, కలర్ ప్రింటర్, కంప్యూటర్ టేబుల్స్, చైర్స్, సౌండ్ సిస్టం, బీరువా మొదలైన వస్తువులు వితరణ చేయడం చేయడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి ప్రసాద్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐడిబిఐ బ్యాంకు పాఠశాలకు కంప్యూటర్ సామాగ్రి అందించడం అభినందనీయం అన్నారు. అంతేకాకుండా ఐడిబిఐ బ్యాంక్ అందిస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఐ డి బి ఐ రీజినల్ జి ఎం కన్వ దబ్ దాస్, సూర్య సంస్థల అధినేత ఈడ శ్రీనివాసరావు, జంగారెడ్డిగూడెం ఐడిబిఐ మేనేజర్ సిహెచ్ సునీల్ కుమార్, పూర్వ విద్యార్థులు ఈడ రామకృష్ణ, చిన్ని నాగరాజు, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, ఉపాధ్యాయే తర సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


## కోటిసంతకాల ఉద్యమానికి ఆచంట ప్రజల భారీ మద్దతు



పోడూరు, డిసెంబర్ 10,ప్రభాత వార్త: మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా జరుగుతున్న కోటి సంతకాల సేకరణలో ఆచంట నియోజకవర్గం విశేష స్పందనను నమోదు చేసింది. పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు బుధవారం మాజీ మంత్రి చెరుకువాడ శ్రీ రంగనాథ రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన సంతకాల సేకరణ కార్యక్రమంలో లక్ష్యాన్ని మించి మొత్తం 70,114 సంతకాలు లభించాయి. ఈ సందర్భంగా చెరుకువాడ రంగనాథరాజు మాట్లాడుతూ రైతులు, మహిళలు, విద్యార్థులు, యువతతో పాటు అన్ని వర్గాల ప్రజలు తీవ్రంగా స్పందించి ఉత్సాహంగా సంతకాలు చేసినట్టు వెల్లడించారు. "నియోజకవర్గానికి నిర్ణయించిన 60 వేల లక్ష్యాన్ని దాటుకుని 70,114 సంతకాలు సేకరించడం ప్రజల ఆత్మీయతకు మరియు ప్రభుత్వంపై నెలకొన్న అసంతృప్తికి నిదర్శనం" అని ఆయన అన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయం ప్రజావ్యతిరేకమని, ప్రజలు ఇక కూటమి ప్రభుత్వ విధానాలను సహించబోమని ఈ సంతకాల మోత వ్యక్తం చేస్తోందని వ్యాఖ్యానించారు. నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళీకృష్ణ రాజు మాట్లాడుతూ ఈ భారీ సంతకాల సేకరణ ప్రజలు కూటమి ప్రభుత్వంపై ఉన్న నిరాశ, అసంతృప్తికి ప్రత్యక్ష సాక్ష్యం. ప్రజలు ఓటేసి మోసపోయామని స్పష్టంగా చెబుతున్నారని అన్నారు. సేకరించిన సంతకాలను భీమవరం జిల్లా పార్టీ కార్యాలయానికి తరలించినట్టు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు ఖండవల్లి వాసు, మండల పార్టీ కన్వీనర్ గూడూరు దేవేంద్రుడు, జక్కం చెట్టి చంటి, పిల్లి నాగన్న, నల్లిమిల్లి బాబిరెడ్డి, కర్రీ సుభాషిని, వేణుబాబు, కర్రీ వాసిరెడ్డి, సబ్బెతి సుమంగళి, పోతుమూడి రామచంద్రరావు, పెనుమచ్చ విశ్వనాథరాజు, తేతలి సుధీర్ రెడ్డి, కొవ్వూరి చిన్నారెడ్డి, వాసంశెట్టి కిరణ్, చింతపల్లి గురు ప్రసాద్, ఇళ్ల లక్ష్మీ చంద్రిక, సి.హెచ్. పూర్ణిమ, గుడాల చంటి, ముదునూరి నాగరాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

## రైతు విత్తన శుద్ధి తప్పనిసరిగా చేయాలి

### - మండల వ్యవసాయ అధికారి శివశంకర్



చాట్రాయి, డిసెంబర్ 10, ప్రభాతవార్త : రైతులు రబీ సేజనకు గాను మొక్కజొన్న పంట సాగు చేస్తున్నందున విత్తన శుద్ధి తప్పనిసరిగా చేయాలని మండల వ్యవసాయ అధికారి శివశంకర్ చెప్పారు. బుధవారం ఆరుగొలను పేట గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ ఒక కిలో విత్తనానికి మూడు గ్రాములు మాన్ కో జబ్ లేదా థైరాం లేదా కాప్టన్ ద్వారా విత్తన శుద్ధి చేసుకున్నట్లయితే లేత దశలో మొక్కలు తెగుళ్లు బారి నుండి కాపాడుకోవచ్చు అని చెప్పారు. పొటాషియం, నైట్రేట్ ఒక శాతం ద్రావణాన్ని పిచికారి చేయడం మంచిదని చెప్పారు. జింకు లేక ఇనుము లోపం ఉన్నట్లయితే జింక్ సల్ఫేట్ రెండు గ్రాములు కలిపి పిచికారి చేయాలని అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఇజ్జి గాని వెంకటేశ్వరరావు, పుచ్చకాయల సత్యనారాయణరెడ్డి, చీపు వెంకటేశ్వరరావు, ఈడా శ్రీనివాసరావు పలువురు రైతులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పరీక్షలతో

### కుటుంబాలను కాపాడుకోండి.



అత్తిలి– ప్రభాతవార్త : :క్యాన్సర్ వంటి ప్రమాదకరమైన జబ్బుల నుండి బయటపడాలంటే ప్రాథమిక దశలోనే గుర్తించడం ఒకటే మార్గమని లైన్స్ జిల్లా గవర్నర్ ఎన్ వి ఎస్ ఎస్ పాపారావు నాయుడు అన్నారు. అత్తిలి లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి వారు ఏర్పాటు చేసిన ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని ఆరవల్లి గ్రామం లో జిల్లా గవర్నర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పాపారావు నాయుడు మాట్లాడుతూ లైన్స్ సంస్థ ద్వారా పాలకొల్లు, నిడదవోలు లైన్స్ ఆసుపత్రిల ద్వారా విశేష సేవలు అందిస్తున్నామని తెలిపారు.



# శరద్ పవార్ నివాసంలో రాహుల్, ప్రియాంకను కలిసిన సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్10:**ఢిల్లీలో రాజ్యసభ సభ్యుడు,సీనియర్ నాయకులు శరద్ పవార్ నివాసంలో ఏర్పాటు చేసిన ప్రైవేటు కార్యక్రమానికి ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ,ఎంపీ ప్రియాంకగాంధీని మర్యాదపూర్వకంగా సిఎం రేవంత్‌రెడ్డి కలిశారు. బుధవారం మధ్యాహ్నం తర్వాత ఉస్మానియా విశ్వవిద్యాలయంలో మౌలిక వసతులు,అభివృద్ధి కోసం రూ.1000 కోట్ల నిధుల ప్రకటన కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం నేరుగా శంషాబాద్ ఏయిర్‌పోర్టుకు వెళ్లి అక్కడి నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు.

# పేదలకు వైద్య సాయం రూ.1,685 కోట్లు

## రేవంత్ సర్కార్ సరికొత్త రికార్డు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధిహైదరాబాద్, డిసెంబర్10:** సీఎం రిలీఫ్ ఫండ్ విషయంలో రేవంత్ రెడ్డి సారథ్యంలోని తెలంగాణ సర్కార్ సరికొత్త రికార్డును సృష్టించింది. గత రెండేళ్లలో పేద, మధ్యతరగతి ప్రజలకు వైద్య సాయాన్ని మరింత విస్తృతం చేసింది. 2014-2024 మధ్య కాలంలో సంవత్సరానికి సగటున రూ.450 కోట్లు సాయం అందించగా, గత రెండేళ్లలో సంవత్సరానికి సగటున రూ.850 కోట్లు సహాయం పంపిణీ చేయడం విశేషం. రాష్ట్ర వ్యాప్తంగా 3,76,373 మంది లబ్దిదారులకు రూ.1,685,79 కోట్ల ఆర్థిక సాయం అందజేశారు.అందులో లెటర్ ఆఫ్ క్రెడిట్ (లివీది) ద్వారా 27,421 కేసులకు గాను రూ.533.69 కోట్లు, రీయింబర్స్‌మెంట్ 3,48,952 కేసులకు గాను రూ.1,152.10 కోట్లను పంపిణీ చేసి సరికొత్త చరిత్ర సృష్టించారు. సీఎంఆర్‌ఎఫ్ రెండు ప్రధాన పద్ధతుల్లో పని చేస్తోంది. అందులో మొదటిది నిర్దిష్ట ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిమ్స్, ఎంఎన్‌జె క్యాన్సర్ హాస్పిటల్, ప్రభుత్వ ఈఎన్‌టీ హాస్పిటల్ వంటి, ఆసుపత్రులలో చికిత్స పొందేందుకు ఇచ్చే ఎల్‌ఓసి ఇందులో చూపిన మొత్తం మేరకు రోగి ఎటువంటి డబ్బు చెల్లించాల్సిన అవసరం లేకుండా చికిత్స పొందవచ్చు. రెండోది రీయింబర్స్మెంట్ పాలసీ, ఇందులో ఏదైనా ఆసుపత్రిలో (ప్రభుత్వ, ప్రైవేట్) చికిత్స పొంది, బిల్లులు చెల్లించిన తర్వాత, ఖర్చు చేసిన మొత్తంలో కొంత భాగాన్ని తిరిగి చెల్లించవలసిందిగా సిఎంఆర్‌ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రభుత్వం దరఖాస్తును పరిశీలించి, ఆమోదించిన మొత్తానికి చెక్ జారీ చేస్తారు.

ఇటీవల సిఎం రిలీఫ్ ఫండ్‌లో దళారుల మోసాలకు చెక్ పెట్టేందుకు పూర్తిగా ఆన్‌లైన్ విధానాన్ని తీసుకొచ్చిన విషయం తెలిసిందే. లబ్దిదారుల ఆధార్ వెరిఫికేషన్ జరిపి, చెక్‌లపై లబ్దిదారుని పేరు,బ్యాంక్ అకౌంట్ నెంబర్‌ను ప్రింట్ చేస్తున్నారు. దరఖాస్తుదారుడు తప్పనిసరిగా తెలంగాణకు చెందిన వారై ఉండాలని నిబంధన పెట్టారు. లబ్దిదారుల వార్షిక కుటుంబ ఆదాయం రూ.1.60 లక్షలు మించకుండా తెల్ల రేషన్ కార్డు కలిగిన వారై ఉండాలి.

# స్థూల ఉత్పత్తిపై చంద్రబాబువి పచ్చి అబద్ధాలు

## తలసారి ఆదాయంలో ఎపి 18వ స్థానంలో ఉంది

## వైసిపి మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి




**హైదరాబాద్, డిసెంబరు 10,ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర పూర్తైనా కూడా ఇంకా గతం గురించే మాట్లాడుతున్నారని వైఎస్సార్సీపీ నేత, మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ ఆర్థిక స్థితిపై చేసిన అంకెల గారడీపై బుధవారం హైదరాబాద్ ప్రెస్‌క్లబ్లఒ బుగ్గన మాట్లాడారు. "ఏడాదిన్నర అయినా కూడా ఇంకా గతం గురించే మాట్లాడుతున్నారు. ఆర్థిక వ్యవస్థ విధ్వంసం అయ్యింది అని చంద్రబాబు వ్యూహాత్మకంగా చెప్పారు. ఆదాయం, స్థూల ఉత్పత్తిపై చంద్రబాబు పచ్చి అబద్ధాలు చెప్పారు. 2014-19 బాబు హయాంలో కేంద్రానికి 4.45 శాతం ఇస్తే.. వైఎస్సార్సీపీ హయాంలో 4.8 శాతం ఇచ్చాం. కోవిడ్ సమయంలోనూ వైఎస్సార్సీపీ ప్రభుత్వం స్థూల ఉత్పత్తిని పెంచింది.
తలసరి ఆదాయంలో చంద్రబాబు పాలనలో ఏపీ 18వ స్థానంలో ఉంది. అదే.. జగన్ పాలనలో 15వ స్థానంలో ఉంది. జగన్ హయాంలో ఐదేళ్లలో చేసిన అప్పు 3 లక్షల 32 వేల కోట్లు. చంద్రబాబు 18 నెలల్లో 2 లక్షల 66 వేల కోట్ల అప్పు చేశారు. కాగ్ లెక్కల ప్రకారం.. 2025 -2026 గానూ ఏపీ అప్పుల్లో నెంబర్ వన్‌గా ఉంది. చంద్రబాబు ప్రతీ నెలా 9 వేల కోట్ల అప్పు చేస్తున్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వ ఏజెన్సీలే చెబుతున్నాయి. స్థూల ఉత్పత్తి లెక్కల్లో ఆర్బీఐ చెప్పినవి తప్పు.. కాగ్ చెప్పినవన్నీ తప్పు అని కేవలం తాను చెప్పినవే నిజాలు అనట్లు మాట్లాడుతున్నారు. సీఎం స్థాయిలో ఉండి చంద్రబాబు ప్రజలకు పచ్చి అబద్ధాలు చెబుతున్నారు. ఆ పిచ్చి లెక్కలు, కాకి లెక్కలు జనం నమ్మరు "అని బుగ్గన అన్నారు. చంద్రబాబు పాలన అంటే అసమర్థతతో కూడిన విధ్వంసం. కూటమి పాలనలో ఏ పంటకూ గిట్టుబాటు ధర లేదు. రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పంటలను కోసే పరిస్థితుల్లో కూడా రైతులు లేరు. కనీస మద్దతు ధర ఇవ్వాలని రైతులు అడుగుతున్నారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో పంట ప్రారంభానికి ముందే పెట్టుబడి సాయం చేశాం. రెండు పంటలకు ఇచ్చాం. 34 లక్షల రైతులకు ఇన్పుట్ సబ్సిడీ ఇచ్చాం"అని బుగ్గన పేర్కొన్నారు.

# 2047నాటికి ప్రజారవాణా 70శాతానికి పెంపు

## ఆర్టీసీ ఉద్యోగుల పిల్లలకు అధునాతన సౌకర్యాలతో స్కూల్ ఏర్పాటు

## మహా లక్ష్మీ పథకంకు రెండు సంవత్సరాలు పూర్తి సందర్భంగా 97 డిపోల అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ వీడియో కాన్ఫరెన్స్

**హైదరాబాద్, డిసెంబరు 10,ప్రభాతవార్త:** తెలంగాణలో 2047 నాటికి ప్రజారవాణా వ్యవస్థను ప్రస్తుతం ఉన్న 28 శాతం నుంచి 70 శాతానికి పెంచుకోవడం లక్ష్యంగా నూతన రవాణా పాలసీ ఉంటుందని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ పథకం మహాలక్ష్మీ ౖ పథకం ప్రారంభమై రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బస్ భవన్ నుండి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 97 డిపోల్లో ఉన్న ఆర్టీసీ అధికారులతో రవాణా బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మహాలక్ష్మీ ౖ పథకం విజయవంతానికి నిరంతరం శ్రమిస్తున్న డ్రైవర్లు, కండక్టర్లు, శ్రామిక్ ఇతర సిబ్బందిని మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ఆర్‌టిసితో ప్రజారవాణ వ్యవస్థను విస్తృత పరచడానికి రాష్ట్ర రాజధానితోపాటు మారుమూల గ్రామాల వరకు కొత్త రూట్లను అన్వేషించడంతోపాటు ప్రజల అవసరాలకు అనుగుణంగా బస్సులు నడిపించేలా కార్యాచరణ రూపొందించామని పొన్నం తెలిపారు. హైదరాబాద్ నగరంలో గత మూడు నెలలుగా సర్వే చేసి 373 కొత్త రూట్లలో బుధవారం నుంచి కొత్త బస్సులు నడుతుపుతున్నామని తెలిపారు. రింగ్ రోడ్డు వెలుపల ఉన్న దాదాపు 7 లక్షల మందికి కొత్తగా ప్రజా రవాణా సౌకర్యం ఏర్పడిందని వివరించారు. రూట్ల విస్తరణ చేయడం వల్ల ప్రస్తుతం ఉన్న వ్యవస్థకు ఆర్టీసీ మూడింతల వ్యవస్థ అవసరమని అందుకు ఉద్యోగులు సిబ్బంది కృషి చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు.తమకు సంస్థ పరిరక్షణ ,ఉద్యోగుల సంక్షేమం, ప్రయాణికుల సౌకర్యం ప్రథమ కర్తవ్యమని ప్రయాణికుల విషయంలో ఆర్టీసీ సిబ్బంది స్నేహ పూర్వకంగా ఉండాలని సూచించారు. అటు అధికారులు సైతం ఆర్టీసీ సిబ్బంది విషయంలో కఠినంగా కాకుండా కుటుంబ సభ్యుల మాదిరి వ్యవహరించాలని అప్పుడే వారు సంస్థ కోసం మరింత పనిచేస్తారని తెలిపారు. ఆర్టీసీ ఉద్యోగుల మీద దాడి చేస్తే కఠిన చర్యలు తప్పవని ఇటీవల సిరిసిల్ల లో జరిగిన ఘటనలో డ్రైవర్‌కి సంస్థ అండగా ఉందన్నారు.మీ ప్రతినిధిగా ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వంతో చర్చిస్తున్నానని ఆర్థిక పరమైన అంశాలు కూడా ఎప్పటికప్పుడు పరిష్కారం చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. మహాలక్ష్మీ పథకం కారణంగా 90 డిపోలు లాభాల బాటలో ఉన్నాయని చెప్పారు. మిగిలిన డిపోలు కూడా లాభాల్లోకి వచ్చేలా పని చేయాలని ఆదేశించారు. గతంలో 2011 లో నియామకాలు జరిగితే తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇప్పుడు 3038 పోస్టులకు డ్రైవర్, శ్రామిక్, సూపర్ వైజర్ పోస్టులకు నియామకాలు జరుగుతున్నాయని, 2014 తరువాత మళ్ళీ తమ ప్రభుత్వం ఈ రెండు సంవత్సరాల కాలంలో 2476 నూతన బస్సులు కొనుగోలు చేశామని తెలిపారు. అంటే ఇప్పుడున్న బస్సుల్లో 40 శాతం ఈ రెండు సంవత్సరాల కాలంలో వచ్చినవే అని, సంస్థ లో కారుణ్య నియామకాలు కింద బ్రెడ్ విన్నర్ స్కీం కింద 800 మెడికల్ అన్ ఫిట్ కింద 390 మంది మొత్తం 1190 మందిని నియమించామని తెలిపారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే నూతనంగా పెద్దపల్లి ,ములుగు జిల్లా ఏటూరు నాగారం లకు కొత్త డిపోలు ఏర్పాటు చేయడంతో పాటు రాష్ట్రంలో చాలా ప్రాంతాల్లో బస్ స్టేషన్ ల అభివృధి చేస్తున్నామని పేర్కొన్నారు. వచ్చే రెండు సంవత్సరాల్లో నగరంలో 2800 ఇవి బస్సులు నడుస్తున్నాయని పూర్తి స్థాయిలో కాలుష్యాన్ని అరికట్టడమే లక్ష ్ౖయంగా ఈ బస్సులు వస్తున్నాయని చెప్పారు. బుధవారం ఇవి 65 బస్సులు వచ్చా యన్నారు. ఇప్పటికే 810ఇవి బస్సులు హైద రాబాద్,నల్గొండ ,కరీంనగర్, నిజామాబాద్, వరంగల్ లో నడుస్తున్నాయని తెలిపారు. వచ్చే జనవరి లో మరో 175 బస్సులు వస్తున్నట్లు వెల్లడించారు. సెర్ప్ మహిళా శక్తి కింద మండల మహిళ సంఘాలకు 152 బస్సులు ఆర్‌టిసిలో ఉండగా త్వరలోనే 448 బస్సులు మహిళా సమైక్య సంఘాల నుండి రానున్నాయని తెలిపారు.2047 విజన్‌లో సిఎం ఆలోచనలకు అనుగుణంగా మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లో రవాణా శాఖ కీలక పాత్ర పోషించాలని తెలిపారు. దేశంలో అత్యున్నత సంస్థగా ఆర్టీసీ ఎదగాలని ఆశించారు.బస్ స్టేషన్ల ముందు ప్రైవేట్ వెహికిల్ లలో ప్రయాణికులను తరలిస్తే కేసులు బుక్ చేసి వాహనాలు సీజ్ అయ్యేలా రవాణా శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఆర్టీసీ పిల్లలు చదువుకోవడానికి ప్రత్యేకంగా ఆర్టీసీ స్కూల్ ఉండేలా ప్రభుత్వం తో మాట్లాడతానని తెలిపారు.సమీక్షా సమావేశంలో ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి ,ఈడీలు మునిశేఖర్, వెంకన్న, రాజశేఖర్,ఇతర ముఖ్య అధికారులు పాల్గొన్నారు..

# మేలు రకాల చేపలపై పరిశోధనలు

**హైదరాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో చేపల సాగులో పెట్టుబడులను తగ్గించి అధిక దిగుబడులను ఇచ్చే మేలురకం చేపల రకాలను అభివృద్ధి చేయడంపై శాస్త్రవేత్తలు దృష్టిసారించారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని పాలేరు మత్స్య పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు తక్కువ కాలంలో మేలైన దిగుబడి వచ్చే రకాలపై పరిశోధనలు చేస్తున్నారు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం పరిధిలోని మత్స్య పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు ఈ పరిశోధనలకు సహకరిస్తున్నారు. స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఆధునిక పద్ధతులపై చేపల పెంపకంలో మెరుగైన జీవనోపాధి కల్పించేందుకు ఖమ్మం జిల్లా పాలేరు మత్స్య పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు ప్రయత్నిస్తున్నారు. చెరువుల్లో పెంచుతున్న చేపలకు రోగాలు రావడం, వాటి ఎదుగుదలలో లోపం వంటి సమస్యలతో దిగుబడులు తగ్గి మత్స్యకారులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ సమస్యను ఎదుర్కొనేందుకు జన్యుపరంగా అభివృద్ధి చేసిన అమూర్ కామన్‌కార్స్ (బంగారు తీగ), జయంతి రోహో (రవ్వ), జీఐఐ కట్ల (బొచ్చ), జీఐఎఫ్‌టీ తిలాపియా, జీఐఐ స్కాంపి ప్రత్యామ్నాయ జాతులైన రూప్‌చంద్, పెరల్‌స్పాట్, మంచినీటి పండుగప్ప, రెట తిలాపియా రకాలపై పాలేరులో శాస్త్రవేత్తలు నిరంతరం పరిశోధనలు జరుపుతున్నారు. ఈ చేపలు ఇక్కడి వాతావరణానికి తట్టుకుంటాయా లేదా వ్యాధి నిరోధకశక్తి, మేత విధానం, పోషకాలు, అధిక దిగుబడులు వంటి వివిధ రకాలపై పరిశోధనలు చేస్తున్నారు.

# బ్యాంకులు వారానికి 5 రోజులే

## పరిశీలిస్తున్న కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ

**హైదరాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** బ్యాంకు పనిదినానికి వారానికి 5 రోజులు ఉండాలని బ్యాంకు సంఘాలు గత కొన్ని రోజులుగా డిమాండ్ చేస్తున్నాయి అయితే ఈ విధానం 2026 సంవత్సరంలో అమలు అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఈ ప్రతిపాదన ఇప్పుడు అధికారికంగా ప్రభుత్వ పరిశీలనలో ఉంది. ఈ మేరకు దీనికి సంబంధించి ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ అన్ని శనివారాలను బ్యాంకు సెలవు దినాలుగా ప్రకటించాలని ప్రతిపాదనను సమర్పించిందని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలియజేసింది. దీని ఫలితంగా బ్యాంకింగ్ రంగంలో ఐదు రోజులు పనిచేయడం జరుగుతుంది. బ్యాంకులు సోమవారం నుండి శుక్రవారం వరకు తెరిచి ఉంటాయి. అన్ని శనివారాలు, ఆదివారాల్లో మూసి ఉంటాయి. ఇది అమలు అయితే బ్యాంకు సిబ్బంది వారానికి ఐదు రోజులు మాత్రమే పని చేయాల్సి ఉంటుంది. దీనిపై ఎంతో కాలంగా డిమాండ్ చేస్తుండగా, వచ్చే ఏడాది అమలులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయని బ్యాంకింగ్ సిబ్బంది చెబుతున్నారు. అయితే, స్థిరమైన వారపు పనివేళలను నిర్వహించడానికి, ఉద్యోగులు వారంలోని ఐదు రోజులూ దాదాపు 40 నిమిషాలు ఎక్కువగా పని చేయవచ్చు. ఇది కస్టమర్ సేవపై ప్రభావం చూపదని యూనియన్ చెబుతోంది. ఇది ఉద్యోగుల మనోధైర్యాన్ని పెంచుతుందని, పని నాణ్యతను మెరుగుపరుస్తుందని, బ్యాంకింగ్ రంగంలో నాణ్యత మెరుగుపడుతుందని విశ్వసిస్తోంది.

# ఆటో కార్మికులను మోసగించిన కాంగ్రెస్ ప్రభుత్వం

## రాబోయే బడ్జెట్‌లో ఆటో సంక్షేమ బోర్డు పెట్టకపోతే హైదరాబాద్‌లో మహాధర్నా:కెటిఆర్




**సిరిసిల్ల బ్యూరో, డిసెంబర్ 10, ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికులను మోసం చేసిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ఆరోపించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుదవారం నిర్వహించిన ఆటో డ్రైవర్ల ఆత్మీయ భరోసా కార్యక్రమంలో బాగంగా కెటిఆర్ ఆటో డ్రైవర్లకు ఇన్సూరెన్స్ బాండ్లను అందించారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికులను మోసం చేసిందని ఆటో డ్రైవర్లకు పెండింగ్‌లో ఉన్న 1560 కోట్ల బాకినీ తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. రాబోయే బడ్జెట్ సమావేశాల్లో ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయకుంటే హైదరాబాద్‌లో మహదర్నాకు దిగుతామని హెచ్చరించారు. ఆటో అన్నలకు బిఆర్ఎస్‌కు ఉన్న అనుబంధం కొత్తది కాదని కెటిఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కెసిఆర్ ప్రాణాలకు తెగించి ఆమరణ దీక్ష చేసినపుడు రాష్ట్ర వ్యాప్తంగా కదిలిన సబ్బండ వర్గాల్లో ఆటో డ్రైవర్లు కూడ ముందుండి పోరాటం చేశారని చెప్పారు. కెసిఆర్‌కు మద్దతుగా ర్యాలీలు తీసి నిలబడ్డారని గుర్తు చేశారు. కేవలం ఆటో అన్నలకే కాకుండ రాష్ట్రంలోని సుమారు ఆరు నుంచి ఏడు లక్షల వరకు ఆటో కార్మికులకు అడగకుండానే మ్యానిపెస్టోలో పెట్టకుండానే ఓట్ల కోసం దొంగ మాటలు చెప్పకుండానే ఐదు లక్షల ప్రమాద భీమాను కెసిఆర్ కల్పించారని తెలిపారు. కెసిఆర్ రైతు భీమాను తెచ్చి ఆదర్శంగా నిలిచారని అలాగే డ్రైవర్లకు, నేతన్నలకు, గీతన్నలకు భీమా ఇచ్చిన నాయకుడని పేర్కొన్నారు. అసంఘటిత రంగంలోని సుమారు 13.5 లక్షల మందికి ఐదు లక్షల ప్రమాద భీమా సౌకర్యాన్ని కెసిఆర్ కల్పించారని కెటిఆర్ గుర్తు చేశారు. రాష్ట్రంలో మార్పు మార్పు అంటూ జరిగిన మోసం ఎలా ఉంటుందో రెండు సంవత్సరాల్లో ప్రజలకు అర్థమైందన్నారు. రైతులు, యువత, మహిళలు సహా అందరినీ 420 హామీలు ఇచ్చి మోసం చేశారని మండి పడ్డారు. రైతు రుణమాఫీ విషయంలో అబద్దాలు చెబుతూ దేవుండ్లపై అబద్దపు ఒట్లు పెడుతూ మోసం చేశారని దుయ్యబట్టారు. తమ ప్రభుత్వ హయంలో మంచిగా దర్జాగా బతికిన ఆటో డ్రైవర్ మష్రత్ అలీ నేడు రాహుల్ గాంధీ ఇచ్చిన హామీల వలన రెండు ఆటోలు అమ్ముకుని కిరాయి ఆటో నడుపుకునే పరిస్థితి వచ్చిందని తెలిపారు. నెలకు వెయ్యి చొప్పున ఆటో డ్రైవర్లకు ఇవ్వాల్సిన మొత్తాన్ని రెండెడ్లలో లెక్క కడితే రాష్ట్రంలోని ఆటో డ్రైవర్లందరికి కాంగ్రెస్ ప్రభుత్వం కోట్ల అప్పు పడి ఉందని చెప్పారు. ఒక్కో ఆటో డ్రైవర్‌కు రెండెడ్లలో వేల బాకీ ఉన్నారని వారికి భీమా సౌకర్యం కల్పిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం అది కూడ ఊడగొట్టిందన్నారు. రాష్ట్రంలో 162 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకున్నారని ఇవన్నీ కాంగ్రెస్ ప్రభుత్వ హత్యలని తెలిపారు.

# రాష్ట్ర వ్యాప్తంగా డిసిఏ విస్తృత తనిఖీలు

## 180 మెడికల్ షాపులకు షోకాజ్ నోటీసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్10:**యువతను వ్యసనంగా మార్చే ఔషధాలు, గర్భస్రావ కిట్లు, యాంటీబయాటిక్ మందుల అమ్మకాలపై కట్టడి చేయడం లక్ష ్ౖయంగా తెలంగాణ డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ రాష్ట్రవ్యాప్తంగా బుధవారం ప్రత్యేక తనిఖీలు నిర్వహించింది. ఈ తనిఖీల్లో 180 రిటైల్ మెడికల్ షాపుల్లో పెద్ద ఎత్తున నిబంధనలను ఉల్లంఘనలు గుర్తించారు. షెడ్యూల్‌హెచ్, షెడ్యూల్‌హెచ్1 కింద వచ్చే ప్రిస్క్రిప్షన్ ఔషధాల విక్రయ రికార్డులను అధికారులు పరిశీలించారు. రిజిస్టర్డ్ వైద్యులు ఇచ్చిన చెల్లుబాటు అయ్యే ప్రిస్క్రిప్షన్ ఆధారంగా మాత్రమే ఈ మందులు విక్రయించాల్సి ఉండగా ప్రిస్క్రిప్షన్ రిజిస్టర్ల నిర్వహణ, రిజిస్టర్డ్ ఫార్మసిస్ట్ పర్యవేక్షణ లేకుండానే ఔషధాలు విక్రయిస్తున్నట్లుగా గుర్తించారు. గడువు ముగిసిన మందులు, సరిగా నిల్వ చేయని ఔషధాలు లాంటి అంశాలు బయటపడ్డాయి. ఈ ఉల్లంఘనల ఆధారంగా 180 మెడికల్ షాపులకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు రాష్ట్ర డ్రగ్స్ కంట్రోల్ అథారిటీ డైరెక్టర్ జనరల్ షహనవాజ్ ఖాసిమ్ తెలిపారు. డ్రగ్స్ అండ్ కాస్మెటిక్ యాక్ట్, 1940 మరియు సంబంధిత నియమాల ప్రకారం చర్యలు తీసుకోనున్నట్లు

# టెట్ సమస్య పరిష్కారానికి జాతీయ స్థాయిలో ఉమ్మడి పోరాటం

## ఉపాధ్యాయ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో నిర్ణయం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్10:**సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) ఉత్తీర్ణత నుండి మినహాయింపు ఇవ్వాలని, అందుకు అవసరమైన చర్యలను తక్షణమే తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ జాతీయ స్థాయిలో ఉమ్మడి పోరాటం నిర్వహించాలని అఖిల భారత స్థాయిలో ఉపాధ్యాయ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం నిర్ణయించింది. బుధవారం స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్టీఎఫ్ఐ) ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని హరికిషన్ సింగ్ సూర్జిత్ భవన్ నందు ఎస్టీఎఫ్ఐ అధ్యక్షుడు సిఎన్ భార్తి అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఎనిమిది జాతీయ ఉపాధ్యాయ సంఘాల నుండి 15 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. విద్యాహక్కు చట్టం అమలులోకి వచ్చిన 15 సంవత్సరాల తర్వాత అంతకు ముందు నియామకమైన ఉపాధ్యాయులు కూడా రెండేళ్ళలో టెట్ పాస్ కావాలని సెప్టెంబర్ 1న సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడం దురదృష్టకరమని, కేంద్ర ప్రభుత్వం, ఎన్సీటిఈ సుప్రీంకోర్టుకు సరైన సమాచారం ఇవ్వకపోవడం వల్లే ఇలాంటి తీర్పు వచ్చిందని సమావేశంలో పాల్గొన్న నాయకులు అభిప్రాయపడ్డారు.

ఈ సమావేశంలో చావ రవి, మహవీర్ సింగ్ సిహాగ్, ప్రభు సింగ్ (ఎస్టీఎఫ్ఐ), కత్తి నరసింహారెడ్డి (ఎఐఎస్టీఎఫ్), బసవరాజ్ గురికార్, ఉమాశంకర్ సింగ్ (ఎఐపిటిఎఫ్), సుధాకర్ సావంత్, రామమూర్తి స్వామి (ఎఐఎఫ్ఇటిఒ), మధుప్రసాద్(ఎఐఎఫ్ఆర్టిఈ), శారదా దీక్షి త్ (ఎఐఎస్ఈసి), సుభాష్ లాంబ (ఎఐఎస్జిఇఎఫ్), నందితా నారాయణ్ (జెఎఫ్ఎంఈ) తదితరులు పాల్గొన్నారు.

# వరల్డ్ ఇన్నోవేటివ్ క్యాపిటల్‌గా హైదరాబాద్

## ఫ్యూచర్‌సిటీ సెషన్‌లో హీరో రానా దగ్గుబాటి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్10:**హైదరాబాద్ ప్రపంచ సృజనాత్మక రాజధానిగా ఎదుగుతోందని,ఫిల్మ్, యానిమేషన్, గేమింగ్ రంగాల్లో దూసుకుపోతోందని ప్రముఖ నటుడు దగ్గుబాటి రానా అన్నారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2047 కార్యక్రమంలో భాగంగా బుధవారం ఫ్యూచర్ సిటీలో ఏర్పాటు చేసిన యూత్ అండ్ ఎంటర్ ప్రెన్యూర్ షిప్ అనే అంశంలో జరిగిన సెషన్ లో ఆయన ప్రసంగించారు. యువత గొప్పగొప్ప కలలు కనాలని వాటిని సాకారం చేసుకోవాలని సూచించారు. ఈ సెషన్స్ తర్వాత పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. వెల్ బీయింగ్ సెషన్లో సైకాలజిస్ట్, వ్యవస్థాపకురాలు డాక్టర్ గీత చల్లా ప్రసంగించారు. తెలంగాణ యువత సామర్థ్యాన్ని ఆవిష్కరించడం, భారత్ ఫ్యూచర్ సిటీ 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ వైపు తెలంగాణ రైజింగ్ అనే అంశంపైన జరిగిన సెషన్లో వీ హబ్ డైరెక్టర్లు సీతా పల్లాచొల్ల, అన్నీ విజయ, ఐఎస్బీ నుంచి ప్రసన్న తంత్రి, రానా ప్రసంగించారు.

# విద్యుత్ కొరత రాష్ట్రాలకు సాయం

## ఉత్పాదక సామర్థ్య వినియోగ విధానంపై దృష్టి

## హై ప్రైస్ డే సర్‌ప్లస్ పోర్టల్ ఏర్పాటు

## కేంద్ర ఇంధన మంత్రిత్వ శాఖ చర్యలు

**హైదరాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** విద్యుత్ కోతలను ఎదుర్కొంటున్న రాష్ట్రాలకు మరింత త్వరితగతిన సహాయం చేసేందుకు కేంద్రం విస్తృత చర్యలు చేపట్టనుంది. ఇందులో భాగంగా విద్యుత్ డిమాండ్ పెరిగి వాటిని అధికమించేందుకు కొనుగోలుకు సహాయం చేసేందుకు జాతీయ స్థాయి ఉత్పాదక సామర్థ్య వినియోగ విధానాన్ని సరళీకృతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కేంద్ర ఇంధన మంత్రిత్వ శాఖ దృష్టిసారించింది. ఈ విషయమై హై ప్రైస్ డే ఎహెడ్ మార్కెట్ అండ్ సర్‌ప్లస్ పవర్ పోర్టల్ (పియుఎస్‌హెచ్‌పి)లో కొనుగోలుదారులు (విద్యుత్ పంపిణీ సంస్థలు (డిస్కంలు)), అమ్మకం దారులకు (విద్యుత్ ఉత్పత్తి సంస్థలు (జెన్‌కో))కు విస్తృత భాగస్వామ్యం కల్పించడానికి, వాటికి ప్రోత్సాహకాలను అందించడానికి అవసరమైన సూచనలు అందించాల్సిందిగా నేషనల్ పవర్ కమిటీ (ఎన్‌పిసి) మిగులు విద్యుత్ పోర్టల్ ఏర్పాటు చేస్తోంది. ఈ విషయమై కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖలోని సీనియర్ సెక్రటరీ ఒకరు వెల్లడించారు. విద్యుత్ కోతలను ఎదుర్కొంటున్న రాష్ట్రాలకు విద్యుత్‌ను కొనుగోలు చేయడంలో సహాయ పడేందుకు ఈ పోర్టల్ జాతీయ స్థాయి ఉత్పాదక సామర్థ్య వినియోగ విధానాన్ని ఇప్పటికే కేంద్రం రాష్ట్రాలకు అందుబాటులోకి తీసుకొచ్చింది. విద్యుత్ టారిఫ్‌లు సంబంధిత కమిషన్లతో నిర్ణయించడంతో పాటు, నియంత్రించబడతాయి. సాధారణంగా విద్యుత్ సంక్షోభం ఏప్రిల్, మే, సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో వివిధ రాష్ట్రాల్లో ఎర్పడటం సర్వసాధారణంగా జరుగుతోంది. ఈ నేపథ్యంలో నేషనల్ పవర్ కమిటీ రాష్ట్రాల విద్యుత్ డిస్కంలు, ఉత్పత్తి సంస్థలకు ముఖ్యంగా రిజర్వ్ షట్ డౌన్ (ఆర్ఎస్‌డి) కింద ఉన్న యూనిట్లకు ప్రోత్సాహకాలను అందించే విషయంలో మరింత ఆకర్షణీయంగా ఉండేలా హై ప్రైస్ డే ఎహెడ్ మార్కెట్ అండ్ సర్‌ప్లస్ పవర్ పోర్టల్‌ను మెరుగు పరచడానికి ప్రాంతీయ విద్యుత్ కమిటీలు (ఆర్‌పిసిలు) సూచనలను అందించడం ద్వారా మరింత సేవలను అందించేందుకు నిర్ణయించింది.

ఈ విధానంలో మెరుగైన, సరళీ కృత విధానాలతో రాష్ట్రాలకు మరింత విస్తృత సేవలను అందించ వచ్చని భావిస్తోంది. కాగా హై ప్రైస్ డే ఎహెడ్ మార్కెట్ అండ్ సర్‌ప్లస్ పవర్ పోర్టల్‌ను గత ఏడాది మార్చిలో ప్రారంభించింది. ఏప్రిల్ నెల 3వ తేదీ నుండి రాష్ట్రాలకు విద్యుత్ లావాదేవీలను నిర్వహించడం మొదలుపెట్టింది. ఈ విధానాన్ని ఇప్పటికే దేశంలోని 17 రాష్ట్రాలు వినియోగించుకుంటున్నట్లు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ అధికారులు చెబుతున్నారు. ఇంత వరకూ వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన 14 వినతులను పరిష్కరించి కొత్త లబ్దిదారులైన రాష్ట్రా విద్యుత్ పంపిణీ సంస్థలకు మళ్లీ కరెంటును కేటాయించింది. సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ (సిఇఎ) చైర్మన్ నేతృత్వంలోని ఉన్నత స్థాయి కమిటీ దేశంలోని ఉత్తర, తూర్పు ప్రాంతానికి చెందిన రాష్ట్రాల నుండి భాగస్వామ్యం లేకపోవడం, అందుబాటులో ఉన్న మిగులు విద్యుత్‌ను పొందేందుకు పరిమితం ఉందని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలోనే ఆయా రాష్ట్రాల భాగస్వామ్యాన్ని పెంపొందించడంపై ఈస్ట్రన్ రీజియన్ పవర్ కమిటీ (ఈఆర్‌పిసి), నార్తర్న్ రీజియన్ పవర్ కమిటీ (ఎన్నార్‌పిసి) పోర్టల్‌ను ఉపయోగించుకునేలా రాష్ట్రాలను ప్రోత్సహించవచ్చని ప్యానల్ నిర్ణయించింది. పోర్టల్‌లో రాష్ట్రాల భాగస్వామ్యంపై ఎన్నార్‌పిసి చైర్‌పర్సన్ మాట్లాడుతూ పిపిఎ పరిమితుల కారణంగా విద్యుత్ పంపిణీ సంస్థలు బహిరంగ మార్కెట్‌లో కరెంటు కొనుగోలు విషయంలో వెనుకడుగు వేస్తున్నాయన్నారు. గత సంవత్సరంలో హర్యానా తదితర రాష్ట్రాల విద్యుత్ పంపిణీ సంస్థలు లాభాలాను ఆర్జించడం ప్రారంభించాయని తెలిపారు. అంతేకాకుండా బహిరంగ మార్కెట్ నుండి విద్యుత్‌ను కొనుగోలు చేయడం ప్రారంభించాయని వివరించారు.

# రాజకీయ స్వలాభం కోసమే జిహెచ్‌ఎంసీ విస్తరణ: రాంచందర్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్10:** జిహెచ్‌ఎంసీ విస్తరణ వెనుక నిజమైన ఉద్దేశం ప్రజా ప్రయోజనం కాదు రాజకీయ స్వలాభం, మజ్లిస్ పార్టీకి ప్రత్యేక ప్రయోజనం కల్పించడం కోసమేనని తెలుస్తోందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్,రామచందర్‌రావు ఆరోపించారు. బుధవారం ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ 69 లక్షల ఓటర్లు ఉన్న జీహెచఎంసీని అకస్మాత్తుగా కోటి 69 లక్షల జనాభా స్థాయికి తీసుకువచ్చి, హైదరాబాద్‌ను దేశంలోనే అతిపెద్ద నగరంగా మార్చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటిస్తోంది.కానీ నిజానికిఇప్పటికే జీహెచ్‌ఎంసీలోని అనేక వార్డుల్లో రోడ్లు సరిగా లేవు. సీవరేజ్ సిస్టమ్ లేదు. మౌలిక వసతులు సరిగ్గాలేవు అని పేర్కొన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించకముందే, విస్తరణ పేరిట మరిన్ని ప్రాంతాలను చేర్చేలా రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేయడం అన్యాయం. ఇంతటితో ఆగకుండా, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల భూములను పెద్ద ఎత్తున ఇండస్ట్రియల్ ల్యాండ్‌గా కన్వర్ట్ చేయాలనుకోవడం మరో పెద్ద అన్యాయం. దీనిపై బిజెపి ఇప్పటికే అభ్యంతరం వ్యక్తం చేసింది. ప్రజల అభిప్రాయాలు వినాలని, హియరింగ్స్ నిర్వహించాలని, పబ్లిక్ డొమైన్‌లో పూర్తి వివరాలు ఉంచాలని డిమాండ్ చేశారు.కొత్తగా ప్రతిపాదించిన 300 వార్డుల విభజనలో స్పష్టంగా రాజకీయ ప్రయోజనం దాగి ఉంది. విస్తరణను మూడు భాగాలుగా చేస్తూ.. ప్రత్యేకంగా మజ్లిస్ పార్టీకి మేయర్, డిప్యూటీ మేయర్ పదవులు వచ్చేలా లైనప్ చేస్తూ రాజకీయ ప్రయోజనం కల్పించేందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లుగా తెలుస్తోంది.

హైదరాబాద్ శివార్లలోని 20 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లు, కీలక గ్రామ పంచాయతీలను జోడించి జిహెచ్ ఎంసీని విస్తరించేందుకు నిర్ణయం తీసుకుంది. ఈ విస్తరణతో జీహెచ్‌ఎంసీ విస్తీర్ణం దాదాపు 2,000 చదరపు కిలోమీటర్లకు పెరిగి, మొత్తం 300 వార్డులుగా పునర్విభజన జరుగుతుంది.

# జంతు సంరక్షకురాలిగా అంతర్జాతీయ గుర్తింపు



ఆమెకేమో చదువుకోవాలని కోరిక.. కానీ సొంతూళ్లో హైస్కూల్ లేదు. అయినా చదువు ఆపలేదు. జంతువుల గురించి తెలుసుకోవడం ఎంతో ఇష్టం. అక్కడా ఆంక్షలే. ఈ సవాళ్లను అధిగమించి జంతు సంరక్షకురాలిగా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు సాధించారు ప్రేమ్ కన్వర్ శక్తావత్. రాజస్థాన్, కోటాలోని అటవీశాఖలో అసిస్టెంట్ ఆఫీసర్‌గా పనిచేస్తున్నారు ప్రేమ్ కన్వర్.

తన బాల్యాన్ని మధ్యప్రదేశ్‌లోని నీముచ్ జిల్లాలోని జమునియా రావు గ్రామంలో గడిపారు. ఊరి బడిలో ఎనిమిదో తరగతి వరకు మాత్రమే ఉంది. పై చదువుల కోసం బయటకు వెళ్లడానికి ఇంట్లో అనుమతించలేదు. దాంతో ప్రైవేటుగానే, పన్నెండో తరగతి పూర్తి చేశారు. మొదటి నుంచీ అడవుల గురించి ఆసక్తిచూపేవారు ప్రేమ్. పుస్తకాల్లో చదివినవి ప్రత్యక్షంగా చూడాలని అనుకునేవారట కానీ చిన్నప్పుడు ఇంట్లో అనుమతించేవారు కాదు. కొన్నాళ్లకు వీళ్ల కుటుంబం రాజస్థాన్‌లోని చిత్తోడ్‌గఢ్‌కు మారింది. అక్కడే డిగ్రీ కళాశాలలో చేరారు. ఈ సమయంలో, అటవీశాఖలో ఉద్యోగానికి ఎంపికై.. 2011 భైన్స్‌రోర్‌గఢ్‌లో ఫారెస్ట్ గార్డ్‌గా బాధ్యతలు తీసుకున్నారు.


**విదేశాల్లో శిక్షణ ...** భైన్స్‌రోర్‌గఢ్ అభయారణ్యంలో పనిచేస్తున్నప్పుడు మొసళ్ల సహా అనేక ప్రమాదకరమైన జంతువులను రక్షించారు ప్రేమ్. మొసళ్ల రెస్క్యూ టీమ్‌లో ఏకైక మహిళ ఈమె. అయినా అద్భుతమైన ధైర్యాన్ని చూపేవారు. ఈ శాఖకు మొదట్లో సరైన వనరులు లేవు. తాత్కాలిక పద్ధతులను ఉపయోగించి రెస్క్యూలు నిర్వహించేవాళ్లం. మాతోపాటు అడవి జంతువులూ గాయపడేవి. కానీ ఇప్పుడు వనరులు అందుబాటులో ఉండటంతో, రక్షణ చర్యలు సులభయంగా సమావేశానికి హాజరై తన అనుభవాలను పంచుకున్నారీమె. 2024లో ఆస్ట్రేలియాలోని డార్విన్ ప్రభుత్వం ప్రేమ్‌ను ప్రత్యేకంగా ఆహ్వానించింది. అక్కడ సముద్రం నుంచి ఉప్పునీటి మొసళ్లను రక్షించడం నేర్చుకున్నారు. కోటాలో అటవీశాఖ నిర్మించిన బోను సహాయంతో మొసళ్లను పట్టుకోవడానికి ఆమె ఈ సాంకేతికతను ఉపయోగిస్తున్నారు. ఏడేళ్లపాటు మొసళ్ల ప్రవర్తన, ఆవాసాలు, అలవాట్లు, కుటుంబంపై దృష్టి సారించి, వాటిని అధ్యయనం చేసి వాటిపై ఒక నివేదికనూ ఇచ్చారు ప్రేమ్. అడవి జంతువుల ఉనికికి సంబంధించిన పాదముద్రలు, గుహలు, గీతలు.. తదితర గుర్తులపైనా అధ్యయనం చేశారు. తన సేవలకుగానూ 2020లో 'వరల్డ్ వైడ్ ఫండ్ ఫర్ నేచర్' నుంచి 'వైల్డ్‌లైఫ్ ఫ్రెండ్', 2023లో జరిగిన ఆసియా రేంజర్ కాంగ్రెస్‌లో 'వన దుర్గ' అవార్డులను అందుకున్నారు. వృత్తిలో భాగంగా ఇప్పటివరకూ మొసళ్లతో సహా 500కు పైగా జంతువులను రక్షించారు ప్రేమ్. దీపాలీ అతుల్ దేవ్కర్ రాసి 'రేంజర్స్: విమెన్ రీషేపింగ్ ది కన్జర్వేషన్' పుస్తకంలో చోటు దక్కించుకున్నారు. ◻

# వ్యథ: నిద్రలేమి వల్లే చదువులో వెనుకబాటు !



ఎన్.బి.సుధాకర్‌రెడ్డి
సైకాలజిస్టు

ప్రశ్న : మా అమ్మాయి ఉదయం నాలుగు గంటలకు నిద్ర లేచి చదవడానికి బద్దగిస్తోంది. మంచి ర్యాంకు సాధించి మెడిసిన్ లో సీటు సంపాదించాలన్న లక్ష్యంతో పేరున్న కాలేజీలో చదువుతోంది. అయితే అక్కడి హాస్టల్లో ఉదయం లేవడం లేదని వార్డెన్ చెప్పడంతో ఇంటికి తీసుకుని వచ్చాము. కాలేజీ మా ఊరిలోనే కాబట్టి మేమే శ్రద్ధ తీసుకుని ఇంటిలో చదివిస్తున్నాము. రోజు రాత్రి 11 గంటల వరకు చదివి పడుకుంటుంది. అయితే ఉదయం నాలుగింటికి లేవడానికి బద్ధకిస్తోంది. బలవంతంగా లేపి టీ ఇచ్చి చదివిస్తున్నాము. అయితే రోజంతా తల నొప్పి వస్తోందని అంటోంది. వారంలో ఒకటి రెండు సార్లు కళ్ళు తిరిగి వంతులు అవుతున్నాయి. ఉదయం బ్రహ్మ ముహూర్తంలో చదివితే బాగా గుర్తుంటుందని చెప్పినా వినకుండా మరొక గంట నిద్ర పోతాను అంటోంది. క్లాసులో నిద్ర వస్తుందని ఉదయం, మధ్యాహ్నం తినడం తగ్గించి వేసింది. గత మూడు నెలల్లో ఐదు కిలోల బరువు తగ్గింది. ఎత్తు ఐదు అడుగుల మూడు అంగుళాలు ఉంది. ఇప్పుడు 45 కిలోల బరువు ఉంది. ఇంతకు ముందు ఉన్న చురుకుదనం కనిపించడం లేదు. రాత్రి చదివిన విషయాలు కూడా కొన్నింటిని పరీక్షల్లో మరచి పోతున్నది. ఈ నేపద్యంలో ఆమెను మార్చి బాగా చదివించే మార్గం చెప్పండి. - ఒక సోదరి విశాఖపట్నం



జవాబు : అమ్మా, అమ్మాయిని మార్చడం కాదు ముందు మీరు మారండి. బ్రహ్మ ముహూర్తం పేరుతో ఆమెను నిద్రలేమి, ఒత్తిడి, ఆహార లేమికి గురి చేస్తున్నారు. ఇలాగే కొనసాగితే ఆరోగ్యం మరింత క్షీణించే ప్రమాదం ఉంది. ఆమె ఆహారం తగ్గించడం వల్ల ఆమె శరీరం బలహీనంగా మారింది. బరువు తగ్గి బాడీమాస్ ఇండెక్స్ బార్డర్ లైన్‌కి వచ్చింది. ఇది ఇంకా తగ్గితే హార్మోన్ల అసమతుల్యత తలెత్తే ప్రమాదం ఉంది. మెడికల్ ఎంట్రన్స్ చదువుతున్న పిల్లలకి ఏడు ఎనిమిది గంటలు నిద్ర తప్పనిసరి. నిజానికి నిద్ర ఏకాగ్రత, జ్ఞాపకశక్తికి ఔషధం లాంటిది. నిద్రలేమి వల్ల మానసిక, శారీరక సమస్యలు వస్తాయి. రాత్రి 11కి పడుకుంటే ఉదయం ఆరు గంటలకు లేవడం అత్యుత్తమం. నాలుగుకు లేవాలి అంటే రాత్రి ఎనిమిది లేదా తొమ్మిదికి పడుకోనివ్వండి. ఎప్పుడు లేచామన్నది ముఖ్యం కాదు. నిద్ర లేచినప్పుడు ప్రశాంతంగా, ఉత్సాహంగా ఉన్నప్పుడే చదివింది బుర్రకు ఎక్కుతుంది. ఆమె శారీరక సమస్యలు హెచ్చరికగా భావించండి. తల నొప్పి, వాంతులు, క్లాసులో నిద్రపోవడం లాంటివి నిద్రలేమి, ఒత్తిడి వల్ల అని గమనించండి. కాబట్టి విద్య, మానసిక నిపుణులు, డాక్టర్ సలహాలు తీసుకుని జాగ్రత్తగా చదివించండి. మూడు నాలుగు వారాలలో ఆరోగ్యం బాగుపడుతుంది. చదువులో రాణిస్తుంది. ◻



# ఉన్నది చాలును..

ఒకసారి బొంబాయి నుండి మే, 1917లో కాకా సాహెబ్ దీక్షిత్, తన భార్య షిరిడీలోని సాయి సన్నిధికి వెళుతు న్నారని తెలుసుకున్న సాయి శరణానంద రైల్వేస్టేషన్‌కు వెళ్లి వారి ద్వారా సాయికి పూల మాల, పండ్లు, కొంత దక్షిణ పంపదలచి తన బావతో స్టేషన్‌కు వెళ్లాడు. ఆయన మనసంతా ఆధ్యాత్మిక విషయాలతోనే నిండిపోయింది. తానే స్వమయంగా వెళ్లి, సాయిబాబాకు సమర్పిస్తే బాగుండును అనిపించింది. సాయిబాబాకు అర్పించిన వెంటనే తిరిగి రావచ్చనే ఆలోచనతో, వారితో షిరిడీకి బయలు దేరాడు. కాని, ఆయన చాల రోజులు సాయి సన్నిధిలో ఉండిపోయాడు. ఇక బయలుదేరదామనే సంకల్పం సాయి భక్తులు చేసుకోలేరు. నిర్ణయించేది సాయియే. ఆయన అలా షిరిడీలో 21 రోజులు ఉన్నాడు. ఆ సమయంలో అనేక అమూల్య అనుభవాలను సాయి కలిగించారు సాయి శరణానందకు. అందులో ఒక అనుభవం: ఒకసారి సాయి శరనానంద శనగపప్పు, మసాలా, కొబ్బరి మొదలైన వాటితో చేసిన పచ్చడి తిన్నారు. అది చాలా కారంగా ఉంది. అందువలన ఆయన శరీరంలో వికారం కలిగి, అది వమనం ద్వారా బయటకు వెళ్లిపోయింది. మరునాడు సాయి దర్శనానికి వెళ్ళగా ఏ వస్తువు మన వాటాలో లేదో, దాన్ని తింటే ఇలాగే తెరలు, తెరలుగా బయటకు వస్తుంది అన్నారు సాయి. మనది ఏదో మన వద్దనే ఉంటుంది. మనది కానిది మన నుంచి దూరంగా వెళ్లిపోతుంది. ఇది ఆహారానికే పరిమితం కాదు. అన్నిటికి వర్తించే సూత్రం. ఈ సూత్రం గ్రహిస్తే, ఉన్నది పోతుందే మోనన్న భయము, అనుకున్నది రాదేమో అనే ఆందోళన కలుగవు. దీనినే సాయి శ్యామారావ్ జయకర్‌కు కూడా తెలిపారు అనుభవం ద్వారా. ఒకసారి జయకర్ ఒక మహమ్మదీయ స్త్రీకి నాలుగు వేల రూపాయ లిచ్చాడు అప్పుగా, ఎంతకూ ఆమె ఆ డబ్బును ఇవ్వటం లేదు. బాబాను అడిగారాయన పాపిష్టి సొమ్ము కొరకు కష్టపడనేల అన్నారు సాయి. ఆయనకు సాయి మాటలు అర్థం కాలేదు. 2,3 సంవత్సరాలు గడిచాయి. ఆమె సంపదంతా పోగొట్టుకుంది. అప్పుడు అర్థమైంది జయకర్‌కు. తాను ఒకవేళ ఆ సొమ్మును పొందినా, అది తన వద్ద నిలవదని. ఉన్నదానితో సంతృప్తి చెందితే చాలు అనేది సాయి బోధ.

- యం.పి.సాయినాథ్

# వెచ్చవెచ్చగా.. అందంగా !



శీతకాలంలో చలికి నీళ్లలో చెయ్యి పెట్టడానికే బద్ధకిస్తాం. అలాంటిది స్క్రబింగ్, చల్లచల్లగా ముఖానికి మాస్కులు వేయడం లాంటివేం చేస్తాం? అలాగని ఊరుకుంటే చర్మం నిర్జీవమైపోదూ? అందుకే వెచ్చగా వీటిని ప్రయత్నించండి.

- ఒకటిన్నర టేబుల్ స్పూన్ల ఓట్‌మీల్‌కి మూడు స్పూన్ల వేడిపాలు, స్పూను తేనె కలిపి మెత్తని పేస్ట్‌లా చేయండి. ఆపై ముఖానికి పూతలా వేయండి. పావుగంట అయ్యాక గోరువెచ్చని నీటితో చేతిని తడి చేసుకుంటూ ముఖాన్ని మృదువుగా రుద్దండి. రెండు నిమిషాలు అలా చేశాక కడిగేస్తే సరి. ఈ మాస్క్ మృతకణాలను తొలగించడమే కాదు, చర్మానికి తేమనీ అందిస్తుంది.
- రెండు స్పూన్ల గోరువెచ్చని పాలలో పావు స్పూను పసుపు, టేబుల్ స్పూను తేనె కలిపి ముఖానికి పట్టించండి. పావుగంటయ్యాక గోరువెచ్చని నీటితో కడిగేస్తే సరి. దీనిలోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఎరుపుదానికి మందు. ముఖం ఛాయ పెరగడంలోనూ సాయపడుతుంది, పాలు, తేనె తేమనీ అందిస్తాయి.
- మూడు చిన్న క్యారెట్ ముక్కలను తీసుకొని ఉడికించండి. వాటిల్లో స్పూను తేనె వేసి, మెత్తగా మెదపాలి. ఈ మిశ్రమాన్ని 20 నిమిషాలపాటు ముఖానికి పట్టించి, ఆపై కడిగేయాలి. చలికాలం ముఖం నిర్జీవంగా మారుతుంది. తిరిగి మెరుపులీనేలా ఈ మాస్క్ పనిచేస్తుంది. ◻

# చిమ్నీలు వాడుతున్నారా?

వంటగదిలో జిడ్డు పేరుకుపోవడమే కాదు.. ఘాటైన వాసనలూ ఉక్కిరిబిక్కిరి చేస్తుంటాయి. అలాకాకుండా ఉండటానికి ఈ మధ్య అందరూ చిమ్నీలు ఏర్పాటుచేస్తున్నారు. ఇందలో వాల్‌మౌంటెడ్, ఇన్‌బిల్ట్, టెలిస్కోపిక్, డక్టెడ్, డక్ట్‌లెస్.. ఇలా ఎన్నో రకాలు దొరుకుతున్నాయి. వేలకు వేలు పోసి కొనడమే కాదు.. దాన్ని ఎలా వాడాలో, శుభ్రం చేయాలో కూడా తెలుసుండాలి. అప్పుడే అది ప్రయోజనకరంగా ఉంటుంది. ముఖ్యంగా చిమ్నీ ఫిల్టర్స్‌నీ, గ్రీజ్ ట్రాప్‌లనూ ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలి. వేణ్నీళ్లు, వంటసోడాతో రుదినద కడిగితే జిడ్డు త్వరగా వదలడమే కాదు మన్నికగానూ ఉంటుంది. ఇక, డక్టెడ్ చిమ్నీల్లో, ఏవైనా అడ్డంకులు ఉండే వాటిని తొలగించాలి. ◻



# ముగ్గులకు ఆహ్వానం



ధనుర్మాసం అంటే ముగ్గుల మాసంకదా! ఈ నెలంతా ముగ్గులు వేస్తారు. ఈ సందర్భంగా 'చెలి' పేజీలో ముగ్గుల ప్రచురణ కోసం ఆహ్వానం పలుకుతున్నాం. ఆసక్తిగల మహిళలు ముగ్గులు వేసి పంపించగలరు.

**సూచనలు :**

★ గతంలో ప్రచురించిన ముగ్గులను పంపవద్దు. కొత్తముగ్గులు మాత్రమే పంపించగలరు. ★ ఇటీవల తీసుకున్న పాస్‌పోర్ట్‌సైజ్ ఫోటోను జతచేయగలరు. పాతఫోటోలను పంపవద్దు. ★ మీ పూర్తి చిరునామా, ముగ్గుల సంఖ్యను రాయాలి. ★ ఏ4 పేజీలో ఒకసైడు మాత్రమే ముగ్గుల్ని వేయాలి. ★ ముగ్గులు క్లీయర్‌గా, రంగు లతో కనిపించాలి. ★ మీ ముగ్గులను మెయిల్ ద్వారా కూడా పంపవచ్చు.

**మా చిరునామా**

ఎడిటర్, 'చెలి' వార్త, నం.396, లోయర్‌ట్యాంక్ బండ్, డిబిర్ మిల్స్ పక్కన, హైదరాబాద్-80. Gmail: cheli@vaartha.com

కృత్రిమ మేధతో రూపొందించిన ముగ్గులు పంపవద్దు


# 'నారి నారి నడుమ మురారి' జనవరి 14న విడుదల



చార్మింగ్ స్టార్ శర్వా ఫీల్‌గుడ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ 'నారి నారి నడుమ మురారి' తో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతున్నారు. సామజవరగమనతో బ్లాక్ బస్టర్ డెబ్యు చేసిన రామ్ అబ్బరాజు దర్శకత్వం వహించిన ఈ చిత్రం హోల్సమ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా ఉండబోతోంది. ఇది ఫెస్టివల్‌కి పర్ఫెక్ట్ మూవీ. అడ్వెంచర్స్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో ఎకె ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై రామబ్రహ్మం సుంకర నిర్మించిన ఈ చిత్రంలో సంయుక్త, సాక్షివైద్య కథానాయికలుగా నటించారు. ఇప్పటివరకు విడుదలైన ప్రతి ప్రమోషనల్ మెటీరియల్ ప్రేక్షకులలో బజ్ క్రియేట్ చేసింది. ఇప్పుడు రిలీజ్ గురించి మేకర్స్ ఎక్సయిటింగ్ అప్‌డేట్ ఇచ్చారు. నారి నారి నడుమ మురారి ఈ సంక్రాంతికి జనవరి 14న విడుదల కానుంది. ప్రీమియర్ షో సమయం సాయంత్రం 5:49 అని మేకర్స్ ఇప్పుడు ప్రకటించారు. సాధారణంగా సినిమాలు ఉదయం లేదా తెల్లవారు జామున షోలతో ప్రారంభమవుతాయి, కానీ మొదటిసారిగా, ఈ సినిమా సాయంత్రం రిలీజ్‌ని ఎంచుకుంటోంది. ముహూర్తం ఇంత త్వరగా ఖరారు కావడం టీమ్ ఖచ్చితమైన ప్లానింగ్‌ని తెలియజేస్తోంది.

# తెర

# 'ఆదర్శ కుటుంబం హౌస్ నెం: 47'



'ఆదర్శ కుటుంబం హౌస్ నెం: 47" చిత్రీకరణ ప్రారంభంఆకట్టుకుంటున్న"ఆదర్శ కుటుంబం హౌస్ నెం: 47" ఫస్ట్ లుక్‌తెలుగు చిత్ర పరిశ్రమ లో తమదైన ముద్ర వేసిన విక్టరీ వెంకటేష్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ కలయికలో రానున్న చిత్రం కోసం సినీ ప్రియులంతా ఎంతగానో ఎదురుచూస్తున్నారు. కుటుంబ కథా చిత్రాల కథానాయకుడిగా వెంకటేష్‌కి ప్రత్యేక గుర్తింపు ఉంది. విలువలను తెలియజేసే చిత్రాలను తెరకెక్కించడంలో త్రివిక్రమ్ దిట్ట. అందుకే వీరి కలయిక, ప్రకటనతోనే అందరి దృష్టిని ఆకర్షించింది.వెంకటేష్ సినీ ప్రయాణంలో 77వ చిత్రంగా రూపొందుతోన్న ఈ సినిమాకి 'ఆదర్శ కుటుంబం హౌస్ నెం: 47" అనే ఆసక్తికర టైటిల్ ను ఖరారు చేశారు. టైటిల్ లోగోని గమనిస్తే.. వినోదభరితమైన ఈ కుటుంబ కథా చిత్రంలో ఉత్కంఠ రేకెత్తించే అంశాలు కూడా ఉంటాయని అర్థమవుతోంది. 'ఆదర్శ కుటుంబం హౌస్ నెం:47' ఫస్ట్ లుక్ ఆకట్టుకుంటోంది. వెంకటేష్ ఫ్యామిలీ మ్యాన్ లుక్‌లో క్లాస్‌గా కనిపిస్తున్నారు. హృద యాన్ని తాకే భావోద్వేగాలతో నిండిన ఆసక్తికర కథాంశంతో ఈ చిత్రం రాబోతోందనే సంకేతాన్ని ఫస్ట్ లుక్ ఇస్తోంది. ఈరోజు హైదరాబాద్‌లోని అల్యూమినియం ఫ్యాక్టరీలో చిత్రీకరణ మొదలైంది. వెంకటేష్ త్రివిక్రమ్ కలయిక మరోసారి ప్రేక్షకు లందరికీ చిరస్మరణీయమైన అనుభూతిని అందించడానికి సిద్ధమవుతోంది. వెంకటేష్‌త్రివిక్రమ్ కలయికలో చిత్ర ప్రకటన వచ్చినప్పటి నుంచి చిత్ర పరిశ్రమతో పాటు, సాధారణ ప్రేక్షకు ల్లోనూ ఈ చిత్రంపై ఆసక్తి నెలకొంది. పైగా త్రివిక్రమ్ శైలి భావోద్వేగాలు, హాస్యం, కుటుంబ విలువ లను మేళవిస్తూ తెరకెక్కించే చిత్రంలో వెంకటేష్ నటిస్తుండటం ప్రేక్షకుల్లో మరింత ఉత్సాహాన్ని పెంచింది. వెంకటేష్ తో కలిసి, ప్రేక్షకుల హృదయాలలో ఎప్పటికీ నిలిచిపోయే ఒక మంచి కుటుంబ కథా చిత్రాన్ని త్రివిక్రమ్ అందిస్తారనే అంచనాలు ఉన్నాయి.ప్రముఖ నిర్మాణ సంస్థ హారిక హాసిని క్రియేషన్స్ పతకంపై ఎస్. రాధాకృష్ణ (చినబాబు) ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రం 2026 వేసవిలో భారీగా విడుదలకు సిద్ధమవుతోంది. వెంకటేష్, త్రివిక్రమ్ కలయిక కావడంతో ఇప్పటికే అంచనాలు భారీగా ఉన్నాయి. ఇప్పుడు టైటిల్, ఫస్ట్ లుక్ విడుదలతో అంచనాలు రెట్టింపు అయ్యాయి.

# మంచి సస్పెన్స్ థ్రిల్లర్ 'మిస్టీరియస్'



మహి కోమటిరెడ్డి దర్శకత్వంలో అశ్లీ క్రియేషన్స్ పై జయ్ వల్లందాస్ నిర్మిస్తున్న 'మిస్టీరియస్' నేడు ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను గ్రాండ్‌గా జరుపుకుంది. ఈ సందర్భంగా దర్శకుడు మహి కోమటిరెడ్డి మాట్లాడుతూ.. ముందుగా అనుకున్న బడ్జెట్ కంటే ఎక్కువ అయినా.. నిర్మాత గారు చాలా పట్టుదలతో తీశారు. సినిమా చేస్తున్న టైంలో నాకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్నీ ఏర్పాట్లు చేశారు. నిర్మాత జయ్ వల్లందాస్ మాట్లాడుతూ.. మా డైరెక్టర్ మహితో కలిసి మూవీ చేస్తామని అనుకోలేదు. కానీ, మిస్టీరియస్ అది జరిగింది. ఈ మూవీ స్టోరీ మహి చెప్పిన వెంటనే నాకు బాగా నచ్చింది. అందుకే కష్టపడి చేశాం సహ నిర్మాత ఉషా, శివానీ మాట్లాడుతూ, 'సినిమాని ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మించాం. టీజర్ అందరికీ నచ్చడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు చీఫ్ గెస్ట్‌గా వచ్చిన బ్రహ్మానందం ఫస్ట్ టికెట్‌ను లాంచ్ చేశారు. ఈ సందర్భంగా బ్రహ్మానందం గారు మాట్లాడుతూ.. ఈ సినిమాలో నేను నటించక పోయినా.. రావడానికి కారణం.. ఈ మూవీ ఎంటైర్ టీంలో నాకు తెలిసిన వ్యక్తి డైరెక్టర్ మహి మాత్రమే. ఇతనికి సంబంధించిన ఒక మెమోరీ పంచుకోవడానికి వచ్చాను.

# 'ఈషా'తో అందరినీ భయపెడతాం..



ఇటీవల లిటిల్‌హార్ట్స్, రాజు వెడ్స్ రాంబాయి లాంటి సూపర్‌హిట్ కల్ట్ చిత్రాలను ప్రేక్షకులకు అందించిన బన్నీవాస్, వంశీ నందిపాటి ద్వయం తాజాగా 'ఈషా' పేరుతో ఓహారర్ థ్రిల్లర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకరాబోతున్నారు. వంశీ నందిపాటి ఎంటర్ టైన్ మెంట్స్, బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్స్ పై వంశీ నందిపాటి, బన్నీ వాస్ గ్రాండ్‌గా ..ఈ చిత్రాన్ని డిసెంబరు 25 న థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు... కెఎల్ దామోదర్ ప్రసాద్ మాట్లాడుతూ.. .. 'ఈషా' చిత్రం అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాను. కేవలం హారర్ మాత్రమే కాకుండా థ్రిల్లర్ మూవీ. సినిమా చూసి బయటకు వచ్చిన తరువాత అందరూ కచ్చితంగా భయపడతారు. డిసెంబర్ 25 వరకు మేం సినిమాను ప్రమోట్ చేస్తూనే ఉంటాం. ...బన్నీ వాస్ మాట్లాడుతూ.. ..'నాకు, వంశీకి సినిమాలంటే చాలా ప్యాషన్. అందుకే ఈ ఈషా బాధ్యతల్ని దాము గారు మాపై పెట్టారు. డిసెంబర్ 12 అన్నప్పుడు ప్రమోషన్స్‌కి టైం లేదు కదా? అని భయపడ్డాను. కానీ ఇప్పుడు మా 'ఈషా'ని డిసెంబర్ 25న రిలీజ్ చేయబోతోన్నాం. వంశీ నందిపాటి మాట్లాడుతూ.. .. 'ఈషా' కాస్త లేట్ అవుతోంది. భయపెట్టడం లేట్ అవ్వొచ్చు కానీ.. భయపెట్టడం మాత్రం కన్ఫామ్. మేం కచ్చితంగా ఆడియెన్స్‌ని భయపెడతాం. సినిమా చూసి భయపడని వారు నాకు కాల్ చేయండి. శ్రీనివాస్ గారు ఈషాని అద్భుతంగా తెరకెక్కించారు. త్రిగుణ్, హెబ్బా పటేల్ చక్కగా నటించారు. డిసెంబర్ 25న ఈ చిత్రాన్ని అందరూ చూడండి అని అన్నారు.

# 'నా తెలుగోడు' 12న విడుదల



కానున్న 'నా తెలుగోడు' డ్రీమ్ టీమ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై హరనాథ్ పోలిచర్ల రచన, దర్శకత్వం, నిర్మాణంలో తయారైన 'నా తెలుగోడు' సినిమా డిసెంబర్ 12వ తేదీన విడుదల కానుంది. హరనాథ్ పోలిచర్ల హీరోగా, దర్శక నిర్మాతగా రానున్న ఈ చిత్రంలో తనికెళ్ళ భరణి, రఘు బాబు, జరీనా వహాబ్, నైరా పాల్, రోనీ కౌలా, సుఫియా తన్వీర్ వంటి ప్రముఖులు కీలక పాత్రలు పోషించారు. మల్లి సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వహించగా, శివ సంగీతం సమకూర్చారు. రమణ ఎడిటింగ్ చేయగా, చంద్ర బోస్, గడ్డం వీరు పాటలు రచించారు. విడుదల తేదీ దగ్గరవుతున్న సమయంలో ఈ చిత్ర బృందం ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో... హీరోయిన్ సుఫియా తన్వీర్ మాట్లాడుతూ... "అందరికీ నమస్కారం. ఈ కార్యక్రమానికి వచ్చినందుకు అందరికీ ధన్యవాదాలు. హీరోయిన్ నైరా పాల్ మాట్లాడుతూ... "ఈ కార్యక్రమానికి వచ్చిన మీడియా వారి అందరికీ పేరుపేరునా నమస్కారం తెలుపుకుంటున్నాను. దర్శకుడు మహేష్ మాట్లాడుతూ... "హరనాథ్ గారి సినిమాలు మనం ముందుండి చూస్తూనే ఉన్నాము. ఎంతో ప్రత్యేకంగా ఉంటాయి. ఎంతో ప్యాషన్ తో ఆయన సినిమాలు చేస్తున్నారు. డిసెంబర్ 12వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ చిత్రం మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను" అన్నారు. మైత్రి నవీన్ మాట్లాడుతూ... "గత 25 ఏళ్లగా హరనాథ్ గారు నాకు పరిచయం. సాధారణంగా అంత బిజీగా ఉండే ఒక వ్యక్తి సంవత్సరానికి ఒక సినిమా తీయడం అనేది చాలా కష్టమైన పని అన్నారు.

# 'అన్నగారు వస్తారు'ఛాలెంజింగ్ మూవీ




ఇలాంటి డిఫరెంట్ సినిమాను మీ ముందుకు తీసుకు రావడం సంతోషంగా ఉంది ప్రీ రిలీజ్ ఈవెంట్ లో హీరో కార్తి స్టార్ హీరో కార్తి నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ మూవీ "అన్నగారు వస్తారు" ఈ నెల 12న వరల్డ్ వైడ్ గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ చిత్రాన్ని ప్రెస్టీజియస్ ప్రొడక్షన్ హౌస్ స్టూడియో గ్రీన్ బ్యానర్‌లో కె.ఇ. జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. యాక్షన్ కామెడీ కథతో దర్శకుడు నలన్ కుమారస్వామి రూపొందిస్తున్నారు. కృతి శెట్టి హీరోయిన్ గా నటిస్తోంది. ఈ రోజు ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ను హైదరాబాద్ లో గ్రాండ్ గా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ వెంకీ కుడుముల మాట్లాడుతూ యుగానికి ఒక్కడు మూవీ చూసి ఈ హీరో చాలా బాగా నటిస్తున్నాడు డైరెక్టర్ శివ నిర్వాణ మాట్లాడుతూ కార్తి గారికి నేను పెద్ద అభిమానిని. ఈ విషయం ఆయనకు కూడా తెలుసు. డైరెక్టర్ దేవ కట్టా మాట్లాడుతూ నేను చెన్నైలో పెరిగాను. బాలచందర్, భారతీరాజా గారి సినిమాల ప్రభావం నాపై ఉండేది. డైరెక్టర్ వివేక్ ఆత్రేయ మాట్లాడుతూ ఇటీవల ఒక సందర్భంలో కార్తి గారిని కలిశాను. ఆయన ఎంత మంచి యాక్టరో అంత మంచి వ్యక్తిత్వం ఉన్నవారు. మైత్రీ డిస్ట్రిబ్యూషన్ శశిధర్ మాట్లాడుతూ మా దగ్గరకు వచ్చే ట్రైలర్ ను మిత్రులకు పంపిస్తుంటా. వారి నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుంటాం. ప్రొడ్యూసర్ బన్నీ వాస్ మాట్లాడుతూ సూర్య గారితో, జ్ఞానవేల్ రాజా గారితో మాకు మంచి అనుబంధం ఉంది. కార్తి గారి పరుత్తి వీరన్ సినిమాకు థియేటర్స్‌లో వచ్చిన రెస్పాన్స్ ఇంకా నేను మర్చిపోలేదు.

## మెస్సీకి మేజర్ లీగ్ సాకర్ అవార్డు



**న్యూఢిల్లీ:** మెస్సీ వరుసగా రెండోసారి మేజర్ లీగ్ సాకర్ అవార్డును గెలుచుకున్నాడు. ఇంటర్ మయామిని మేజర్ లీగ్ సాకర్ టైటిల్ లీగ్‌ను గోల్స్‌లో అగ్రస్థానంలో నిలిపిన తర్వాత లియోనెల్ మెస్సీ వరుసగా రెండో మేజర్ లీగ్ సాకర్ మోస్ట్ వాల్యూయబుల్ ప్లేయర్ అవార్డును గెలుచుకున్నాడు. ప్లేఆఫ్‌లలో మెస్సీ ఆరు గోల్స్ సాధించాడు. ఇంటర్ మయామి వాంకోవర్‌ను 3-1 తేడాతో ఓడించి తన మొదటి కప్ టైటిల్‌ను సాధించింది. వరుసగా సాకర్ అవార్డులను గెలుచుకున్న మొదటి ఆటగాడిగా మరియు 1997, 2003లో ప్రీకి తర్వాత రెండు అవార్డులను గెలుచుకున్న రెండవ ఆటగాడిగా మెస్సీ నిలిచాడు. అర్జెంటీనాను 2022 ప్రపంచ కప్ కిరీటానికి నడిపించిన 38 ఏళ్ల ఫార్వర్డ్, రెగ్యులర్ సీజన్‌లో 29 గోల్స్ చేశాడు. మయామితో మూడేళ్ల కాంట్రాక్ట్ పొడిగింపుపై సంతకం చేసిన మెస్సీ, 2015లో టొరంటోకు చెందిన సెబాస్టియన్ గియోవిన్కోతో చేరి, రెగ్యులర్‌సీజన్ గోల్స్ మరియు అసిస్ట్‌లలో లీగ్‌కు నాయకత్వం వహించిన రెండవ ఆటగాడిగా కూడా నిలిచాడు.

## డబ్ల్యూటిటి ఫైనల్స్‌లో మనుష్-దియా జోడీ ఓటమి

**న్యూఢిల్లీ:** వరల్డ్ టేబుల్ టెన్నిస్ (డబ్ల్యూటిటి) ఫైనల్స్ 2025లో భారత్ మిక్స్‌డ్ జంట మనుష్ షా-దియా చిటాలే ఒలింపిక్ ఛాంపియన్లతో వరుస గేమ్ ఓటమిని ఎదుర్కొంది. హాంకాంగ్‌లో బుధవారం జరిగిన ఫైనల్స్‌లో భారత మిక్స్‌డ్ డబుల్స్ జోడీ మనుష్-దియా నిరాశపరిచారు. వారు కేవలం 22 నిమిషాల్లోనే ప్రస్తుత ఒలింపిక్, ప్రపంచ ఛాంపియన్ జోడీ వాంగ్ చుకిన్-సన్ యింగ్షా (చైనా) చేతిలో 7-11, 6-11, 8-11 తేడాతో వరుస గేమ్‌ను ఎదుర్కొన్నారు. చైనీయుల దూకుడు ఎదుర్కొనేందుకు భారత జంట మ్యాచ్‌ను స్థిరంగా ప్రారంభించి సగం సమయం వరకు స్వల్ప ఆధిక్యాన్ని కొనసాగించింది. అయితే, రెండు అనవసర తప్పిదాలు భారత్ జంటను ముందుకు సాగనీయలేదు.




దీన్ని అవకాశంగ చేసుకుని యు వాంగ్-సన్ తమ ప్రదర్శనతో ఆధిక్యం సంపాదించి ప్రారంభ గేమ్‌ను సునాయాసంగా గెలిచారు. అదేవిధంగా, వారు రెండవ ఆటలో ఎక్కువ భాగం సమఉజ్జీలుగా ఉన్నారు, కానీ ఆ తర్వాత వరుసగా ఐదు పాయింట్లు కోల్పోయి, మ్యాచ్‌లో రెండు ఆటలు వెనుకబడ్డారు.

మూడవ గేమ్‌లో, భారత జంట తొలిసారిగా 3 పాయింట్ల ఆధిక్యాన్ని సాధించింది, కానీ మళ్ళీ, 8-5తో ఆధిక్యంలో ఉన్నప్పటికీ దానిని గోల్‌గా మార్చలేకపోయింది మరియు వరుస గేమ్‌లో ఓటమిని ఎదుర్కొంది. తదుపరి గురువారం జరిగే రెండవ గ్రూప్ మ్యాచ్‌లో హోమ్ ఫేవరెట్‌లు వాంగ్ చున్ టింగ్, డూ హోయ్ కెమ్‌లతో భారత్ జంట తప్పనిసరిగా గెలవాల్సి ఉంది.

### స్క్వాష్ వరల్డ్ కప్‌లో భారత్ చేతిలో

## స్విట్జర్లాండ్ చిత్తు

**న్యూఢిల్లీ:** స్క్వాష్ ప్రపంచ కప్ 2025, ఆతిథ్య భారత్ తొలి మ్యాచ్‌లో స్విట్జర్లాండ్‌ను ఓడించి అద్భుతంగా ప్రారంభించింది. తొలి రోజు రికార్డు విజయాల్లో భారత్‌తో పాటు, జపాన్, అరంగేట్రం చేసిన ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్ విజయాలతో ప్రారంభించాయి. టాప్ సీడ్ హాంకాంగ్, చైనా, ఆసియా ప్రత్యర్థి రిపబ్లిక్ ఆఫ్ కొరియాపై విజయం సాధించాయి. భారత్ తరఫున మొదటగా జాతీయ ఛాంపియన్ సెంథిల్‌కుమార్ రాబిన్ గడోలాతో తలపడ్డాడు. గత రెండు



ప్రపంచ స్క్వాష్ టీమ్ ఛాంపియన్‌షిప్‌లలో కాంస్య పతకాలు గెలుచుకున్న స్విస్ జట్టులో భాగమైన గడోలా, ప్రారంభ మ్యాచ్‌ను 6-4తో రెండు గేమ్ బాల్స్‌ను సంపాదించాడు. అయితే, సెంథిల్‌కుమార్ అద్భుతంగా రాణించి, వరుసగా మూడు పాయింట్లు గెలుచుకుని సడన్ డెత్ టై బ్రేక్‌ను అధిగమించాడు. రెండవ గేమ్‌లో అదే ట్రిక్‌ను పునరావృతం చేసి, ఆపై మూడవ గేమ్‌ను 7-6, 7-6, 7-5 తేడాతో విజయం సాధించాడు. దీంతో భారత్ తమ ఆధిక్యాన్ని తిరిగి సాధించింది. భారత్‌కు చెందిన అనాహత్ సింగ్ సెలిన్ వాల్సర్‌ను, అభయ్ సింగ్ మరియు చినప్ప లూయ్ హాఫెజ్ మరియు స్టెల్లా కౌఫ్‌మాన్‌లపై విజయాలు సాధించారు. తొలి టైలో, టాప్ సీడ్లు హాంకాంగ్, చైనా, రిపబ్లిక్ ఆఫ్ కొరియాపై విజయం సాధించి తమ లక్ష్యాన్ని నిలబెట్టుకున్నాయి.



### శ్రీలంకతో మహిళల టి20:

## భారత్ జట్టు ఖరారు

### కెప్టెన్‌గా హర్మన్ ప్రీత్

**న్యూఢిల్లీ:** భారత మహిళల జట్టు గత నెల 2న తొలిసారిగా ప్రపంచ కప్ ట్రోఫీని ఎత్తింది. అప్పటి నుంచి మైదానానికి దూరంగా ఉంది. ప్రపంచ కప్ ఫైనల్‌ను గెలుచుకున్న భారత జట్టు అప్పటి నుంచి విరామం తీసుకుంది. కొంతమంది దేశీయ క్రికెట్‌లో చురుగ్గా ఉన్నప్పటికీ, చాలా మంది ఈ సమయాన్ని విశ్రాంతి తీసుకోవడానికి, రిఫ్రెష్ చేసుకోవడానికి ఉపయోగించుకున్నారు. శ్రీలంక మహిళల జట్టుతో జరగనున్న ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ కోసం భారత మహిళల జట్టును బీసీసీఐ ప్రకటించింది. భారత్, శ్రీలంక మహిళల జట్ల డిసెంబర్ 21న ప్రారంభమై 30న ముగుస్తుంది. ఇవి విశాఖపట్నం, తిరువనంతపురం వేదికలుగా మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ సిరీస్‌కు హర్మన్‌ప్రీత్ కౌర్ కెప్టెన్‌గా వ్యవహరించనుండగా, స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన వైస్ కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టనుంది. ఇది ప్రపంచ కప్ తర్వాత టీమ్ ఇండియాకు మొదటి సిరీస్ అవుతుంది. ఈ జట్టులో ప్రపంచ కప్‌గెలిచిన టీమ్‌లోని చాలామంది క్రీడాకారిణులు కూడా ఉన్నారు. ఈ సిరీస్ కోసం ఎంపిక చేసిన జట్టులో హర్మన్‌ప్రీత్, స్మృతి మంధానతో పాటు షఫాలీ వర్మ, జెమిమా రోడ్రిగ్స్, దీప్తి శర్మ వంటి కీలక క్రీడాకారిణులు ఉన్నారు. వికెట్ కీపర్లుగా రిచా ఘోష్, జి. కమలిని ఎంపికయ్యారు.

కొత్త ముఖాలుగా శ్రీ చరణి, వైష్ణవి శర్మ చోటు దక్కించుకున్నారు. జట్టులో హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), షఫాలీ వర్మ, జెమిమా రోడ్రిగ్స్, దీప్తి శర్మ, స్నేహ రాణా, హర్లీన్ డియోల్, అమన్‌జోత్ కౌర్, అరుంధతి రెడ్డి, క్రాంతి గౌడ్, రేణుకా సింగ్ ఠాకూర్, రిచా ఘోష్ (వికెట్ కీపర్), జి. కమలిని (వికెట్ కీపర్), శ్రీ చరణి, వైష్ణవి శర్మ.

## మహిళల వరల్డ్ కప్‌లో ఉరుగ్వేను ఓడించిన భారత్

**న్యూఢిల్లీ:** మహిళల జూనియర్ ప్రపంచ కప్-2025లో భారత్ చేతిలో ఉరుగ్వే చిత్తు అయింది. శాంటియాగోలో జరిగిన హాకీ జూనియర్ మహిళల ప్రపంచ కప్‌లో 9వ నుండి 12వ అర్హత మ్యాచ్‌లో భారత మహిళల హాకీ జట్టు ఉరుగ్వేను షూటౌట్‌లో 3-1తో ఓడించింది. భారత్ తరఫున మనీషా (19వ నిముషం) గోల్స్ చేయగా, ఉరుగ్వే తరఫున జస్టినా అర్రెగుయ్ (60) గోల్స్ సమం చేసింది. తొలి క్వార్టర్‌లో భారత్ ఆటను స్వాధీనం చేసుకుని, నియంత్రించింది. ప్రారంభంలోనే గోల్ సాధించడానికి అనేక అవకాశాలు సృష్టించింది. అయితే, 5వ నిమిషంలో ఉరుగ్వే మొదటి పెనాల్టీ కార్నర్‌ను గెలుచుకున్నా గోల్ వైపు షాట్ తీయడంలో అవకాశాన్ని వృధా చేసుకున్నారు. భారత (18) పెనాల్టీ కార్నర్‌ను కూడా గెలుచుకుని, బంతిని సమీప



పోస్ట్‌పై ఉన్న సాక్షి రాణాకు పాస్ చేసింది. మనీషా (19) దూరం నుండి కొట్టిన శక్తివంతమైన షాట్ ద్వారా భారత్ ప్రతిష్టంభనను ఛేదించి ఆధిక్యాన్ని సాధించింది. మూడవ క్వార్టర్ మధ్యలో వారు వరుసగా రెండు పెనాల్టీ కార్నర్‌లను గెలుచుకున్నా ఆధిక్యాన్ని పెంచుకోలేకపోయారు. ఆట ముగియడానికి కేవలం 2 సెకన్లు మిగిలి ఉండగా, ఉరుగ్వే తమ చివరి ఆటలో పెనాల్టీ స్ట్రోక్‌ను గెలుచుకుంది. జస్టినా అర్రెగుయ్ (60) ఆ స్ట్రోక్‌ను గోల్‌గా మార్చి ఆటను షూటౌట్‌కు నెట్టింది. పూర్ణిమ యాదవ్, ఇషిక, కనికా సివాచ్ తమ టేక్‌ల ద్వారా గోల్స్ చేయడంతో పాటు, గోల్ కీపర్ నిధి ఉరుగ్వేను మూడుసార్లు గోల్ చేయకుండా ఓడించడంతో భారత్ షూటౌట్‌లో 3-1 తేడాతో విజయం సాధించింది.

## వాణిజ్యం

### ఇండిగో సంక్షోభంతో ఢిల్లీలో

## వెయ్యి కోట్ల నష్టం!



న్యూఢిల్లీ, డిసెంబరు 10: ఇండిగోలో తలెత్తిన సంక్షోభం ఢిల్లీ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపింది. విమానాల రద్దు కారణంగా ఢిల్లీలో వ్యాపార, పర్యాటక, పారిశ్రామిక రంగాలకు భారీగా నష్టం వాటిల్లిందని, రూ.1,000 కోట్ల నష్టం వాటిల్లినట్లు ది ఛాంబర్ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ వెల్లడించింది. విమాన రాకపోకల్లో అంతరాయం వల్ల వ్యాపారులు, పర్యాటకులు, బిజినెస్ ట్రావెలర్స్ రాకపోకలకు అంతరాయం కలిగిందని పేర్కొంది. దీని కారణంగా నగరం అంతటా మార్కెట్ కార్యకలాపాలు గణనీయంగా తగ్గినట్లు సీటీఐ చైర్మన్ బ్రిజేష్ గోయల్ తెలిపారు. గత 10 రోజుల్లో ఢిల్లీ మార్కెట్లలో జనసంచారం దాదాపు 25 తగ్గిందని పేర్కొన్నారు. సాధారణంగా ఢిల్లీ విమానాశ్రయం నుంచి ప్రతిరోజూ 1.5 లక్షలకుపైగా ప్రయాణికులు ప్రయాణిస్తుంటారని అందులో దాదాపు 50 వేల మంది వ్యాపారులు, బిజినెస్ ట్రావెలర్స్ ఉంటారని తెలిపారు. ఇండిగో విమానాల రద్దుతో వ్యాపారుల రాకపోకలు తగ్గాయని, ఫలితంగా టోకు మార్కెట్లు, రిటైల్ హబ్‌లకు నష్టాలు సంభవించినట్లు వివరించారు. గత వారం రోజుల్లోనే హోటళ్ళు, రెస్టారెంట్లు, రిసార్ట్‌లు వేలాదిగా రద్దైనట్లు చెప్పారు. ముఖ్యంగా ఢిల్లీ ఎగ్జిబిషన్, ఈవెంట్స్ ఎకోసిస్టమ్‌పై దీని ప్రభావం తీవ్రంగా ఉన్నట్లు తెలిపారు. గత 10 రోజులుగా ప్రగతి మైదాన్, ఆనంద్ మండపంలో ఆటోమొబైల్స్, చేనేత,రెడిమేడ్ దుస్తులు, గృహోపకరణాలు వంటి పెద్ద ఉత్పత్తుల ప్రదర్శనలు జరుగుతున్నాయని, ఇండిగో సంక్షోభంతో వీటిపై తీవ్ర ప్రభావం పడిందని తెలిపారు.

### భారత్‌లో అమెజాన్ 35 బిలియన్ డాలర్ల

## పెట్టుబడులు




**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** ఈకామర్స్ దిగ్గజం అమెజాన్ భారత్‌లో భారీ పెట్టుబడులు పెడుతోంది. 2030 నాటికి దేశంలోని అన్ని వ్యాపారాల్లో 35 బిలియన్ డాలర్లకుపైగా పెట్టుబడులు పెట్టాలనినిర్ణయించినట్లు కంపెనీ అధికారి అమిత్ అగర్వాల్ తెలిపారు. దేశ రాజధాని న్యూఢిల్లీలోని భారత్ మండపంలో అమెజాన్ సంభవన్ 2025 నిర్వహిస్తోంది. ఇందులోనే భారతదేశంలో పెట్టుబడులకు సంబంధించి అమెజాన్ అధికారిక ప్రకటన చేసింది. 2030 నాటికి 35 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు అమెజాన్ సీనియర్ అధికారి అమిత్ అగర్వాల్ ప్రకటించారు. ఏఐ, ఉద్యోగాల కల్పన, వ్యాపార విస్తరణపై ఈ మొత్తాన్ని వెచ్చించనున్నట్లు తెలిపారు. ఈ పెట్టుబడులు కంపెనీ విస్తరణకే కాదు భారతదేశ అభివృద్ధికి ఉత్ప్రేరకంగా ఉపయోగపడతాయని అన్నారు. కాగా, 2010 నుంచి ఇప్పటివరకు అమెజాన్ భారతదేశంలో 40 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టింది. దీనికి అదనంగా వచ్చే ఐదేళ్లలో అంటే 2030 నాటికి మరో 35 బిలియన్ డాలర్లు ఇన్వెస్ట్ చేయనుంది. అలాగే 2030 నాటికి భారత్‌లో అమెజాన్ అదనంగా 1 మిలియన్ (10 లక్షల) ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలను సృష్టించాలని యోచిస్తోంది. కేవలం ప్యాకేజింగ్, లాజిస్టిక్ విభాగాల్లోనే కాకుండా ఇతర విభాగాల్లోనూ ఉద్యోగాలను కల్పించనున్నట్లు అమెజాన్ వెల్లడించింది. భారతదేశంలో డిజిటల్ మౌలిక సదుపాయాల బలోపేతం, చిన్న మధ్య తరహా వ్యాపారాలకు మద్దతు ఇవ్వడం, ఉపాధి అవకాశాలను పెంపొందించడం వంటి లక్ష్యాలతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు అమెజాన్ ప్రకటించింది.

### గౌతమ్ అదానీతో

## సత్యానాదెళ్ల భేటీ!

**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** భారత్‌లో రూ.1.50 లక్షలకోట్ల పెట్టుబడులు పెడుతున్నట్లు ప్రకటించిన మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్యానాదెళ్ల బుధవారం అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీతో సమావేశమయ్యారు. సాంకేతికత భవిష్యత్తు, ఏఐ విస్తృత అవకాశాలపై ఇరువురు చర్చించారు.



గౌతమ్ అదానీ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందిస్తూ, "సత్య నాదెళ్లను కలవడం, టెక్నాలజీ భవిష్యత్తుపై ఆయన అమూల్యమైన అభిప్రా యాలు తెలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉంది. ఏఐ యుగంలో డిజిటల్, భౌతిక ప్రపంచాలు ఏకమవుతున్న తరుణంలో మైక్రోసాఫ్ట్‌తో 360 డిగ్రీల భాగస్వామ్యాన్ని నిర్మించేందుకు మేం ఉత్సాహంగా ఉన్నామని పేర్కొన్నారు. ఆసియాలోనే మైక్రోసాఫ్ట్ పెట్టే అతిపెద్ద పెట్టుబడి ఇదేనని అన్నారు. ఈ సమావేశంపై ప్రధాని మోదీ స్పందిస్తూఏఐ విషయంలో ప్రపంచం మొత్తం భారత్ వైపు ఆశాభావంతో చూస్తోందన్నారు. భారత యువత ఏఐ శక్తిని సద్వినియోగం చేసుకొని, వినూత్న ఆవిష్కరణలతో మెరుగైన ప్రపంచానికి కృషి చేస్తుందని విశ్వసిస్తున్నానని ప్రధాని తన పోస్టులో పేర్కొన్నారు. భారత్ ప్రస్తుతం ఏఐ ప్రయాణంలో ఒక కీలకమైన దశలో ఉందని, ఈ సాంకేతికత సమ్మిళిత వృద్ధికి దోహదపడుతుందని మైక్రోసాఫ్ట్ అభిప్రాయపడింది.




## ఆల్‌టైమ్ గరిష్టానికి వెండి!

### కిలో ఒక్కింటికి రూ.1.92 లక్షలు

**ముంబయి, డిసెంబరు 10:** బంగారం ధరలు అనూహ్యంగా పెరుగుతున్నవేళ, వెండి అనూహ్యంగా దూసుకుపోతోంది. దేశీయ మార్కెట్లో కిలో వెండి ధర చారిత్రక గరిష్ఠమైన రూ.2 లక్షల మార్కుకు అత్యంత చేరువగా వచ్చింది. బుధవారం హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో కిలోవెండి ధర ఏకంగా రూ.1.92 లక్షలు పలికి, సరికొత్త రికార్డులు సృష్టించింది. ఈ అనూహ్య పెరుగుదల వెనుక అంతర్జాతీయ పరిణామాలు, పారిశ్రామిక డిమాండ్ ప్రధాన కారణంగా నిలుస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో వెండి ధర చరిత్రలో తొలిసారిగా ఔన్సుకు 60 డాలర్ల మార్కును దాటింది. బుధవారం ట్రేడింగ్‌లో ఔన్సు వెండి ధర 61.49 డాలర్ల వద్దకు చేరింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను 0.25 శాతం తగ్గించవచ్చన్న అంచనాలు బలపడటంతో పెట్టుబడిదారులు బంగారం, వెండి వంటి విలువైన లోహాల వైపు మొగ్గ చూపుతున్నారు. వడ్డీ రేట్లు తగ్గితే ఈ లోహాలపై పెట్టుబడులు పెరిగి, వాటికి డిమాండ్ పెరుగుతుంది. గత ఏడాది కాలంలో బంగారం ధర 59 శాతం పెరిగితే, వెండి ఏకంగా 107 శాతం వృద్ధిని నమోదు చేయడం గమనార్హం. ఈ ట్రెండ్ ఇలాగే కొనసాగితే, కిలో వెండి ధర రూ.2 లక్షల మార్కును దాటడం ఖాయమని నిపుణులు అంచనా వేస్తున్నారు. అదే సమయంలో, హైదరాబాద్ మార్కెట్లో 10 గ్రాముల మేలిమి బంగారం ధర రూ.1.32 లక్షలుగా ఉంది.

## నష్టాల్లోనే సెన్సెక్స్, నిఫ్టీలు!



**ముంబయి, డిసెంబరు 10:** దేశీయ స్టాక్ సూచీలు మూడోరోజు కూడా నష్టాల్లోనే ముగిసాయి. ఉదయం కొంత సమయం లాభాల్లో ఊగిసలాడినా ఎంతోసేపు నిలవలేదు. అంతర్జాతీయ మార్కెట్ల మిశ్రమ సంకేతాలు, అమెరికా ఫెడ్‌రిజర్వ్ వడ్డీరేట్లప్రకటనల తరుణంలో ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకే మొగ్గుచూపించారు. సూచీలు వరుసగా మూడోరోజు కూడా నష్టాల పాలయ్యాయి. ఫెడ్‌నిర్ణయాలు మార్కెట్లు ముగిసాకా వెలువడనుండటంతో ఇన్వెస్టర్లు ముందే అప్రమత్తం అయ్యారు. ఫెడ్‌రిజర్వ్ 25 బేసిస్ పాయింట్లవరకూ సవరించవచ్చన్న అంచనాలు జోరుగా వినిపించాయి. అలాగే బ్యాంక్ ఆఫ్ జపాన్ కూడా రిస్క్ తగ్గించేందుకు కొంత కఠిన కార్యాచరణ ప్రకటించింది. వర్ధమాన మార్కెట్లలో ఉన్న తీరుతెన్నులు కూడా దేశీయ మార్కెట్లను ప్రభావితంచేసాయి. సెన్సెక్స్ ప్రారంభంలో 84,607.49 పాయింట్లవద్ద ప్రారంభం అయి కాసేపు మాత్రమే లాభాల్లో ఉన్నా మళ్లీ నష్టాల్లోకి జారింది. ఇంట్రాడేలో 85,020.34వద్ద గరిష్టాన్ని తాకిన ఈ సెన్సెక్స్‌సూచీ సుమారు 600 పాయింట్లమేర పతనం చవిచూసింది. 275 పాయింట్ల నష్టంతో చివరకు 84,391.27వద్ద ముగిసింది. నిఫ్టీకూడా 81.65 పాయింట్ల నష్టంతో 25,758 పాయింట్లవద్ద స్థిరపడింది. బిఎస్ఇ మిడ్‌క్యాప్ సూచీ 1.08శాతం, స్మాల్‌క్యాప్‌సూచీ 0.58శాతం క్షీణించాయి. డాలరుతో రూపాయి మారకం విలువ 89.97గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఎటర్నల్, ట్రెంట్, భారతి ఎయిర్‌టెల్; ఇన్ఫోసిస్, టెక్‌మహీంద్ర షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. టాటాస్టీల్, సన్‌ఫార్మా, ఐటిసి, ఎన్టీపీసి, రిలయన్స్‌షేర్లు లాభాలుచవిచూసాయి. ఇకగ్లోబల్‌మార్కెట్‌లో బ్రెంట్ ముడిచమురు బ్యారెల్ ఒక్కింటికి 62 డాలర్లవద్ద కొనసాగుతుంటే బంగారం ఔన్స్ ఒక్కింటికి 4194 డాలర్లవద్దట్రేడ్ అవుతోంది.



## మీ సొమ్ము మీ హక్కు!

### సోషల్ మీడియాలో కేంద్రం విస్తృత ప్రచారం

**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** దేశవ్యాప్తంగా బ్యాంకులు, బీమా సంస్థలు, మ్యూచువల్ ఫండ్ల వంటి ఆర్థిక సంస్థల్లో ఎవరూ క్లెయిమ్ చేయని డబ్బు భారీగా పేరుకుపోయింది. ఈ మొత్తం రూ.1 లక్ష కోట్లు దాటినట్లు స్వయంగా ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. ఈ నేపథ్యంలో, సంబంధిత హక్కుదారులకు వారి డబ్బును తిరిగి అందించేందుకు కేంద్ర ప్రభుత్వం మీ డబ్బు మీ హక్కు (యువర్ మనీ, యువర్ రైట్) కార్యక్రమాన్ని ముమ్మరం చేసింది. బుధవారం సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు ఎక్స్, లింక్డిన్ వేదికగా ప్రధాని మోదీ ఓ పోస్ట్ చేశారు. ప్రజలు మర్చిపోయిన లేదా క్లెయిమ్ చేయని డబ్బును తిరిగి పొందేందుకు ఇదిమంచి అవకాశమని సూచించారు.

దేశంలోని బ్యాంకుల్లో రూ.78వేలకోట్లు, బీమా కంపె నీల్లో రూ. 14 వేలకోట్లు, మ్యూచువల్ ఫండ్లలో రూ. 3 వేల కోట్లు, డివిడెండ్ల రూపంలో మరో రూ.9 వేల కోట్లు క్లెయిమ్ చేయకుండా ఉన్నాయని ఆయన తన పోస్టులో వివరించారు. గతేడాది ప్రారంభమైన ఈ కార్యక్రమం అమలు తీరుపై కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి ఇటీవల రాజ్యసభలో కీలక ప్రకటన చేశారు. ఈ ఏడాది అక్టోబర్, నవంబర్ నెలల్లోనే దేశవ్యాప్తంగా ప్రత్యేక శిబిరాల ద్వారా అర్హులను గుర్తించి రూ. 2,000 కోట్లు తిరిగి చెల్లించినట్లు తెలిపారు.ఆయా సంస్థల అధికారిక వెబ్‌సైట్లలో ప్రత్యేక విభాగాలు ఏర్పాటు చేశారు. దీంతో పాటు ఆర్‌బీఐ తీసుకొచ్చిన ఉద్గమ్ పోర్టల్ ద్వారా కూడా సులభంగా వివరాలు తెలుసుకోవచ్చు.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.